SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

రామకృష్ణమాచార్యులు, ధర్మవరము,
1853-1912

బృహన్నల నాటకము లేక ఉత్తర
గోగ్రహణము

బళ్లారి, 1929

Record no. 361

Rāmakṛṣṇamācāryulu,
Dharmavaramu, 1853-1912

Bṛhannala nāṭakamu lēka Uttara gōgrahaṇamu

Baḷḷāri, 1929

Record no. 361

Bibliographic Record Target

రామకృష్ణమాచార్యులు, ధర్మవరము, 1853-1912.

బృహన్నల నాటకము లేక ఉత్తర గోగ్రహణము / ధర్మవరము రామకృష్ణమాచార్యులచేత రచియింపఁబడినది.- 2. కూర్పు.- బళ్లారి : రమావిలాస ముద్రణాలయము, 1929.

ii, 96 p. :port. ;22 cm.

Record no. 361

Rāmakṛṣṇamācāryulu, Dharmavaramu, 1853-1912.

Bṛhannala nāṭakamu lēka Uttara gōgrahaṇamu / Dharmavaramu Rāmakṛṣṇamācāryulacēta raciyimpam̐baḍinadi.- 2. kūrpu.- Baḷḷāri : Ramāvilāsa Mudraṇālayamu, 1929.

ii, 96 p. :port. ;22 cm.

Record no. 361

శ్రీ

బృహన్నల నాటకము

లేక

(ఉత్తర గోగ్రహణము.)

ఇది

బళ్లారిలో నుండిన డిస్ట్రిక్టుకోర్టు వకీలు

"ఆంధ్ర నాటక పితామహ" యను బిరుదు వహించిన

ధర్మవరము - రామకృష్ణమాచార్యులచేత

రచియింపఁబడి

డి. కె. కృష్ణమాచార్లు, వారి సహోదరులవలన

ప్రకటింపఁబడియె.

రెండవ కూర్పు

బళ్లారి రమావిలాస ముద్రణాలయమున ముద్రింపఁబడియె.

1929.

[క్రయము రు. 1—1—0.]

శ్రీ

ఈ నాటకమునందలి ముఖ్యపాత్రలు.

తత్ప్రవేశస్థలములు.

[పురుషులు.]

ఇంద్రుడు—అం I రం 1, 2.

అగ్ని—వరుణులు (దిక్పాలకులు) అం I రం 1.

చిత్రసేనుడు— (గంధర్వుడు) అం I రం 1.

అర్జునుడు— (కథానాయకుడు) అం I రం 1, 2, అం II రం 2 అం V రం 2, 3, 4. (శాపమువలన గలిగినపేరు, బృహన్నల అం II రం 3, అం III రం 2, 3, 4. అం IV రం 4, 6. అం V రం 1.

ధర్మరాజు—అం II రం 2, (వేషాంతరమున) కంకభట్టు 3, అం IV రం 4, 5. అం V రం 3, 4.

భీముడు— అం II రం 2 (వేషాంతరమున) వలలుడు 3, అం III రం 4, అం IV రం 4, 5. అం V రం 3, 4.

నకులుడు—
సహదేవుడు— } అం II రం 2, (వేషాంతరమున) దామగ్రంథి తంత్రీపాలురు అం IV రం 4, 5. అం V 3, 4.

దుర్యోధనుడు—అం II రం 1, 4. అం IV రం 1 అం V రం 1.

కర్ణుడు— అం II రం 1, 4. అం IV రం 1 అం V రం 1.

శకుని— అం II రం 1, 4 అం IV రం 1, అం రం 1.

దుశ్శాసనుడు— అం II రం 1.

హాలాయుధాసురుడు—(బకాసురుని తమ్ముడు) అం II రం 1, 2, 4.
అం IV రం 1.

విరాటుడు—(మత్స్యపురి రాజు) అం II రం 3, అం V రం 4.

ఉత్తరుడు—(మత్స్యపురి యువరాజు) అం IV రం 3, 6.
అం V రం 1, 2, 4.

కీచకుడు—(విరాటుని బావమరిది) అం III రం 2, 3, 4.

కృష్ణుడు— అం IV రం 2.

అభిమన్యుడు— (అర్జునపుత్రుడు) అం IV రం 2, 3, 5 అం
రం 1, 2, 3, 4.

భీష్మ—
ద్రోణ—
కృప—
అశ్వత్థామ—
} అం V రం 1.

సునందుడు— (గంధర్వుడు) అం III రం 1, 3, 4.

స్త్రీలు.

ఊర్వశి— (అప్సరస) అం I రం 1, 2, అం III రం 1, 3, 4.

ద్రౌపది— అం III రం 4.

ఉత్తర— (విరాటుని పుత్రి) అం IV రం 3, 6, అం V రం 2, 4

నీలా— (ఉత్తరసఖి) అం IV రం 3, 7.



Bellary. D. KRISHNAMA CHARLU,

Andhra Nataka Pithamaha,

Born 1853—Died 1912.

శ్రీ

హయగ్రీవాయనమః

బృహన్నల నాటకము.

ప్రస్తావన.

శా॥ శ్రీవిఖ్యాతుఁడు పాండవేయులమహాకీర్తిం బాపి యెవ్వాఁడుమో।
దావిర్భూతి బృహన్నలాఖ్యులకుఁ? గష్టాజ్ఞాత సంవత్సరం।
జేవిభ్రాంతియు లేకయుండఁదగ మాయించెఁ గృపాపూర్ణుఁడా।
దేవుం డీవుత భక్తసంతతులకుం దీర్ఘాయురారోగ్యములే ॥

ప్రథమాఙ్కము-ప్రథమరంగము.

[ప్రవేశము-ఇంద్రుఁడు-అర్జునుఁడు (ఏకాసనముపైన)
అగ్ని-వరుణుఁడు-చిత్రసేనుఁడు-ఊర్వశి]

ఊర్వ—(నాట్య గాన అనుబంధము 1.)

ఇంద్ర—ఊర్వశీ! నాట్యముచాలింపుము-విశ్రమింపుము-తనయా! అర్జునా! కాలకేయ నివాతకవచుల వధించిన యాయాసమైననుదీఱదు-మఱువాఁడు. [illegible]యెడు గాని లెమ్ము.

అర్జు—జనకా! నాకేమియు నాయాసము లేదు, నేనేమొనర్చినవాఁడను?

ఇంద్ర—నీయిష్టము-నివాతకవచుల వధించిన కాలమందు నీకొసరగిన యీకిరీటము నీకేయిచ్చెదను. ఇది నీవు ధరించుకొని సంగరమున నజేయుఁడవగుదువు.-(అని ధరింపజేయును.)

చిత్ర—దేవేంద్రా! నామిత్రుఁడీ కిరీటమున నెంతో వెలుఁగొందుచున్నాఁడు. ఇందుల మణీ సంతానముల సహస్రఫణాసమవధారితాయుతమణీ విరాజచ్ఛేషాహివలె నున్నాఁడు.

ఇంద్ర—చిత్రసేనా! నిక్కమాడితివి.

అగ్ని—పురుహూతా! కవ్వడి కీకిరీటమెసఁగుట యితని నీవనవరతము రక్షించుట సూచించుచున్నది. దీనియందలి తేజోమయములగు మణులు భవదాయతసహస్రాక్ష సూచకములై యిందు భవదవతారముఁ బోలెనలరారు.

ఇంద్ర—అగ్నీ! నీవన్నమాట మఱియు మేలు.

వరుణ—దేవనాథా! ఈకిరీటమునందలిమణిదీప్తులు దీనినంతయు నావరించియుండుట కిరీటనామమహామండలి మణిప్రభాప్రతాపలక్ష్మిచే నీమహనీయుఁ డావరింపఁ బోవుట సూచించు.

ఇంద్ర—వరుణా! నీయుక్తియింకను లెస్స.

ఊర్వశి—(స్వగతము) మదన సామ్రాజ్య పట్టాభిషేకము గన్న యీయతిలోక సుందరుని భద్రకిరీటమని నే నెంతును.

అర్జున—మహామహులారా! నన్నింతయేల పెద్దచేసెదరు. మీ మహితోపకారఫలము శిరసావహించి యిట్లనుభవించి కృతకృత్యుఁడనై మీకు మ్రొక్కులిడుచుండమునఁ గదా ధరించెదను.

క॥ మీయుపకారము నీగతిఁ।
బాయక శిర సావహించు భంగిఁ జెలంగన్
ధీయుతులార ధరించెద
నీయుత్తమ మకుటరాజ మింపుదలిర్పన్॥

ఇంద్ర—అర్జునా! ఈశంఖమును నీకొసఁగెద-యిది దేవదత్త నామంబునఁ బరఁగుఁగాత (ఇచ్చును.)

అర్జు—మహాభాగ్యము.

చిత్ర—సూర్యునికిఁ జంద్రుడు తోడైనట్లాయెను.

క॥ అమరేశకిరీటమునకు।
సమరంగ శంఖంబు నిచ్చు టారసిచూడన్।
కుముదారి కిందు దోడగుఁ।
గమలారి నొసంగు భంగిఁ గమనీయముగన్॥

ఇంద్ర—ఇంక వేళయైనది అర్జునా! అయిన శేఘ్ర పోయివత్తువా? నీగృహంబునకు వచ్చి నిను మరలఁజూతును.

క॥ తనయా ముల్లోకములను।
ఘనుఁడనఁగా నెంచునీవు గల్గుఁ డనంగా।
దినకర తేజము మెఱయఁగ।
మనుమా యనుమానమింక మానుము మదిలోన్॥

చిరాయుష్మంతుఁడవై కీర్తివంతుఁడవై మనుము.

(నిష్క్రమింతురు)

శ్రీ

బృహన్నల నాటకము

ప్రథమాంకము-ద్వితీయరంగము.

[అర్జును నిల్లు-ప్రవేశము-అర్జునుఁడు]

అర్జు—అహా! ఈసురపురిని విడిచిపోవ నామనసే ప్రట్టదు. చిత్రసేనుఁడు నాకు పరమసఖుఁడై ప్రియమాచరించుచుండును. మాజనకుఁడు దేవేంద్రుఁడు ప్రేమజూడియెంతో చేసెను. ఆ ప్రేమవలననే-అయినను-అగ్రజాదులఁదలఁచుకొన్న నిక్కడ కాలం నిలుపదు. వారరణ్యవాసఖిన్నులై యుండుట కానకుందురు.

[ప్ర॥ ఊర్వశి.]

అర్జు—అమ్మా! విచ్చేయుము. (నమస్కరించును.)

ఊర్వ—అయ్యో! అయ్యో! ఇటుంతగునా? నేను దేవవేశ్యను, వేశ్యలకు నమస్కరించు వారుందురా?

అర్జు—అమ్మా! నీతల్లివావియెందుఁబోవును.

ఊర్వ—ఆమాటనకుము. నీకభ్యుదయముకాదు.

అర్జు—ఏమమ్మా! వచ్చియుంటివి.

ఊర్వ—ఊరకమ్మా యనకుము నేనొకఘనకార్యము నపేక్షించి నీయొద్ద కేతెంచితిని కూర్చుండుము.

అర్జు—ఎట్టి కార్యముకాని చేయఁదగినదేని-చేయఁజాలుదునేని చేయుదును. (మంచముపైగూర్చుండును.)

ఊర్వ—వచనమిచ్చినఁ జెప్పుదును.

అర్జు—అమ్మా! అట్లేలపరిక్షించెదు. నేనప్పుడె చెప్పితిని-నేను చేయఁదగినదైనా

ఊర్వ—చేయఁదగినదియ మిగులఁదగినది.

అర్జు—నేను చేయఁజాలుదునేని!

ఊర్వ—అందునకు సందేహములేదు.

అర్జు—అయిన నవశ్యము చేయుదునానతిమ్ము.

ఊర్వ—రాజకుమారా! ఊరక చుట్టుమాటలేల. నేను దేవవేశ్యను. అర్హులైనాచే మెచ్చువడినవారి యాలను. నేనెవరికి భీతిల్లవలయు? నీవీదేవపురికివచ్చినది మొదలు నీపై నాకు మోహము. నీ చింత నామనసునఁ బాయదయ్యె. ఎన్నిదినములకు ముందో నేఁడపేక్షించు భంగి నీయాశ్లేష సుఖము నపేక్షింపవలసియుండెను. నా సుమాపప్రభావమును నమ్మి మూఢవిశ్వాసమున మోసపడితిని—"నేను కడురూపవతినే అర్జునుఁ డొకమానవమాత్రుఁడే- అస్పదమిచ్చి ప్రీతిచూపినఁ గైకొనకుండఁడు. నన్ను తానే యర్థింపకుండఁడు" అని నమ్మియుంటిని. సూక్ష్మభంగి నామయిలు నీకెంత ప్రకటించినను నీవు దాని గ్రహింపకుంటివి. నేనే వేఁడుకొనినఁ గడుపలుచదనమునకు మూలమగు ననుశంకచే నీవలను మీఱరాకుంటిని. ఇంక నెన్నినాళ్లో కలదుగదా, యరణ్యవాసకాలమంతయు నిండ యుండఁగలవు కదా యాతురమేలయని దావాగ్నివోలె నామనసుఁ గరఁగించుచుండు నీపైబాళినంతయుఁ స్వప్నరూపంబున నెట్లో భ్రమింగొనుచువచ్చితిని. రేపు మీవారలయెడకు నీవుపోయెదవని విన్నంతనె తెలిసితిని. ఎన్నిదిగోలుపోవనున్న బీదవలె సొలసితిని. మార నిశాతసాయకంబుల నెంతయు నలసితిని. నినుఁ గలసితిననుటకును లేక పొలసితినను టకున్న నీచేతనున్నది నన్నొట్టువడఁజేసితివి. నీ మోహవాగురన్నను వేసితివి. కడకియెడకు నన్నురాఁదీసితివి. మనోరమణా! వేమాటలేల? నీయనంగ సౌఖ్యము నభిలషించిన నన్నాదరించి, దయారసముగుఱియించి, యింపుసొంపు వెలయించి, నను జయించిన భంగి నీక్రూరమారుని నోడించి రక్షించవలయునని విన్నవించుదానను. మోహము వెంచుదానను. అత్యర్థము ప్రార్థించుదానను.

(అనుబంధము 2)

అర్జు—అమ్మా! ఎంతమాటాడితివి! ఉట్టిపాటున ఉట్టిబెట్టిదంపు గట్టిడిపలుకులు పలికితివి! నిన్నింతదూరము మాటలాడినిచ్చినది నా తెచ్చ పాటుగానియిచ్చ పాటు గాదు. ఇట్లు నీవువాకొనఁదగునా? ఇట్టి దుర్మోహము మేకొనదగునా? ఇట్టి దుర్మతము నూఁకొనఁదగునా? ఇట్టిదుష్కార్యము మైకొనఁదగునా? ఇట్టిమాడలాడుటచే నీకింతదూరమ్ము వచ్చినది.

(అనుబంధము 3)

ఊర్వ—ప్రాణవల్లభా! తొలుత యెట్టికార్యమునైనఁ జేసెదనని వచనమిచ్చి యింతలోఁ దిరుగుట సత్యవ్రతుండును-ధర్మవిందుఁడును నగు నీకర్హమగునా?

అర్జు—నేను ధర్మవిదుండను కనుకనే యీ కార్యము దుష్టమని యీ సంశయము మనియుఁ బలికెద. శత్రుప్రవరుండగు గనుకనే నేఁజేయఁదగినదియుఁ జేయఁజాల నదియుఁగాని యీదుష్కార్యము తగదని పలికెద.

ఊర్వ—మనోహర? ఈ కార్యమేల చేయఁదగనిది.

అర్జు—నీవు తల్లివికావా?

ఊర్వ—నేనెట్లు తల్లిని?

అర్జు—జనకుఁడగు నింద్రునిఁ జేపట్టవా?

ఊర్వ—ఆర్యా! ఇట్టివైదిక భ్రాంతి నీకుఁ దగునా? వేశ్యలకు మాకెక్కడి శాంతి?

ఆ॥ వె॥ వావి యెరుగరాని వనజాక్షులకు దేవ।
వేశ్యలకుగణించి పృథివిలేని।
వావివరుస లెంచు వైదికభ్రాంతి నీ।
కేలగలిగె నెంత గోలవైతి॥

నేనొక్కటియడుగుదును. యజ్ఞముచేయువారికిని యుద్ధమరణము నొందినవారికిని, రంభాదులగు మాతోడి సంభోగము లభించునని నీవెఱుఁగవా?

అర్జు—ఎఱుఁగుదును—అయిన?

ఊర్వ—నీవు యజ్ఞముచేసిన నాభోగము నీకుఁ గలుగదో?

అర్జు—అదేల? నీవొకతెవో యుండునది.

ఊర్వ—రాజకుమారా! ఎంతసులభముగఁ గట్టువడితివి! నేనొకతెనె కాదుంటి నది. రంభాదులెందఱో యున్నారు. వారినిగూడ నీవుఁ గదా? "కాయమాత్ర మింద్రభోగము పడయనివారా? వారును తల్లివావి కలవారు కారా యట్లైన—

అర్జు—అదియుండనిమ్ము. ఈదేహమున నాకింద్రుఁడు తండ్రి. చచ్చినపిదప నీదేహముండదుగదా? శరీరాంతరమున నేనెనర్చినను దూషణీయముకాదు.

ఊర్వ—అనభిమత కార్యము నుపేక్షించుటకుఁ గారణము లెన్నియో, కల్పింపఁగూడుట నే నెఱుఁగనిదానఁగాను. అకటా! జన్మజన్మాంతర తపఃఫలంబులనైనను లభింపని యప్సరస్త్రీ తానై సశరీరసౌఖ్య మివ్వఁదలపడి వేఁడుచున్నను, వలదనుగోల జేల మున్నెందైన వినఁబడెనా?

మ॥ అకటా ధర్మము లెన్నియో సలిపి దివ్యాసక్తిఁ గన్నట్టివా।
రికినైనం బరికింపరాని సురనారీరత్న మాసక్తఁ గని।

వక తానె సశరీరభోగము ఘటింపన్ గోరి తాఁ ద్రోయలే।
వా కా భామామణి సైఁబసంగడ గనుద్యోగంబు సద్యోగమే॥

కటాక్ష ప్రసారణమాత్రమున ముజ్జగంబులఁగల తరుణవయఃపురుషసంతానమును గెలువఁజాలు నాయుహిమ నేఁడిట్లు వృథపోవునే? పాండుకుమారా! పురూరవ శ్చక్రవర్తిని నీవెఱుఁగవో? జితేంద్రియత్వమున నాకుఁ దులయెవ్వరని విఱ్ఱవీగు చుండెను. వానికిఁగల గర్వాంధకారము నామందస్మితచంద్రిక యెట్లుమాయించెను.

అర్జు—మరియు మేలయ్యె. ఆపురూరవసుఁడెవ్వఁడనుకొంటివిగదువా! అతఁడు మా కులపురుషులలోనివాఁడు. నీమునిముని మనుమని నీవు కాంక్షింతువో? నాకూరక వంత యిడకుము.

ఊర్వ—సమయమున వంతయేలవలయు?

(అనుబంధము 4)

అర్జు—అమ్మా యింకఁజాలించుము, పొమ్ము నాకు నిదుర వచ్చుచున్నది.

ఊర్వ—ఆర్యా! నాకురాకున్నదే! నీనిదురను సగమునిచ్చి నను నీయర్ధాంగినిఁగాఁ జేయరాదా?

అర్జు—ఇదియేటి చమత్కారము.

ఊర్వ—నాచమత్కారము కాదే నన్నీస్థితికిఁ దెచ్చినది. నన్నొకదాని నొల్లవో లేక కామసన్యాసము నీకుఁ గలిగియున్నదో నీ వేకపత్నీవ్రతుఁడవా? ద్రౌపదిమాట యటుండనిమ్ము. సుభద్రకై కైతవసన్యాసివికావో? నాయుఁడవా నీవు విక్రాంతపు సన్యాసియైనది. ఉలూచిని జూచినమాత్రమునఁ గౌఁగిలింపవో? చిత్రాంగదకుఁ బ్రియాంగదాన వెలసర్పవో. నీసౌందర్యామృతపానమునకై మత్తతఁ జెందియుండిన నాకు నీవు వెలిబోయెదవన్నఁ బ్రమత్తతగలిగె. సమ్మతిగాకున్న నసమ్మతినైన నీ విలాసంబుధి నోలలాడుదుఁగాక.

(మంచముపై కూర్చుండును.)

అర్జు—(దిగి) ఊర్వశీదేవి! "సాహసంపద్గుణంచైవ" అనుమాట నీకతమున నేఁడు నెగడెను. నీకిది బుద్ధి కాదావల యూరకపొమ్ము.

ఊర్వ—(దిగి) మనోహరా! నీకఠినభాషణమారుతమున నాయెద నున్నమదనాగ్నిని మరింత ప్రజ్వరిల్లఁజేసెదు, ఏలయోచింతువు రమ్ము. (చేయిపట్టఁబోవును)

అర్జు—(దూరముపోయి.)

ఉ॥ ఈకులుషోక్తులాడ నను నెవ్వనిఁగాఁగ దలంచితమ్మ నీ
దాకరకృత్యమమ్మ నిరయంబునకుం బథమమ్మ మాని సు
శ్లోకివుగాఁగదమ్మ జనలోకవిగర్హిత తుచ్ఛవృత్తము
న్నైకొనఁబోలదమ్మ బహుమానము వీడఁగదమ్మ కోమలీ!

ఇట్టి హాఁతకారితనము నీయందుండునని యొకనాఁడుతలంపను. ఎంత దేవ వేశ్యవైనను ఇట్టి దుర్బుద్ధినీవుఁ దగునే? నీదుశ్చరితమునంతయు మాయయ్యతో విన్నవింతును.

ఊర్వ—ఔరా! ఎంతభీతిపెట్టెదవు? మీయయ్య నాకొక పదిలోఁ బదునొకండవ వాఁడేకదా? మీయయ్య నొప్పించి నినుఁగూడుదు సమ్మతింతువా?

అర్జు—ఇట్టి సాహసిని నెవరోపుదురు? నీకు నమస్కరింతు నావలఁబొమ్మ.

ఊర్వ—ఇట్టినమస్కృతి నాకువలదు.—నాకుచసీమసై సాష్టాంగ నమస్కార మొనర్పవఁగదా నాయందనివి. దాని కెల్లైన భరింతును.

అర్జు—నీవల్లభుఁ డగువానితో నిట్టిసరసములాడఁబొమ్మ.

ఊర్వ—నీకంటె నాకెవఁడుగలఁడు. మాటలాడఁకొలఁది కొలఁదిమీఱినమోహాతిశయము నన్నేమేమో చేయఁ బ్రేరేపించుఁగదా?

అర్జు—అట్లయిన నీదారిని బొమ్ము.

ఊర్వ—నాదారిని బోవనిచ్చిన నింత సంవాదమేల. ఇదియే నాదారి. (ఆలింగనము చేయబోవును.)

అర్జు—(త్రోసి) దుర్మతను.

ఊర్వ—మదనరూపవైభవా! ఉదారమహాగుణ భూషణుఁడవగునీ కీకటికి రామదియేల గలిగె? నీవు త్రోసినందున నావీపున దెబ్బదగిలి నాకుచసీమనొప్పిగొని యున్నదిగదా నీకోమలకరీకరణమున నీకతినపుగాసి తీర్పరాదా.

అర్జు—హరి హరి! (చెవులు మూసికొనును)

(అనుబంధము 5)

ఊర్వ—అయ్యో! ఇట్టి నపుంసకుఁడవగుదువని యెఱుఁగుదునా! నినుమోహించుట రాబొమ్మను మోహించుట యాయెనే. అంతకంటె నికృష్టము. రాబొమ్మయైననూ కౌలింగనము నిచ్చును. ఇది శూలకంటకదృష్టిప్రతిమ. నన్నింతపరిభవింతువే. ఇంత నొప్పింతువే, స్త్రీజన్మము నింద్యముగుఁగాక. అయ్యో! దయలేదే.

(అనుబంధము 6)

(అంటఁబోవును.)

అర్జు—దేవీ! నీవు నాయాన గలదు. నాయింటికేతెంచి యిటువన్నారడి చేయుదువే. నీవు పెద్ద పెనఁగిన నీవబలవగుదువు గాక నిన్ను నాయిల్లు వెడలింతును.

ఊర్వ—పెద్దపెనఁగిన నిల్లువెడలింతువా? నీవింతకపెనఁగిన నే నిప్పుడే వెడలిపోయెద. ఇంక నీవు మారాడిన నాపోరామి యంతయుఁ దీఱ నీకు రారామియగు ఘోరశాప మొసఁగుదు.

అర్జు—(నవ్వి) ఔరా! నను బెదరింపఁజూచెదవో?

మ॥ కలిరే నన్ శపియింతునంచు బెదరింపం జూచెదే శాపము
ల్దలపోయన్ నను గాని కార్యమున కుత్సాహంబు పుట్టింపఁగాఁ
గలవా మున్ మదిఁ దప్పఁజెంచితివి నీ కార్పణ్యమిందొక్కటే
నిలుచున్ శాపములెన్నియైన ధరణిం దీరున్ దలంకించునే!

సకసోక్తులఁగానిపని శాపోక్తులనగునె. వలసిన శాపమొసఁగుము. ఈపాపకూపమునఁబడకుండ బాపినఁజాలు —

ఊర్వ—ఔనా! నిష్కరుణా! భరింతువా! కటాక్షవీక్షణమాత్రమున వేనవేల భంగులఁ బొంగింపఁజాలురమణీమణి తానేయర్థింప సిగ్గిడిమోఁకాలొడ్డినభంగి వలదని బేలు పుచ్చి డీలుపడఁజేసి లేనిగానలఁద్రవ్వి వలవనివావులఁ గల్పించి పదకుఁ శాపహతి గ్రుంగిరెంటికిం జెడినరేవణభంగి విలపించువిధి నీవుఁగలిగియుండ నీవేమిచేయుదువు? కామము క్రిందువడినఁ గ్రోధము తత్స్థానము నధిష్ఠించుభంగి నీవెఱుఁగవో! నామాట నొనరింపవా? ఒనరింపవా? నా క్రోధాగ్నిజ్వాల నీదయాసారమున నార్పవా?

అర్జు—తల్లీ! నీ కామమునకు నానమస్కారము - నీక్రోధమునకు నా తిరస్కారము. నీక్రోధాగ్ని నార్ప నాదయాసార మేలకావలయు? నీ పశ్చాత్తాప పూరమే చాలదా. నీ ప్రతాపమికఁజాలును. ఇవి పాపాలాపములు-నేనింక నీకు మాఱు మాట వల్కను.

ఊర్వ—అక్కటా! నాకు మాఱువల్కకుండినఁ గోపమేలవచ్చును. జిగిబిగిగలమగువలదెగడు మగతనము పాటించు మగపంద వెందైనఁగంటిమే? సమంచితరూపావయోవిలాసనై, దేవనగరీనివాసనై, శాపానుగ్రహచణ విచక్షణమనోవికాసనైన నీ యప్సరోగంధఫలీనాసతిరస్కృతనై యూరకపోవునా? నీయట్టిపుంస్త్వహీనుఁడుండిననేమి యుండకున్న నేమి? నపుంసకక్రియా విచారమునను నీకుసమంచితాభిలాషమున్నట్టున్నది. ఏలకాదనవలె? నాకుంగాని నీపురుషభావము వేఱొక్కనాసతి యనుభవించునే నీవు నపుంసకుఁడవయ్యెదుఁగాక.

కం॥ నిండారుమోహమున సుమ ।
కాండుఁడు మనసీఁడు కరుణఁ గైకొనుచునుదే ।
పాండజగామిని నొల్లవె ।
షండుఁడనై మనుము పురుషసత్త్వవిహీనా ॥

ఇఁక సంతసించితిని. సుఖమున నుండుమమ్మ. (నిష్క్ర)

(అనుబంధము 7)

అర్జు — హా! దుఃఖము-దుఃఖము-ఏమి చేయుదును. నాపరిభవమున కేమందును?

శా॥ నానాభంగుల బాధకోర్చితిని మానధ్వంసమేకోర్చితిన్ ।
దీనత్వంబుఘటిల్లు టోర్చితివిరోధి ప్రాభవంబోర్చితిన్ ।
ఏ నెట్లోర్చెద నీమహాకలుష కృన్నిఘ్నాతపాతంబయో ।
ప్రాణంబైనను బోవకుండ ననునిట్లాగిన్ విదారించునే ॥

ఈయమయింతటిరోగయవునే-అకటా! ఇంతటి ఘోరశాపముపాలుచేయునే. అయ్యయో! నపుంసకభావము నే నెట్లోర్వఁగలను. ఎంతటి ధీరుఁడైన నేమి? ఎంతటి బాహుసత్త్వుండైన నేమి? ఖాండవముదహించిన నేమి? ఇంద్రునితోఁ బోరిన నేమి? శివుని మెప్పించిన నేమి? చింతామణీ భద్రాసనార్హుననున్న నేమి? కాలకేయనివాతకవచాదులఁ జంపిన నేమి? దివ్యకిరీటము, దివ్యశంఖము, దివ్యాస్త్రసమితియు, చండగాండీవమును, ఇవియెన్ని యుండిన నేమి? అర్జునుఁడు నపుంసకుండగుచుఁ గాదా? విజయుఁడగుటఁ గాక-బీభత్సుఁడనగుట గాక-సవ్యసాచినగుటఁ గాక, యేమయిన నేమి? నపుంసకుఁడనగుటఁ గాదా? కారణము లేని కారణ బదియు రెండేఁడు లరణ్యవాసమునకుఁ బంపిరిగా? ఇంత దుఃఖింపనైతి. పదియును రెండు నెలలిం కజ్ఞాతవిధిని నిర్వహింపవలయుఁగా-ఇంతైన యోచింపరు-అకటా! ఈజగద్గర్హిత క్లీబభావమునకు నే నెట్లోర్చుకొందును? హా! శ్రీహరీ. (మూర్ఛిల్లును)

[ప॥ ఇంద్రుఁడు.]

ఇంద్ర — అర్జునా! ఏల యీవిచారము. ఊర్వశివలన నీయుదంతమునంతయు వింటిని. నీమేలుకొఱకే యీశాపము గలిగినది. భానుకోటితేజోంచితుఁడవగు నీవెట్టిమారు వేషము వేసుకొన్నను గుర్తింపబడకుండుటకిది. కావున నీ కజ్ఞాతవిధికి మిక్కిలి యనుకూలము - ఆవత్సరముననే నీకీశాపముండఁగలదని సవరించుచున్నాను- యోచింపకుము.

(అనుబంధము 8.)

మ॥ తనయా భానునితేజ మింపెసఁగసాంద్రఖ్యాతిరంజిల్ల నీ
వనయంబున్వేలుఁ గొందఁగష్టతర మాయజ్ఞాతవాసంబునన్ ।
జను లెవ్వారును గానకుండుటది మున్ సాధ్యంబె యావత్సరం
బున నీశాపఫలంబు గల్గునటు లామోదంబునన్ దీర్చెదన్ ॥

అర్జు — జనకా! నీయాదరణమగణ్యము. ఇది నాపుణ్యము.

శ్లో॥ "నీయాదరణమగణ్యము ।
పాయదు నాయందుఁ బుత్రవత్సలత కృపా ।
తోయధివై రక్షించితి ।
పోయెద సెలవిమ్ము విబుధపుంగవ జనకా" ॥

ఇంద్ర — నీ వేమియు స్తుతి సేయవలదు. తొలిజామునకు నీప్రయాణమునకు విమానమాయితమై యుండఁగలదు. నేను వచ్చెదను.

(నిష్క్రమింతురు.)

—: ప్రథమాంకము సమాప్తము :—

శ్రీ

బృహన్నలనాటకము

ద్వితీయాఙ్కము.

ప్రథమరంగము-హాస్తినాపురి.

[ప్ర॥ దుర్యోధన-దుశ్శాసన-కర్ణ-శకునులు.]

దుర్యో—దుశ్శాసన! నేను చెప్పినగూఢచారులను బంపియున్నావా?

దుశ్శా—అగ్రజా! అప్పుడేపంపియున్నాను, వారు సుభటులు-ధీరవిచారులు.

దుర్యో—మాతులా! ఇంత ప్రయత్నము చేసినను మనచారులు పాండవులను గుఱుతింపకున్ననేట్లు?

దుశ్శా—అన్నా! మనచారులు యుక్తిపరులు-పాండవులు సముద్రమున దాఁగియున్నను వెదకి తేఁగలవారు.

శకుని—సుయోధనా! నీవు చింతింపకుము. భీముఁడు బకాసురునిఁ జంపినయార్ష్యచేమనకు సహాయుఁడై వచ్చియున్న యితనితమ్ముఁడు హాలాయుధాసురుఁడు దుండలేఁడా? వానితోనప్పుడే మాటలాడియున్నాను. మనచారులవలనఁ గానిమాయాబలమున వాఁడు సాధింపఁగలఁడు. అప్పుడింకను బదమూఁడు సంవత్సరములే ఏకఛత్రాధిపత్యము గలుగఁగలదు.

(అనుబంధము ౧)

ఆహాలాయుధుఁడు వచ్చుటకును వేళయైనది.

దుర్యో—మాతులా! నిన్నువిూతీనయుక్తిశాలియు ధీశాలియును నేవఁడుగలఁడు. నేను ధన్యుఁడనైతిని నిన్ను నుతింపఁజాలను.

ఉ॥ ధీరవిచార నీదగు సుధీసముదగ్రత బాపిమొదున ।
న్నారసి దేవనాథుఁబృహస్పతి వైఖరిఁగౌరవాళికిన్ ।

భేకుడు బెంపు నిబ్భతిని పెట్టిగొటవు ధీవిచారతన్ ।
కారుణికాగ్రగణ్య రిపుకాలుఁడ నీవు తలంప మాతులా॥

కర్ణ—రాజేంద్రా! నీవాపాండవులకై చింతింపనేల. ఈయజ్ఞాతవత్సరము కడచునకమును పేవారను బ్రబుంబాయసందురా? నీతేజోలక్ష్మియే వారి సత్వహీనులఁ జేసియున్నది.

ఉ॥ అర్థవిహీనులై రిపుజయప్రదశీలవిదూరులైనయా ।
పార్థులకై ధరారమణ బల్మెలు చింతిలనేల నీవిభా ।
సార్థకశౌర్యసంతతి కయారె యలంకరి నాకుఁనాఁటికిన్ ।
వ్యర్థులుగారె నీయెదుట నాహవభూమిని నిల్వనేర్తురే ॥

[ప్ర॥ హాలాయుధుఁడు.]

హాలా—సుయోధనరాజేంద్రా! నమస్కారములు.

దుర్యో—హాలాయుధా! మామామ నీతోడనన్నియుఁ జెప్పియున్నాఁడఁటనే! నీవెట్లైనను మాయాబలమునఁ బాండవుల గుఱుతించి వచ్చితివా నీపగయు మాయందటి పగయుఁదీఱును.

హాలా—రాజేంద్రా! ఈక్షణమున నీకార్యము నిర్వహింతును.

శకు—హాలాయుధా! నేనింకను సంగతులన్నియు సవిస్తారముగాఁ జెప్పెద నిట్లురమ్ము.

(నిష్క్రమింతురు.)

శ్రీ

బృహన్నల నాటకము.

ద్వితీయాఙ్కము.

ద్వితీయరంగము-దుర్గాలయము.

[ప్ర॥ ధర్మ-భీమ-అర్జున-నకుల-సహదేవులు.]

(దూరమున-హాలాయుధుఁడు)

ధర్మ — అనుజులారా! కర్తవ్యములన్నియు నిర్ధారితములాయెఁగా. మఱియొక సంకేతము-కంక వలల బృహన్నల దామగ్రంథి తంత్రీపాలమాలినులని మనకుఁ బేరులుగదా? అయిన మనలో మనకుఁ గ్రమముగా జయ జయంత విజయ జయత్సేన జయద్బలాభిధానంబులుండవలయు. ఇక్కడికి నేనవనాఁడు మనము విరాటనగరిఁ జేరఁ బోవలయు. దినము నొకరుగా విరాటుని సందర్శింపవలయు. ఈ భవాని హైమవతి మమ్ముఁ దొసఁగులవలనఁ దప్పించి రక్షించుట కీదేవిని నుతింతము. ఇంతలో ద్రౌపదియు సిద్ధముగా నుండఁగలదు.

(అనుబంధము 10.)

(నిష్క్రమింతురు.)

హాలా — (స్థానమునకువచ్చి) భళిరే-ఈ ధర్మజుఁడు కంకసన్యాసి కాఁబోవునో? భీముఁడు పలలుఁ డగునో, అర్జునుఁడు ఆదియుఁగాక యిదియుఁగాక పోవునో, నకులుఁడు గాడిదెలఁగాచునో? సహదేవుఁడు గోమయపిండములు చేయునో? ద్రౌపదిబహిరంధ్రియగునో! భళా భళా? ఇపుడుఁగదా నాపంతము గెలిచె. ఇపుడుఁగదా నాపగ దీఱె. ఇప్పుడేపోయి సుయోధనరాజున కంతయు నెఱిఁగింతును.

దేవి — మూర్ఖదైత్యాధమా! నన్ను నమ్మిన యీపాండవతనూజుల భంగపాటునకు నీవు. కారణమయ్యెదవా? నీకుఁ దగినశాస్తి యిదె. (పాశమునఁగొట్టును.)

హాలా — (మూర్ఛిల్లును.)

(యవనిక దిగజారును.)

శ్రీ

బృహన్నల నాటకము.

ద్వితీయాఙ్కము.

తృతీయరంగము మత్స్యపురి.

(ప్ర॥ విరాట-కంక-వలల-సేవక.)

విరాట — కంకభట్టా! వలలా! అయిన నాపాండవుఁ లెందుఁబోయినదియుఁ దెలియదో!

కంక — రాజేంద్రా! మాకుఁ జెప్పుదురా! ఏమిచెప్పుదుము అటుమొన్నఁగదా వారియజ్ఞాతవాసప్రారంభము-ఉదయమునఁ దొలిజామున లేచితిమి: మేముమాత్రము నిలిచితిమి.

సేవక — రాజేంద్రా! ఒక పేడివచ్చి కాచియున్నాఁడు.

విరా — రానిమ్ము-ఆహా! రూపముమాత్రము పేడియగుఁగాక మహోన్నత తేజముఁజూపి నింద్రుని నవ్వులాడుచున్నాఁడు.

(ప్ర॥ బృహన్నల.)

(అనుబంధము 11.)

బృహ — విరాటమహీపాలకా! అభివాదము-నేనుబృహన్నలయను పేడిని. పుట్టినది మొదలు ధర్మరాజును సేవించుచుంటిని. అతఁడు నను దనతోడఁబుట్టువులలోని వానిఁగా నన్నాదరించుచుండె. అనవరతమునన్నుఁ బాయఁడు. కుంతీకుమారులా నన్నొకయొక్కఁడవానిఁగా భావించుచుండెను. అతని దేవియొద్దను నన్ను సంశయింపకుండుదు. వలసినభంగిఁ దిరుగాడుచుంటిని. ఆమహారాజున కజ్ఞాతవిధి ప్రాప్తించినందున నాకు నట్టివిధి కలిగియున్నది. ఆరాజు సమయము నెఱపివచ్చిన వెంటనే యతనితోఁ జేరికొనుచున్నాను. ఈ కష్టసంవత్సరంబున నాకింత యోలమిచ్చి రక్షింపఁ బ్రార్థించెద.

శా॥ ఓ రాజన్యకులావతంస విమలోద్యోగుండు ధర్మాత్మజుం
డా రాజన్యసకుల్ ఘటించెవిధి నేఁ డజ్ఞాతదుఃఖంబు మా
ప్రారబ్ధంబుగదా విచారవిధి ప్రాప్తంబయ్యె నారాజు స
త్యారూఢిం గడజేరుదాఁక నను గోత్రాధీశ పాలింపవే॥

వేషమునకుఁ దగినకొలఁది సంగీతనాట్యాభినయముల యందును బరిచయము వడసినవాఁడ.

విరా—కంకభట్టా! నీవీపేడి నెఱుఁగుదువా?

కంక—ఈపేడి చెప్పినదంతయు సత్యము. మాకంటె నీపేడియె యెక్కుడుగా నుండెను. రాజవిద్యపరిచయమున నితనికంటె నెక్కుడగు వాడుండుటకిది. దానివలన నింద్రుడైనను, శివుడైనను, మెప్పింపఁగలవాఁడు, ఎంద రేగాని యవలీలజయించును.

విరా—అంతశాస్త్రపరిచయము కలవాఁడా! బృహన్నలా! నీవుమాపురముననే వసియించుచు, మా కుమారికలకు విద్యాభ్యాసము చేయింపుము సేవకా! ధర్మరాజు నొద్ద వారెవ్వరు వచ్చినను మావీటనుండ నియమించినానని సాటింపుము.

కంక—అతని యశ్వగోశిక్షకులు పూజనీయులు. వారును రాఁగలరు.

వలల—వారును మావలనే-తమ్ము రేకానోపుదురు.

విరా—అశ్వగోపాలురకు నయితము చనవిచ్చునా?

బృహ—రాజేంద్రా! అతని నెంతవిశ్వాసియాడవలయు.

(అనుబంధము 12)

సేవక—రాజేంద్రా! ధర్మరాజు దేవియొద్దనుండిన మాలినియను పేరుగల పరిచారిణి యొోర్తుమన యంతఃపురమున దేవిగారిచే నెలకొల్పఁబడినదనియు, దేవిగారు మీతోడ మాటలాడఁ గోరుచున్నారనియు నంతఃపురసేవకుఁడు విన్నవించుచున్నాఁడు.

విరా—ఇప్పుడే వచ్చెదను. కంకాచార్య! పెళయనది.

(నిష్క్రమింతురు.)

— —

శ్రీ

బృహన్నల నాటకము

ప్రథమాంకము -
III రంగము -

ద్వితీయాఙ్కము.

తురీయరంగము-కౌరవసభ.

[ప్ర॥ దుర్యోధన-కర్ణ-శకుని-దుశ్శాసనులు]

చారుఁడు—దేవా! మాయాలస్యమును క్షమింపవలయు. ఆహారనిద్ర లెఱుఁగక పాండవులు పోయిన పోకలన్నియు నరసితిమి. ఊరూరగ నెమకితిమి. అరణ్యముల నన్వేషించితిమి బ్రాహ్మణరూపముల వారిసారథులమోసపుచ్చి యెంతెంతోచేసితిమి. ఎందునువారిపొలకువకానరాలేదు. మరలివచ్చుచో మార్గమున నొకదుర్గాలయము నికటమున దేవరమిత్రుఁడగుహాలాయుధాసురుఁడు పిచ్చిపట్టినట్లు మూకత్వమునందు నతనిఁ దోడ్తెచ్చియున్నాము.

దుర్యో—ఏఁడీ.

[ప్ర॥ హాలాయుధుఁడు.]

హాలాయుధా! పాండవులచందము నీవేమైనఁదెలిసితివా?

హాలా—(ఔనని సైగచేయును.)

కర్ణ—ఇదియేల యిట్లు తలయూఁచెదవు? ఎందుకు మాటలాడవు.

హాలా—(మాటలరావని సైగ.)

కర్ణ—ఏమీ గ్రహచారము? నిన్నెవ్వ రిట్లుచేసినది,

హాలా—(దేవుఁడను సైగచేయును.)

దుర్యో—దేవుడా? ఏదేవుఁడు నిన్నిట్లుచేసెను.

హాలా—(స్తనములు చూపించును)

శకుని—ఓహో తెలిసెను. దుర్గాలయముదాఁపున నీతఁడున్నట్టుగదా తెలిసెను. ఆదేవియేయిట్లుచేసినది. ఈబాధిర్యములేని మూకత్వము కడువింత? హాలాయుధా! దుర్గాదేవియే యిట్లు చేసెనా?

హాలా—(అవునని సైగ)

శకుని—ఏచేల సేసు?

హాలా—(పాండవులుండుండినట్లు, తాను చూచినట్లు వారు వెడలిపోయినట్లును దేవితన్ని నట్లు, మేలుకొనినవెంటనే మూకత్వము కలిగినట్లు, సైగ)

శకుని—దైవముతో డొక్కటియైనను తెలియదు ఏమిటిది?

హాలా—(ముఖముకొట్టుకొనును)

శకుని—నీవు పాండవులఁజూచితివా?

హాలా—(చూచితిని—సైగ)

శకుని—వారు దుర్గాలయమున నుండిరా?

హాలా—(ఉండిరి-సైగ)

శకుని—అజ్ఞాతవిధికి వెడలిరా?

హాలా—(వెడలిరి-సైగ)

శకుని—వారు మాటలాడుకొన్న దేమయినను వింటివా?

హాలా—(వింటిని-సైగ)

శకుని—వా రెక్కడికిఁబోయిరి?

హాలా—(దూరము-సైగ)

శకుని—ఇంద్రలోకమునకా?

హాలా—(కాదు-సైగ)

శకుని—గుహలలో డాఁగియుందుమని మాటలాడిరా?

హాలా—(లేదు-సైగ)

శకుని—రూపాంతరముల నేమయినను గ్రహించిరా?

హాలా—(ఔనని-సైగ)

శకుని—ఏమిరూపములఁగై కొందుమనిరి?

హాలా—(సన్యాసి-వంటలవాడు- పేఁడి-గోపాలకుఁడు-గుఱ్ఱపువాఁడు-అని సైగ)

శకుని—(నవ్వి) గ్రహచారము-గ్రహచారము కర్ణా! దుర్యోధనా! మీ కేమైనఁ దెలిసెనా?

కర్ణ—ఒక్క మాట

దుర్యో—దైవముతోడు.

దుశ్శా—నీయానగలదు.-

శకుని—ఒక్కరొక్కరి నడిగెదను. ధర్మజుఁడే వేషముధరించె?

హాలా—(క్షౌరము-సైగ)

శకుని—మంగలివాఁడగునా?

హాలా—(కోపమునఁ జేయివిసురును)

శకుని—మఱేమనవలయు? విధవవేషము ధరించెనా?

హాలా—(వెనుకదిరుగును)

శకుని—కోపగించకుము-భీముఁడేమాయెఁ జెప్పుము!

హాలా—(ప్రోయిని, కట్టెపెట్టియూదిన-సైగ)

శకుని—కొమ్ముదుమాలవాఁడా?

హాలా—(కాదనిసైగచేసి, గరిటె త్రిప్పినసైగ చేయును)

శకుని—బెస్తవాఁడాయెనా?

హాలా—(తలద్రిప్పి, తపెలయునన్నముడికిన భంగియుఁజూపును.)

శకుని—మూగగండ్లాటవాఁడా?

హాలా—(వెనుక దిరుగును.)

శకుని—కోపమేలపోనీ? అర్జునుఁడేమగును?

హాలా—(చీరయు-స్తనములుచూపును.)

శకుని—(స్వ) ద్రౌపది సంగతియేమో చెప్పుచున్నాఁడు (ప్ర) ద్రౌపది కాదర్జునుఁడు.

హాలా—(ముఖముకొట్టుకొని మీసములు గొఱుగు-సైగ)

శకుని—(ఆత్మ) మంగలివాఁడగునెమో (అనియడపము సైగచూపును.)

హాలా—(ఔనని-సైగ)

శకుని—అబ్బా! ఇక్కడికొక్కటి తెలిసెను. అర్జునుఁడు మంగలియైనాఁడు-మంగలియై యెక్కడ నున్నాఁడు.

హాలా—(వెనుకఁదిరుగును.)

శకుని—కాదా? ఇదేటి గ్రహచారము? పోనీ నకులుఁడేమయినాఁడు,

హాలా—(కొరడాచూపికొట్టును.)

శకుని—చదువులయ్యవారా?

హాలా—(తలద్రిప్పిగుఱ్ఱము సైగచూపికొట్టును.)

శకుని—అశ్వము నెక్కియుద్ధమాడఁబోయినాఁడా?

హాలా—(వెనుకఁదిరుగును.)

దుర్యో—మామా! ఇదియిట్లు సరిపడదు. ఏమైన నుపాయమున నాశయము వెసలింప వలయు.

శకుని—నాశనమాయె! ఇంక నుపాయమేమి? (యోచించి) హాలాయుధా!

హాలా—(తిరుగఁడు)

శకుని—కోపము వలదిదియొకమాట చెప్పుము. కాకితము లేఖనియు నిచ్చిన వ్రాయుదువా?

హాలా—(తిరిగి యాతురమునఁ దెమ్మనును.)

(కాగితము లేఖినియు నిత్తురు.)

హాలా — (వ్రాయును, "నీయాజ్ఞగైకొని మాతాపమున ధర్మరాజాదుల వెలిబుచ్చితిని వారొకరొక వేషము ధరియించిరని" పఠించును)

శకుని — అయ్యో! (తీసుకొని) ముందైనను వ్రాయుము.

హాలా — "విపురికిఁబోయె ధర్మరాజు భీ"-గాను

శకుని — ముక్కలి వణఁకు చోట్లు విడిచి మిగిలినదంతయు వ్రాయుము.

హాలా — "భీముఁడు వఁగాను, అర్జునుఁడు నఁగాను. నకులుఁడు తుఁగాను, సహదేవుఁడు గఁగాను, ద్రౌపది సఁగాను, ఉండునట్లు నిర్దేశించుకొనియున్నారు. నన్ను దుర్గాదేవి శాసించెను. మూర్ఛిల్లితిని. లేచినవెంటనే మూకత్వము గలిగినది.

కర్ణ — (చేతఁదీసుకొని పూర్తిగా చదివి) "భీగానువగానుసగాను తుగానుగగాను సగాను" ఆహా! ఎంతతెలివి? మొదటమనకుఁదెలిసినంతకంటే నేమియుఁ దక్కువ కాకుండఁదెలిసిపోయెను. శకునీ! ఇంకఁజాలింపుము. ఈభీగానుసగాను నీ వెక్కడ వెదకుదువు? రాజేంద్రా! ఆపాండవులకై యింతమనఃక్లేశమేల? వారిజ్ఞాతవిధిని సౌఖ్యముగ నిర్వహింపనీ. పిదపవారు గలరు నాకోదండముగలదు.

(అనుబంధము 13)

శకుని — కర్ణా! నీమతమెంత శీఘ్రమతమాయెను, అవివేకమతేను. కోఱలు పెట్టిన సేమర్గుణము లేక నిరపాయముగ మనఁగలకోలసర్పములఁబోలుపోసి పెంచి వానికోఱలతో నాముచేసెదనందు వేడివలన నెంతమనకుఁదెలిపెను. వారందఱు నొక్కచో యున్నారని తెలియలేదా? ఇదిచాలదా? లేకున్న నొక్కరొక్కరి నొక్కొక్క వైపున వెదకవలసి వచ్చుఁగదా?

(అనుబంధము 14)

హాలాయుధా! వారుపోయినచోటుకనిపుచూపింపఁగలవా! చూచియున్నావా?

హాలా — (లేదని సైగ)

శకుని — సుయోధనా! యోచింపనేల? ఒక్కచోటయైన నొక్కసమయమున నొక తరుణియు నేవురు పురుషులును బ్రచ్ఛన్నమునవచ్చి యుండఁగలయూరు నరయఁబంపుము. ఒక్కక్షణమునఁ జిక్కఁగలరు.

(అనుబంధము 15)

దుర్యో — చారులారా! సంగతులన్నియుఁదెలిసెఁగా! మీరీక్షణమున వెడలి కార్యసాధనము గావింపవలయు.

చారులు — భాగ్యము. దేవవశ్యము నెఱవేర్చి బహుమతి వడయుదుము.

(అనుబంధము 16)

శకు — ఈహాలాయుధు నింకను విచారింపఁదగియున్నది. ఎవరైన నొక్కరచ్చులు మొదలుకకాకికలన్నియు వర్ణసరణియుగ్గడించుచు రావలయుఁ ఇతఁడొప్పుకొను వర్ణములవ్రాసిన నావాక్యమున మనకన్నియుఁదెలియును. చారులారా! మీకింకను పాండవుల గుఱుతించు చందము చెప్పెదరండు.—

(తెరవనికదిగజారును.)

(ద్వితీయాఙ్కము సంపూర్ణము.)

శ్రీ

బృహన్నల నాటకము.

తృతీయాఙ్కము.

ప్రథమరంగము-విరాటపుర ప్రాంతాకాశభాగము.

[ప్ర॥ సునందుఁడు-ఊర్వశి (ఆకాశమార్గము)]

సున—అయిననితఁడె యర్జునుఁడా? ఎంతరూపము మాఱినను తేజము దాఁగ వడకున్నదిగా?

ఊర్వ—నామాట విననందున బొందిన దుఃఖమిది, ఇంకనైనను వాఁడె నాకు మదిఁబాయకున్నది.

సున—అప్సరస్త్రరమణివగు నీ వొక్కమానవునిచేఁ దిరస్కృత వయ్యునిట్లాడెదవా?

ఊర్వ—ఆహృదయశల్యము నిదివఱకుఁ బరిహరింపఁజాలకున్నాను. ఏమిది ద్రౌపది యిట్లు దుఃఖించుచు వచ్చుచున్నది.

సున—(అలకించి) ఆహా! కీచకు నింటఁగల్లు తేను విరాటసతియగు సుదేష్ణ యెంతవలదని నను(ఁ)బొమ్మనెననియుఁ దనపై మోహాతిశయమున్నదని ప్రకటించిన కీచకునొద్దకుఁ బోవ వాఁడే మొనర్చునో యని భయపడుచు—

ఊర్వ—సూర్యభగవానునిఁ బ్రార్థించుచున్నది గదా?

సున—ఇదె పోవుచున్నది. ఏమి కాఁగలదో?

ఊర—(కొంచమూరకుండి) ఆహా! యీదురాత్ముఁడీమె నెంతపరిభవించుచున్నాఁడు.

సున—అకటా! బలిమిమైఁ జెట్టఁ బట్టెఁగా! నేనిపుడే పోయి వానిమర్దించి యాపతివ్రతామణిని రక్షింతును.

ఊర్వ—ఇదిగో యిదిగో! నీకంతయేల? సూర్యదూత పోవుచున్నాఁడు చూడు.

సున—ఆహా! ఇతని ప్రభావము! నిమేషార్ధమున వానిఁ బడఁద్రోసె.

ఊర్వ—అమ్మో! ఈపతివ్రత యెంతాతురమునఁ బరుగెత్తుచున్నది.

సున—ఈనీచుఁడును వెనుదగిలి పోవుచున్నాఁడు.

ఊర్వ—రాజసభకు వచ్చిరి. అకటా! అపాపి యీయబల నెట్లు పడఁదన్నెను.

సున—వంటలవానివలెనున్న మహోగ్రాకారుఁడొకఁ డెట్టి భయంకరపుచూపు చూచుచున్నాఁడు.

ఊర్వ—ఆహా! తెలిసెను. అతఁడే భీముఁడు. సన్యాసివోలె గొలువునలంకరించి యుండి ఫలభూజమును వంటచెఱకులకై నఱుకఁదలఁచునని నెపంబిడి వానియలుక వారించువాఁడె యుధిష్ఠిరుఁడు.

సున—ఔరా! ఎట్టిధర్మాత్మునకట్టిపాటు!

శా॥ క్రోధంబేచిన నొక్కొక్కఁడు రణక్షోణిం దలంకింపఁ యా
వేదండంబుల నెల్లనుద్ధతిడి నిర్జీర్ణంబుగా వైరులన్।
సాధింపంగల సోదరుల్ తపన తేజఖ్యాతులన్ గల్గియున్।
ఆ ధర్మాత్మజుఁ డెట్టిపాటుపడె నాహా దైవకృత్యంబిలన్॥

ఊర్వ—కీచకుఁడు పోయెను. ఈద్రౌపది యెంతసకరుణముగాఁ దనభంగపాటు విరాటునితో విన్నవించెను.

సున—ఏమిది? నాట్యమాడనేలయని ద్రౌపదిని ధర్మజుఁడు వారించుచున్నాఁడు.

ఊర్వ—భళిర! ద్రౌపది యెట్టిప్రత్యుత్తరమిచ్చెను. తనమగలలో నొకఁడు నట్టువఁడట

సున—మీవాఁడేకదా?

ఊర్వ—వాఁడె. అన్నివిధముల నాపేడియె.

సున—నా నపుంసకుఁడు వాఁడేమి చేయునో యింకే యుండి యరయుదుము. ఈరమణీమణికి భంగపాటు వాటిల్లుటకింకేమియుఁ గారణము తెను.

ఉ॥ ఈరమణీలలామ కిటు లేఁచిన నెవ్వగలుప్పతిల్లఁగా।
గారణముం దలంప విధి కార్యమటుండఁగ నీనపుంసకుం।
డీనసదూరుఁ డీతుబలుఁ డీయువివేకముగంచుగాఁగఁదా।
ఘోరున గోరుచేకద నపుంసకునాలికి మేలుగల్గునే॥

అగంధకూన్యు. నామందబుద్ధి నాపుంస్త్వహీనునిఁ బెండ్లియాడు టొక్కటియె.

(అనుబంధము 17.)

పోయి చూతము. (నిష్క్రమింతురు.)

శ్రీ

బృహన్నల నాటకము.

తృతీయాఙ్కము.

ద్వితీయరంగము-కీచకునిల్లు.

[ప్ర॥ కీచకుఁడు.]

కీచక—అకటా! ఏనేమి సేయుదును? ఎన్నఁడుగాని నాకు పుట్టని భ్రమము నేఁడిట్లు పుట్టఁజెల్లునే? ఇంతవేల తనము నాకుఁజెల్లునే? నేనువలచి చేపట్టిన వలదని త్రోయుకాంత, మొన్నెందైనవినఁబడెనే? ఇంతతిరస్కృతుఁడనై యేలదానిఁ గాంక్షించుచున్నాను? ఏలపోయినదానినట్టే, పోనీఁజాలకున్నాను? దానిపతు లేవురు గంధర్వులు గలరని యది చెప్పిన మాటనిజముగానుండ నోపు-వారెల్లరు దీనినవరతము నేమఱకగాచు చుందురుగానుండు నోపు. వారు, భీమబలాఢ్యులగు టయు నిక్కము గానోపు. కాకున్న నే నాసతినిఁజేప్పటినప్పు డాగంతుకముగ నే తెంచి, నన్నొకగంధర్వుఁడు గడపఁజాలియుండునే? అట్టిదానికై నేనేలబయి సి మాలవలయు. దానిఁజోలియే నామదికింకఁజేరనివ్వను. ఔరా! ఎట్టిమాటాడెదను. కీచకుఁ డింతదుర్బలుఁడని నన్నెల్లరు నవ్వరోటు? ఈభీరుత్వమునకైన నెడమేది? ఎవ్వఁడు నన్నుఁజెనకి బ్రతుకఁగలవాఁడు?

(అనుబంధము 18)

గంధర్వుఁడగుఁగాక-కిన్నరుఁడగుఁగాక-రాక్షసుండగుఁగాక-పంతముమాను నన దతనమురాఁదగునే. ఇప్పుడపోయి దానిఁబట్టిపెనఁగుదును. నాకెవ్వరీఁడు కాఁగలరు? అదియుఁగాక దానిపై నాకున్న మోహాబ్ధి యతివేలమైయున్నది. నన్నును, నా లోకమును ముంచుచున్నది. దీనినీఁదఁగలనా? విశ్వమంతయు సైరంధ్రీప్రతిరూప మైయున్నది. ఏమాటవిన్నను దానిమాటవలెనే యున్నదిగదా! ఈదేహమంతయుఁ దన్మయత్వము నావరించియున్నది గదా? నాయెడల నెందుఁ జూచినను దశ లక్షకోటి సైరంధ్రు లరూపప్రతిబింబములు కనుపించుచున్నవి. నేనెట్లుదానిఁబాయఁ

గలను? తియ్యనిపండ్లన్నియు, సైరంధ్రి యధరామృతముకంటెఁ జప్పిడిగాయని తోఁచు. నిమ్మపండ్లఁగన్న సైరంధ్రి బటువుగుబ్బలపై బాళితీఱదు. (చేయిచూచుకొని) సైరంధ్రీ! నన్నేల యింతబాధించుచున్నావు? (మరియొకచేయిచూచుకొని) నీవొకసైరంధ్రివా! అయ్యో! ఇందఱుసైరంధ్రులుండియు నాపాలికొక్కసైరంధ్రి లేకున్నదే? (కాలుచూచి) ఇందేలవచ్చితివి బంగరుబొమ్మా! నాకాళ్ళకేటికిఁ బట్టెదవు. నీచరణములంటి వేఁడుచున్నాఁడనే. (తనతొడఁగౌఁగిలించుకొని) ఇప్పుడు గదా చిక్కితివి! హా! నీయాశ్లేషసౌఖ్యమెట్టిది? మఱలఁదప్పించుకొని పోయెదవా? నిన్నువిడుతునా? (బయలుకౌఁగిలించి) మానను-మానను-నీవేమన్నను మానను. (రెండువైపులనుద్దిడి) ఈముద్దుకై యింతయుగడువడితిని. పోయెదవా? హా! సైరంధ్రీ! హా! సైరంధ్రీ! (మూర్ఛిల్లును).

(యవనిక దిగజారును)

శ్రీ

బృహన్నలనాటకము

తృతీయాఙ్కము.

తృతీయరంగము-అర్జునుని నర్తనశాల (ముందటి బయలు)

[ప్ర॥ ఊర్వశి సునందుఁడు. (ఆకాశమున)]

సున—నిన్నరాత్రి వాయుసూనునితో ద్రౌపది విన్నవించిన కరుణారస విశేషము తలఁచుకొన్న నిప్పటికిని నామనంబున దుఃఖము పొడముచున్నది. జగద్వైరి సమూహాబ్ధినంతయు నాపోశనముగాఁ గొనఁగల వింధ్యాభంజన ప్రతీపపతులేవురు గలిగియుండియు నిట్లగునె?

ఊర్వ—ఏలయోచింతువు. నేఁడె తామసీనిశీథంబున వానిపని చక్కఁబడఁగలదు.

సున—ఏమిది? ద్రుపదాత్మజ యర్జునునొద్దకు వచ్చుచున్నది.

ఊర్వ—మారుతి నియోగమంతయు నీపేడితోఁ జెప్పఁగొనుచున్నది కాఁబోలు?

సున—సింహబలుఁడు నీయెడకు వచ్చుచున్నాఁడు.

ఊర్వ—దండెక వచ్చెను.

సున—పాంచాలి వెడలిపోయెను.

ఊర్వ—ఇఁకేమి జరుగఁగలదో కందమురమ్ము. (ప్రక్కకుఁ బోయియుందురు).

(వెనుక యవనికనెత్తఁగా సింహబలుఁడు బృహన్నలకాళ్ళపైఁ బడియుండును).

బృహ—సింహబలరాజేంద్రా! ఇది యేమియారడి.

కీచక—ఓ స్త్రీరత్నమా! నిన్ను స్త్రీరత్నమనవలయునో పురుషరత్నమనవలయునో లేక నపుంసకరత్నమనవలయునో - నీకిష్టమగునదేదో యారత్నమా! నీవెట్టి కఠిన దుర్గసీమల నెట్టి ఘోరతపమొనర్చితివో యింత చెప్పుమా?

బృహ—ఏల?

కీచక—పూర్వజన్మమున నతులపుణ్యములు నీవే యొనర్చితివి.

బృహ—అదేల యిట్లడిగెదవు.

కీచక—అయ్యో! సైరంధ్రి-మాసైరంధ్రి నన్నుఁగాదను సైరంధ్రి-నన్నుఁగాదనఁజేయు సైరంధ్రి-నీసరసవసించు భాగ్యముగంటివే. దాని మృదుపదములు ధరించుటకు, నీధరణి - యీధరణి - యీధరణి - యెంతనోఁచినదో. (మద్దిడి కండ్లకొత్తుకొని నమస్కరించును). అకటా! నేను నీవైనను గానయితినె?

కం॥ ఆమానినినగుమోమా
భామామణికులుకు నడలు పలుకుల ఛాయలా
కామిని గబ్బిచనుంగవ
కామాంతయెందుఁగలుగుఁ గాంతలలోనన్ ॥

దాని చిలుకపలుకులు వాగెరజాంటితేనెమ్మిగిలి తెలివచ్చుటచే తెలితీయని పలుకులు. ఆస్యకమలములనుండి వెడలుటచే నలపుఁగలుకు పలుకులు. రదకుందముల యొండలు గలుగుటచే ముద్దులఁగులుకుపలుకులు. ముద్దనాలుక తిన్ననియదరున పెలిఁజేరుటచే జిలిబిలిపలుకులు. నలసోంపపలుపులుకపి పిసాళించు కలికిపలుకులు విను భాగ్యముగంటివే?

(అనుబంధము 19)

బృహ—కీచకరాజా! నీకుఁ బ్రొద్దుపోకదో! ఇట్లేల కలువరించెదు.

కీచక—తప్పఁబలికితివి సుమా. కలువరము లేకయే కదా యింతగతికి నన్నాముద్దులాడి తెచ్చెను. నిద్రనైన నాయిందుముఖి సురతసౌఖ్యం బింతపొందెదవన్న నానిద్ర లేకుండఁ జేసియున్నదే, బృహన్నలా! ఈచంద్రహారము గైకొనుము.

బృహ—ఇదేల?

కీచక—కైకొనుము నీకేల-తీకడాణి బన్నసరముఁ గైకొనుము. నాప్రాణమే కైకొనుము.

బృహ—ఏల యిట్లాడెదవు?

కీచక—నీకును మాసైరంధ్రికినిఁ గడుపరిచయమున్నట్లున్నది. ఏయంతఃపురమునను నీప్రవేశమునకు నిరాటంకము. ఏచెలువలైన నీకు సైఁదోడు. కరుణించి మా సైరంధ్రిని నాకుఁగూర్పుమా!

బృహ—హా! హా! హరిహరి. (అని చెవులుమూసికొనును).

ఊర్వ—(మాఁదటికచ్చి) జగన్మోహనమగు హూరాప్సరస్త్రీమణి తానై వలచి పైబడిన వలదని త్రోసిపుచ్చిన నపుంసకుఁడెట్టిపనికైనఁదగఁడా?

కీచక—బృహన్నలా! ఏమిట్లు హరి-హరి యంటివి-హాహా! తెలిసెను. నీకును మాసైరంధ్రిపై మోహముగలదో? పురుషునకు సతికిందప్ప నపుంసకునకే యామోహాంగిపైఁ దమివొడమెఁగా? అంతేల కేవల సతులే దానిం మోహింతురుగాదే?

బృహన్నలా! ఒక స్త్రీని ప్రాణాపాయమువలనఁ దప్పించిన యుపకారము నీకు గలుగఁగలదు. నీచరణములంటి వేఁడెదను (అని కాళ్ళపైఁబడును).

బృహ—(విస్మయము).

కీచక—బృహన్నలా! నాకంటె నెక్కువగా శోభవసాగితివి. ఆహా! తెలిసెను. నన్ను మోహించి యున్నావే పోకదా? నీవు కామించిన నేనింకొక్క సతినిఁ గోరినందున జనించిన యీర్ష్యచేఁ జేయుశది లేక దుఃఖించుచుంటివో? రమణీ! నాపని మాత్రము చేయుము. దానిని ముద్దుఁగొన్నంతనే పుష్పాధరపానమైన నా సింపక రయో తెంచి నిన్ననంగక్రీడఁ దేలింతును.

బృహ—క్రూరకర్మా. తొలఁగిపొమ్ము. పలుమాటలు పలుమాటలాడిన, మచ్చాపమున-మచ్చాపమున నిను భస్మీభూతునిఁ జేసెద.

కీచక—చాపమున-చాపమున, ఆహా-ఆహా-సైరంధ్రీ! యిక్కడికే వచ్చితివా? చిక్కితివి. తప్పించుకొనలేవు-విడువను. విడువను. (అని యర్జునిఁ గౌఁగిలించును).

బృహ—ఛీ! పాపాత్మా. (అని త్రోయును).

కీచక—గంధర్వుఁడు. గంధర్వుఁడు (అని దూరమున నెగిరిపడి మూర్ఛిల్లును)

ఊర్వ—ఈ పాపి కీచకుఁడు, నోఁచినపుణ్యము నేను నోమఁగదా. బలవంతముననైన నాలింగనమువడసె. వీఁడో! నేనోఁచినపుణ్యము నోఁచినాఁడు. తెగడువడి క్రిందపడెను.

శివ—ఊర్వశీ! మనమింకపోవుదము. ఏమి జరుగఁగలదో జూతము.

(నిష్క్రమింతురు).

బృహ—ఆహా! యీపాపి దైవమున కేమనవలయు. నాదుఃఖమున కేమనవలయు. నాపాటునకు దుఃఖించుచున్నా? ద్రౌపది యీ కీచకునిచేఁ బడుపాట్లకు దుఃఖింతునా? ధరణిలో నెవ్వరికైన నిట్టిబెట్టిదంపు కట్టిడిపాటుఁ గలిగెనే? అకటా! యీజన్మమింక నేటికి! రూపమువలననే కాక కార్యమునందును బౌరుషహీనత ప్రాపించెఁగా? ఈదుఃఖము నేనెట్లు తాళుదును. ఆహా ధర్మతనయా! మనకిట్టి భంగపాటువాటిల్లె. రాజసభలో నీ మ్రోల నొకనీచదురాత్ముఁడు కాలఁదన్న సత్త్వహీనునివలె నూరకుండు భంగిఁ బ్రాప్తించెనే? అంతటిమౌననిద్ర కలిగెనే? అయ్యో! నాయన్నదమ్ములవలెఁ గాక నాకిట్టి భంగపాటువాటిల్లెనే. నాయూరక ద్రౌపది పరిభవమునకు వోర్చుకొని రిగాక నావలె వంతబడిరి. అకటా! ఈదురాత్ముఁడు నాతోడ నిట్టిప్రల్లదంబులు పలుకనే. నాసతిమణిం దనకు సమర్పింపన్ని పనుగునె! హా దుఃఖమ్ము, హా దుఃఖమ్ము! నేనెవరితోడఁ జెప్పికొందును. నా వ్యథ నెవ్వరుతీర్చువారు. నా హృదయశల్యము నెవరు వెలిపుచ్చువారు. ఈకలుషాత్ముఁడు నన్నే యిట్లు పరిభవించెఁగదా! ఇక ద్రౌపది నెట్లు చేసియుండడు? ఆ యబల యెంతదుఃఖపడెనో! ఆసంతాపభరము నెట్లు తాళుకొనెనో? అసువులభరించి యెట్లుమనెనో! హా! ఊర్వశీదేవి! యిట్టిపాపపు

శాపము సాకితివా? ననునిట్లు పరిభవింతువే-నాజితేంద్రియమునకా యీబహుమానము. అందఱివలె నేనున్న నా కీపాటు లేకుండెఁగా? అటుగాక యీహేయరూపము గలిగినందునఁ గదా యీనీచునితో నిట్లనిపించుకొంటిని. అకటా! ద్రౌపది వచ్చి నన్ను నీకీచకుఁ డేమనెనని, నేనేమని వచింతును. ఎట్లు దానికి ముఖము చూపుదును.

సీ॥ కన్నులారఁగ నింత కష్టకృత్యముజూచి
యూరకున్నె నెటులూరకుండువాఁడ।
ఉండెదఁగాక యీయుపిద పాటులకెల్ల
డీలువారఁగ నెట్లు తాళువాఁడ।
తాళుదుగాక యింతనె చేర నేతెంచు
ద్రౌపదికెటు మోము చూపువాఁడ।
చూపుదుఁగాక యాసుదతి కీచకుఁ డేమి
చెప్పెనన్నమ కేమి చెప్పువాఁడ।
తే.గీ॥ కటకటా వైరులకునైనఁ గలుగవలదు
దీర్ఘదస్సార దుఃఖ మజ్ఞాతవాస।
మునకు బహుకాలవనవాసమునకునైనఁ
దాళితిం గాని యిదితాళఁజాలఁజాల॥

హా! దైవమా! నన్ను నీవెంతచేసితివి? రాజ్యభారవహనముఁబాపి యరణ్యసామ్రాజ్యమునకుఁ బట్టముఁగట్టితివి. చూడ్కికి మిఱుమిట్లుగొలుపు స్వభానుతేజముఁబాపి యూరుపే రెఱుఁగకుండునట్లు చేసితివి. శరణాగతాభయదానశౌండములును ధనుర్జ్యాకిణాంకములును శగచాపాధికప్రవీణములునగు కరములకుఁ దాళము లిచ్చితివి. పరాభేద్యాంచితవర్మ సముదారంబగు మేన పయ్యెదఁ బలిగించితివి. వైరిరాజన్యనారాచప్రమోహ వజ్రాదిప్రతీపంబగు నురమునకుఁ గంచుకము దొడిగించితివి. మహేంద్ర వరప్రసాదప్రభవానంతమణీరారాజత్కిరీటమునకు మూఱు శిరోజాత కిరీటము నిచ్చితివి. రాజరాజాంగవిద్యాప్రవీణత నలరారు మంత్రసంవాదములఁ బ్రబోధించునోట స-రి-గ-మ-ప-ద-ల నిల్పితివి. వినియుక్త బాణధనుర్గుణ యుక్తకరాంగుళీసమాలంకృతంబులగు శ్రవణంబులఁ బ్రవాళకీరపత్రముల నలంకరించితివి. ధీరరణకంకణాంచితములగు మణిబంధములను గాజులఁబెట్టితివి. ఇంతయ్యు నీపగ దీఱదో. ఏలనన్నిట్లేచుచున్నావు-హా! నిర్భరము-నిర్భరము కీచకా! కీచకా! సర్వాలయములనుండు దైవతములారా! ఓషధీసిద్ధులారా! మారవమణ మంత్రౌషధము నిచ్చి నా కష్టమునకంతము చేయరాదా? హా! ద్రౌపది! ద్రౌపది!

యవనిక దిగజారును. (మూర్ఛిల్లును).

శ్రీ

బృహన్నల నాటకము.

తృతీయాఙ్కము.

తురీయరంగము.-విరాటుని రత్నశాల.

[ప్ర॥ సునందుఁడు. ఊర్వశి.]

ఊర్వ—ఇక్కడనే యొకచోట నుందము.

సున—అవును, నేడు కడువినోదము జరుగఁగలదు. భీముఁడును, కీచకుఁడును మహాబలయుక్తులు. వారిరువురియుద్ధము కన్నులకుఁ బండువుగానుండఁ గలదు.

ఊర్వ—అదిగో చప్పుడు వినుపించుచున్నది. భీముఁడును ద్రౌపదియు వచ్చుచున్నారు కాఁబోలు. (ప్రక్కకుఁ బోవుదురు.)

[ప్ర॥ భీమసేనుఁడు-ద్రౌపది.]

భీమ—ప్రియా! ఇయ్యెడనే మనోహరముగానున్నది. ఇదియే యిక్కడ మెత్తవేసి యున్నట్లున్నది.

ద్రౌప—కీచకుని సేవకుఁడు నాకొఱకు వేసియున్నట్లున్నది.

భీమ—అయిన మేలాయె. వాడిందువచ్చుననుటకు సందేహము లేదు.

ద్రౌప—సందేహ మేమియు లేదు.

భీమ—ఆహా! ఇట్టి దుష్కాలుఁడు మున్నెన్నఁడైన వినఁబడెనే? వానిఁజూచి నే సహింపఁగలనా? సప్తలోకముల కలగుండువెట్టఁజాలు ఱంకెయొకటివైచి గరుడుఁడు పన్నగముల నొడిసిపట్టినట్లు లాక్రమించి మెదపి యొకముద్దచేసి వికటుని పత్ని సుదేష్ణ మోలవైచి వచ్చెద. అందునకేమైన విరటుఁడడ్డమాడవచ్చిన వానిం బోఁ ద్రుచ్చెద.

ద్రౌప—భీమసేనా! అట్లయిన నీసాహాయ్యము వలదు. నాగతి కొలఁది పోయెదను.

భీమ—దేవీ! అదియేమి.

ద్రౌప—మనగుట్టు వెలివడుఁగదా! అప్పుడు మనము మరల పండ్రెండు సంవత్సరము లడవి కేగవలయునే. ఆ యపకీర్తియంతయు నాతలపై నిల్చుఁగదా? నాకిది వలదు.

భీమ—కామినీ! నీవేల భీతిల్లెదవు? కోపావేశమున నిట్లంటిఁగాక సమయభంగ మొనర్చి మరల నాధర్మాత్మజునికి సంతాపము గలిగింప నేనెట్టివాఁడనా?

ద్రౌప—అట్లయిన నొప్పుకొంటిని నాథా! మనకెట్టి సంతాపముగలిగె. శక్తియుండియు శక్తి వెల్లడిచేయు కార్యము నొనరింపక యుండవలసెఁగా? అయ్యో! ఆదురాత్ముఁడే తెంచి నీయెదుట నను పలుమాటలాడను న్నాఁడుగదా? దాని నీవు వినవలసె. నీవు వినుట నేఁజూడవలసె.

భీమ—అతివా! ఇందుకు సంతాపమేల? నే వాఁడువచ్చినవెంటనే పొరిగొనను. ఏమి మాటలాడనున్నాఁడో చూచెదను. కొంతసేపు వినోదముల జరిపి నీకు ముదము గలిగించెదను.

ద్రౌప—ఆయ్యో! అది యేమియు వలదు. ఆ చండాలుని దుర్భాషలను నీవేల వినవలయు?

భీమ—అటుకాదు. నాకేమో కుతూహలము గలిగెను. నామాటకు మాఱాడకుము. ఈశయ్యనే శయనించి యుండెద. నీవట్లు దూరముననుండుము.

ద్రౌప—అయిన నీయిష్టము.

భీమ—దేవీ! ఒకవేళ నేను నాకీచకుఁడును బోరాడుటలో వాఁడే నను జయించిన నెట్లు?

ద్రౌప—భీమసేనా! నేఁడేమి చిత్రము. ఇట్టిమాటల నీనోట వింటిని?

(అనుబంధము 20.)

ప్రభుశక్తిమాత్రమున ముజ్జగంబులఁ గలఁచఁజాలు నీయట్టివాఁ డిట్టులాడునే! నాకుఁ జూడ నూరక నా మనసరయఁగోరి వేడుకకడిగితివని తోఁచెఁగాక, మనసార నీవిట్టి భీమభంగి నుగ్గడించితివని నేనమ్మను. ఒక కిమ్మీరహిడింబులలో నీయుచ్చపొంపుఁ డెక్కుడి కెక్కను. అదిగాక ధర్మదేవత సాక్షాత్కరించి జనియించి నట్లు త్రిజగంబుల నజాతశత్రుఁడని పేరొందిన యమతనూజుని పోష్యవర్గమున నున్న మనకుఁ జేటెన్నటికైనఁగలుగఁగలదా! అంతధర్మము పోవునె? అయినను వేడుకగా నీవడిగితివగానఁ బ్రత్యుత్తరమిచ్చెదను. ఇది మోహమో కటారి. ఇది యొకరి ప్రాణము తీయుటను నిస్సందేహముగఁ జాలియున్నది. యీయాయుధమున వాని ప్రాణమొండె నాప్రాణమొండె కడచేయఁజాలుదు.

భీమ—(ద్రౌపదిని కౌఁగిలించి) ఇప్పుడు నామది కెక్కె. ఇప్పుడుగదా నీవు వీరపత్ని వౌటకు సార్థకము. ఊరకయంటిఁగాక యాదురాత్ముఁడు నాకెంత. ఒక్క

సమీపమున వానినక్కడికిఁ బంపఁజాలనా? అది సవ్వడివినవచ్చె. నీవు దూరమున నుండుము. కాదు, దాఁపుననే యుండుము. (ద్రౌపది మరుగున నుండును.)

[ప్ర॥ కీచకుఁడు (భృత్యులతో).]

కీచక—(స్వగతము) సైరంధ్రి వచ్చియుండునా? ఏలవచ్చియుండదు. అదియేమి మనవస్త్రీ కాదా? నా సురూపమునకు మరులుగొని యుండదా? నేఁగొంతయలౌకిక మొనర్చితి. మీఱరాని మోహావేశమున సమయము గుఱుతెఱుఁగక యట్లైనఁ బడనుద్యమించితి. ఎంతసురూపసంపత్తిగలవాఁడనైయుండినను దానికి నన్నుఁ జూచినంతనే యెంతఖాళి పైఁబొడమినను, అంత హూటాహుటిక్రియకు సమ్మతించునా? వివేకినై కొంతవకాశమిచ్చియుండిన నాకోర్కె ఫలించుచుండెను. ఇంతరంతును దప్పుచుండెను. అయినదయినది. ఇప్పుడేలయోచన లోనికిఁబోయెదను. (పోయితిరిగివచ్చి) ఆహా! ఎంతచీఁకటిగానున్నదీయెడ. ఇట్టి సంకేతమునకన్న నియమములతో నన్నేలయూతన్వంగి రమ్మనియె. చీకటింటనేల యభిలషించె ఆహా! తెలిసెను. ఈతరుణీమణి యొందెందును వేఱొక్కరికి లభించినట్టులేదు. నా భాగ్యవశమున నన్ను మాత్రము మోహించియున్నది కాని, యీక్రియఁ దానికి జిరపరిచితము కాదు. ఇప్పుడెపోయి దాని గాఢాలింగనము నడయుదునా! (మరలదిరిగి) ఏమిది యీయింట దూరవలయునన్నఁ జంకుకలుగుచున్నది? దీనియందేమైన మోసముండునా! దానిపతులు గంధర్వులిందేమైనఁ జేరియుందురా! ఆహా! నేనెట్టిభ్రాంతుఁడను! గంధర్వులేయుండి, వారు బలిష్ఠులేయైయుండిన నీచోటికేల రావలయు. నాయింటనే నన్ను నిర్జింపలేరైరా? ఈసైరంధ్రి నన్నేల మోహించిన మాటలాడవలయు? ఇదియంతయు నూరక పనికిరానిసంశయము. ఊరక బెగడొందుచున్నాను. ఎన్నఁడును నిట్టి చోరరతిసౌఖ్యమెఱుఁగనివాఁడనగుట భీతిల్లుచున్నాను. పోయెదను. (పోయి) (మెల్లఁగా) సైరంధ్రీ! సైరంధ్రీ! ఏమి పలుకకున్నది. (కొంచెము గట్టిగా) సైరంధ్రి! సైరంధ్రీ.

భీమ—(మెల్లగా) "ఊఁ" (అనును)

కీచక—వచ్చియున్నావా బంగరుబొమ్మా! నీవేల రాకయుందువు? అయ్యో! నాకొఱకింతసేపు కాచియుంటివో క్షమింపుము.

భీమ—నీకొఱకే కాచియున్నాను.

కీచక—దేవీ! నా భాగ్యమునకు సమానములేదు. ఇదే నీకుఁ దనివిదీఱుభంగి రమణీయములగు ఫలాహారముఁ దెచ్చియున్నాను. స్వీకరింపుము. ఇప్పుడైన స్వీకరింపుము —పిదపనైనఁగానిమ్ము.

భీమ—పిదప స్వీకరించిన నీవేమిచూడఁగలవా! ఇప్పుడె లెమ్ము.

కీచక—కొమ్మా! ఈచీకటింట నీకేమికోరిక, యేమానందము? కొంచెము వెలుతురు తెత్తునా? వెలుతురునసైన నీమనోహరాంగసౌందర్యమింకను రమణీయముగ నుండునే?

భీమ—అయ్యో! వలదు. నాయంగసౌందర్యము నీవు వెలుతురునఁజూచిన భీతి జనించెడు.

కీచక—నీకా! భీతియా! అయ్యో! నీదాసుఁడనై చెప్పినకార్యము శిరసావహించి చేయుచు నామరణము నిరుబాయుసంతువాఁడనే. అటు బాసచేయువాని గుఱించి నీకేలభీతి?

భీమ—అయిన, నామరణము ననుబాయవా?

కీచక—సంశయించెదవా? కావలయునన్న నామనసైనఁజూతుము. నే నంగీకరింపనని నీవుమాత్రమనుము. నీయెదుటనే మృతిఁజెందెదను.

భీమ—మృతికొఱకంతయేల? మృతియె రావలయునన్న నే నంగీకరించిన మృతిగలుగదా?

కీచక—తరుణీజనవతంసమా! నీమాట నాకభేద్యముగానున్నది. సిగ్గరివై యేమేమో మాటలాడుచున్నావని తోఁచుచున్నది. సిగ్గువదలుము. నిక్కము నే నీవాఁడఁగా కన్యులకుఁ జిక్కను. నీవు నావెండనున్నఁజాలు. స్వర్గమున నూర్వశీసంభోగమునైన సరకుకొనను.

భీమ—స్వర్గముననున్న నూర్వశిని జూడవలయునని నీకంతభిలాషమా?

కీచక—తరుణీ! ఆయూర్వశి నీ కాలిగోరికైన సాటియగునా?

భీమ—ఏల! నీకాయూర్వశియే సిద్ధించుఁగాని లెమ్ము. పిలుతునా యూర్వశిని?

కీచక—అయ్యో! దేవీ! నీకంతకోపమా? లోకమున నందఱు నూర్వశి కడుముద్దులాడియని పలుకుచుండఁ బ్రస్తావవశమున దానిపేరెత్తితినంతయే అంతయునూయయా? కైకొనుము ఫలాహారముల వీని రుచియయినఁజూతుము.

భీమ—(తినఁదొడగును.)

కీచక—తరుణీ! నన్ను నేన ప్రశంసించుకొననేరను. నన్నుగాంచిన తరుణులందఱు నాయట్టి పురుషుఁడు లేఁడని యగ్గింతురు. అట్టివాఁడ నీకు దాసుఁడనైతి. నీభాగ్యమెట్టిదోకదా!

భీమ—ఇంక నన్ను నేన ప్రశంసించుకొనవలయునా? ఈ భూమండలమున నాయట్టి సతిని నీవకాకింకెవ్వరునుఁజూచియుండరు. అట్టి నాసరసకేతెంచి తుదగాంచఁ గంటివి. నీప్రాప్తమెట్టిదోకదా?

కీచక—భళిభళి! నీవట్టిదానవే యగుదువు. ప్రియా! నీవే భుజింపవలయునా యీ ఫలాహారముల? నీముద్దుచేతుల నాకింతయొసంగరాదా?

భీమ—కొమ్ము (అని కన్నుపొడుచును.)

కీచక—(కన్నుల నులుముకొనుచు) అయ్యో! కాంతామణీ! నాకన్నెంతగాఁ బొడిచితివి?

భీమ—ఛీఁకటి. నీకింత సమీపమునకు వచ్చియుండుట నీవైన నెఱుఁగుదువా? అయ్యో! వచ్చిరాకయే కన్నుపోయిన ముందెట్లు?

కీచక—నీ వేమియు భీతిల్లకుము. ఏమో కొంచెము తగిలెఁగాని, బాధయేమియు లేదు.

భీమ—ఊఁ—

కీచక—అయెనా ఫలాహారము?

భీమ—కొంచెము—(తినును.)

కీచక—దేవీ! ఇంతదూరము నీకొఱకై వచ్చి యింతసేపు నీసరస వసించియున్న నాలింగనమియ్యకున్నా వేల?

భీమ—ఫలహారములు ముగియవలెనా వలదా?

కీచక—తరుణీ! నీచందము వింతగానున్నది. కోయిల నాకర్షించు పలుకులుగల నీకు నిట్టి కటుభాషణంబులేలకలిగె. ఫలాహారముపైఁ జింత యెంతయు నున్నట్టు తోఁచెఁగాని నిన్నేనమ్మి నీ చరణదాసుఁడనైయున్న వాని మఱచినట్లున్నది.

భీమ—ఇంక కొంచెము ఫలాహార శేషమున్నది. నిలువుము. నీపనితీర్చెదను. నోట భక్ష్యములున్నప్పుడు కటుభాషణంబులు నీకొఱకై కాకుల నాకర్షించు మాటలు కాక, కోయిలల నాకర్షించు పలుకులు గలుగునా?

కీచక—నాకాలింగనమిచ్చి నీఫలాహారముంజేయరాదో? ఆహా! తెలిసెను. నీకు లజ్జ విశేషముగానున్నందున నీవైమున్నావు డీ యాశ్లేషింప సాహసింపవు కాఁబోలు. అయిన నాకు సెలవా?

భీమ—ఇప్పుడె నీకు సెలవిచ్చెదను. (లేచిపట్టును.)

కీచక—గంధర్వుఁడు! (పట్టుకొనును.)

(ఇరువురు మల్లయుద్ధమొనర్చెదరు కీచకుఁడు క్రిందపడి చచ్చును.)

భీమ—కాంతామణీ! ఇటురమ్ము. చూడుము. నీకుఁ గీడాచరించిన పాపాత్ముని.

(వెలుతురునతెచ్చి చూచెదరు.)

ద్రౌప—(కీచకునిఁ గాంచి.)

(అనుబంధము 21) (ద్రౌపతి సాధ్వీశిరోమణి)

భీమ—నాకేమియు స్తుతివలదు. ఇదె తెల్లవాఱవచ్చె. స్నానమునకుఁ బోవలయు. నీవు నిశ్చింతగాఁ బొమ్ము.

(ఆశ్లేషించికొని నిష్క్ర.)

[ప్ర॥ ఊర్వశి.]

ఊర్వ—అమ్మా! ద్రౌపదీ!

ద్రౌప—ఎవరది? ఎవరది? నాథా!

ఊర్వ—అమ్మా! నీవు భీతిల్లకుము, నేనే యూర్వశియను దేవవేశ్యను. (చెవిలోఁ జెప్పి) ఈకారణమున నీ యెడనుంటిని. నీయట్టి పవిత్ర చరిత్రను దర్శించుకొనక పోవుట యుచితముకాదని నీకుఁ గనిపించుకొంటి. నీయద్భుత పాతివ్రత్యముగాదే నిన్నీదొసఁగులవలనఁ దప్పించెను. నీకెప్పటికిని నిర్భయము. నేఁబోయివత్తు నానతిమ్ము.

ద్రౌప—ఊర్వశీదేవీ! నాయెడ నీప్రేమ నిర్వ్యాజముకదా.

(అనుబంధము 22)

(నిష్క్రమింతురు.)

—(తృతీయాఙ్కము సమాప్తము.)—

శ్రీ

బృహన్నల నాటకము.

తురీయాఙ్కము.

ప్రథమరంగము-కౌరవసభ.

[ప్ర॥ దుర్యోధన-కర్ణ శకుని-చారులు.]

దుర్యో—చారులారా! వారినెక్కడ పెట్టియున్నారు.

చార—భోజనమునకుఁ బోయియున్నారు. రాఁగలరు.

దుర్యో—వారే పాండవులని యెఱుఁగుదురా?

చార—వారుకాకున్న నింకొక్కరుండరు. ఎందుకన్న విరాటపురి - కుంతలపురి యీ రెండుపట్టణములఁదప్ప భూలోకమున మఱియొక్కచోట నాల్గురు జనులు నవీనాగతులై యొకసారివచ్చినవారులేరు. మేము తెచ్చినవారు కుంతలపురమున నుండినవారు. విరాటపురినన్న నేవురు పురుషులు నొక స్త్రీయు కాక పలువురు పురుషులును నిరువురు స్త్రీలును వచ్చియుండినారు. కావున వారిని మాఁకవలసి వచ్చెను.

[ప్ర॥ ఏవురుపురుషులు-విధవ.]

(అనుబంధము 23)

1. పురుష—అయ్యో! అయ్యో! ఏమన్యాయము! ఇట్టి పేదరుపట్టిన దురాత్ముల జగంబున నూరకవిడువఁజన్నె-నేను ధర్మరాజునఁట! ధర్మరాజునకిట్టి కష్టజాడ్యము కలిగియుండెనా? రాజేంద్రా! చూడుము.
2. పురుష—నేను భీముఁడఁట! నాకొక ద్రోపదిఁ దెచ్చియివ్వకపోయిరే?
3. పురుష—నేనర్జునుఁడఁట! ఇదిగో నాగాండీవమునుఁ జూడుము. (మెడలోనున్న రుద్రాక్షహారము నిచ్చును.)

4. పురుష—నేను నకులుఁడు. నకులమనఁగా ముంగిస-ఇదిగో నాయనుజ తమ్ముని సహదేవునిఁ జూడుము. (ఒక పెద్దవానిఁ జూపి నవ్వును.)
5. పురుష—నేను సహదేవుఁడను. ఈమె మాతల్లి మాద్రికాఁబోలు? పాండురాజ శవమును దహించినవెంటనే త్రాళ్ళుఁదెంచుకొని పాఱుతెంచిన మగఁడులేని ముత్తైదువ యీవిడయే సుమా?

విధవ—నేను విధవను. నన్నుమాని దేశముపైఁ బోయియున్నపుత్రు నన్వేషించుచుఁ గుంతలపురికివచ్చి యశక్తనైపడియుంటిని. వీరు ధర్మగుణముచే నాకింత పరిచర్య సేయుచుండిరి. రాజా! నీచారులు నాకేపురుషులఁ గల్పించిరి. నేను ద్రోపదినఁట! అయ్యో! ఆమెకెంత యవస్థవచ్చెను. నీడలేక కొడుకును బోఁగొట్టుకొని విలపించుచున్న బ్రాహ్మణ విధవయాయెఁగా?

దుర్యో—ఇది కడువిచిత్రముగానున్నది.

చార—దేవా! వీరేపాండవులు. వారు తమసమయభంగము కాకుండుటకై యిట్టి బండ తనమైనఁ బైవేసుకొనఁగలరు.

అందఱు—కాదయ్యా! కాదయ్యా!

దుర్యో—కాకున్న నేమినష్టము. నెల రెండు నెలలు మిమ్ము నిర్బంధముననుంచెదను. పాండవులు వచ్చినవెనుక విడిపించెదను. రాకుండిరా! మిమ్ము నే మరల నరణ్యమునకుఁబంపెదను.

అందఱు—అయ్యో! అయ్యో!

శకుని—సుయోధనా! నాకొకటి తోఁచుచున్నది. ఇదివరకు విస్మృతప్రాయుఁడైయుండిన హాలాయుధాసురుఁడు నేఁడు కనువిచ్చియున్నాఁడని వింటిని. వానిఁబిలపించిన వాఁడు చెప్పఁగలఁడు.

దుర్యో—సేవకా! హాలాయుధాసురుని దోడ్తెమ్ము. మాతులా! వీరేపాండవులుగా నుండనోపుదురని తోఁచెడు. విరాట-కుంతలపురముందప్ప నింకెక్కడేను వారుండఁజాలరుగదా? విరాటపురి నిద్దఱు స్త్రీలుండుట నందు వారులేరు. అదియుఁగాక యాపురంబునఁ గీచకుఁడను మహాబలాఢ్యుఁడు విరాటుని మఱఁదియున్నాఁడు. అట్టియెడ వారు పోవరు.

చార—దేవా! ఒకవిన్నపము. దేవర కీచకుఁడన్న జ్ఞప్తిగలిగె. వాఁడొక సైరంధ్రిపై దుర్మోహముఁగలిగి తత్పతులగు గంధర్వులచే నొక నిశీథమునఁ దన నూటయేవురనుజులతో వధింప బడెనని మేము విరాటపురి విడిచిన పిదపఁ దెలిసెను.

దుర్యో—ఏమీ ! ఏమీ ! కీచకుఁడు-భీమసేనుఁడు-శల్యుఁడు-బలరాముఁడు - వీరు సమజులు.

[ప్ర: హలాయుధుఁడు. దీనుఁడై.]

హలాయుధా ! పాండవులిట్టి వేషముల నేమైన ధరించిరా ?

హలా—(కాదని సైగ.)

దుర్యో—వారు విరాటపురికేమైనఁ బోయిరా ?

హలా—(ఆశ్చర్యమున ఔనని సైగ)

దుర్యో—హలాయుధా ! పొమ్ము-జనులారా ! మీరును యథేచ్ఛముగఁ బొండు. మాతులా ! ఇంక యోచనయేటికి-ఆ సైరంధ్రియే ద్రౌపది. గంధర్వులే పాండవులు వారిని మనమందఱవశ్యము గుఱుతింపవచ్చును.

ఉ॥ నిండుమదంబు మానక జనించు విరాటుని ప్రోలువారలే ।
పాండవు లావిరాటుఁడును వైరియగు న్మనకింక వానిగో ।
మండలిఁబట్టి వారలభిమానమదంబునఁ బోరవత్తురా !
భండనసీమ వారిఁ గనిపట్టి వనంబున కంపనింపగున్ ॥

(అనుబంధము 24)

విరాటుని గోధనము మిక్కిలి బలిసియున్నట్టువినికి. అతఁడు మనశత్రువుఁడు. ఇదే సమయము. సుశర్మను దక్షిణముననున్న గోవులఁబట్టఁబంపుదము. వానితో విరాటుఁడు యుద్ధమునకువచ్చును. మఱునాఁడు మనమంతఱ ముత్తరమునఁ బట్టుదము. అప్పుడు పాండవులే వచ్చెదరు. అట్లను రాకుండిరా మనము ముట్టడించినపుడొక్కింత సైన్యము నూరిపయికిఁ బంపుదము. వారు చిక్కకమానరు. కర్ణా ! నీవాయిత్తముగమ్ము.

కర్ణ—నాతోడఁ జెప్పవలయునా ! పాండవులందఱటుండనీ. అర్జునుఁడు మాత్రము వారితో వచ్చెనా యపుడుగదా నాపండువు.—

కం॥ ఏపారఁ కోఁపెపోదము ।
కోపాటోపంబు వెలయఁ గుంతిసుతులలో ।
నాపార్థుఁడొకఁడువచ్చిన ।
నాపండువుగాదె మనుజనాయకచంద్రా ॥

శకుని—ఇంక మనమాచార్యాదులనెల్లఁ బురికొల్పెదము.

మ॥ మనసారంగను నింతసంతసము సంపాదింపఁగాఁగల్గునే !
ఘనదుఃఖంబులు దీఱెనంచు మదిలోఁగర్వించియున్నారుగా ।
వనభూమిం బడ ఘోషభంగి మఱియుం బ్రాణంబునొందేల్లు పం।
చినఁగాదే చిరరాజ్యముబ్బునృపతు ల్సేవింప దుర్యోధనా ॥

(అనుబంధము 25)

(నిష్క్రమింతురు.)

శ్రీ

(రెండవరంగము I అంకం

బృహన్నల నాటకము.

తురీయాఙ్కము.

ద్వితీయరంగము-ద్వారక.

[illegible]) [ప్ర॥ కృష్ణుడు-అభిమన్యుడు.]

అభి — మాతులా! నీకనుగ్రహము లేకున్న నేనేమి చేయుదును? నా యుత్సాహభంగము చేసినందున నేమిఫలము.

కృష్ణ — అభిమన్యూ! ఊఱడిల్లుము. ఇంకొక నెలదినములలో నీతండ్రులు రాఁగలరుగదా నీకేల యాతురము.

అభి — అజ్ఞాతవిధి తీఱినదినముననే యానందబాష్పములు నిండార మాతండ్రి నాశ్లేషించుకొను నభిలాషముగదా నాకు? లోకగర్భుఁడవై నీవెఱుఁగని రహస్యమేమున్నది. నీవు చెప్పకున్న నాగతికోలఁది నెందైన వెదకెదను.

కృష్ణ — (ఆత్మగతము) ఈ కుమారుఁడు ననుమిగుల బాధించుచున్నాఁడు. వీనికిఁ జెప్పిన మాత్రమున నందేమియపాయము (ప్రకాశము) కుమారా! నేనెంత చెప్పినను మానక మొఱకుదనమున బలవంతమొనర్చెదవు. రహస్యము మాత్రము వెలిపుచ్చితివా, మహాపాయము సుమా!

omit

కం॥ పాపఁడవై మాణవక!
వ్యాపారము వెలయనిట్టు లడిగెదఁగాదే॥
యీపాటు వెదకిఁ దెలియుము!
హాపాయము గల్గునింత యూరకు వేలా॥

అభి — మాతులా! అట్లున్నఁడైన నగుసా? తన్నుఁ జంపువిషము తానై కొనితెచ్చిన చందముగాఁగదా?

కృష్ణ — అట్లైన క్షేమము. నేనింతమాత్రముఁ జెప్పుదును. నీవారందఱు, విరాటపురమునఁ బ్రచ్ఛన్నత్వమున నున్నారు. ఇఁక నీయిష్టము.

అభి — కం॥ సంతోషయాయె మాతుల!
యెంతయు ధన్యుండనైతి నీయుపకారం!
బెంతుఁగద నేను నిరతము!
చింతింపక నాకుఁ ద్రోవ సెలవీవలయుఁ॥

నేను ధన్యుఁడనైతిని. అందుపోయి వారి నరసెద.

కృష్ణ — రథము నాయితము చేయించెద. పోదమురమ్ము. ([illegible]

(నిష్క్రమింతురు.)

శ్రీ

బృహన్నల నాటకము.

తురీయాఙ్కము.

త్రృతీయరంగము-విరాటోద్యానము.

(మండపము-భావి.)

[ప్ర॥ అభిమన్యుడు. (బ్రాహ్మణరూపమున)]

అభి — మా మేనమామయగు కృష్ణునితోఁ బాండవులు విరాటపురి నున్నారని బలవంత పెట్టి యెఱిఁగి యిందువచ్చితి. ఆహా ! రథమువిడిచి యొక క్రోశమయినను నడిచిరా లేదు. ఇంతాయాసమగుచున్నది. నాతండ్రులింకెంత వస్థనొందుచున్నారో. ఈ ఉద్యానము మనోహరముగానున్నది. రాజాంతరేక వనభోజనమునకుఁ బోయియున్నట్టు తెలిసె. ఆ మండపమున నీరాత్రియంతయుండి రేఁపు రాజదర్శనమునకుఁ బోయెదను. ఆయాసమున నిద్రవచ్చుచున్నది. (పండుకొనును.)

[ప్ర॥ ఉత్తర-నీలా.]

ఉత్తర — నీలా ! సాయంకాలమగుచువచ్చెను. ఇంకను, ఎండబలిసియున్నదే.

నీలా — చూచితివా-యీసరోవర మెంత రమణీయముగానున్నది. ఇందింత స్నానము సేయుదుమా ?

ఉత్తర — మిగుల మేలు. అయిన మాయాచీరలైనను లేవే. నీలా ! పోయితెత్తువా ?

నీలా — మీ వారున్నచోటు దూరమె. నీవొంటిగా నెట్లుండెదవు.

ఉత్తర — నాకేమి. భయము. నీవు శీఘ్రముగఁ గొనిరమ్ము.

(నీల నిష్క్రమించును.)

ఉత్తర — నీల వచ్చువఱకు నందున్న మండపమున విశ్రమింతును.

(పోయి, బ్రాహ్మణరూపముననున్న యభిమన్యునిఁ జూచి.)

ఆహా! పురుషోత్తముఁడీపురుషుఁడు. అనవరతాకాశగమ నాయాసమున ధరణీతలమునకు దిగివచ్చి సుఖశయనమునొందిన చండభానుఁడో — ప్రణయ మోహంబున రతీసతీ వియోగము గాంచి తదాహ్వానాకాంక్షితుఁడై కోపమువగలునఁ బండియుండు మీనకేతనుఁడో — స్వకాలసంజనిత సంభ్రమంబునఁ దనపరిణతియంతయుఁ దిలకించి మహానందమున మేను మఱచియున్న వసంతుఁడో — భూసతీసమాగమకాంక్షచే నేతెంచి రతాంతశాంతుఁడైన చంద్రుఁడో — యగుఁగదా. కాకున్న నీతేజంపుఁ బెంపు, రూపవైభవము, విలాస మనోహరాకృతి, యాభోగవిభ్రమము నెట్లైన నుండునె.

ఉ॥ ఈనిడువాలుచూపువగ యీనిటలాగ్రహిమాంశువిభ్రమం ।
బీనగుమోముసోయగము నీ వెడఁదైనయురంబుపొంక మీ ।
మానిత బాహుదీర్ఘతయు మాయురె యీనవ మోహనాకృతుల్ ।
గానఁగదా తలంప నవకాముఁడొ లేక యితండు సోముఁడో ॥

(అనుబంధము 26.)

అకటా ! రాజకంఠీరవుఁడగు విజయునామాయపై నాకు వివక్షలిచే నుత్పన్నమయిన మోహమది యంతకంతకు నింకిపోవుచు వచ్చెగా ?

(ఒకపాము ముత్తర వెనుకనుండి రభసముగా వచ్చును. ఉత్తర తిరిగిచూచి హా ! యని యఱచి మూర్ఛిల్లును. అభిమన్యుఁడు లేచిచూచి పాముని జంపును.)

అభి — అకటా ! ఈకాల సర్పమీయంగనామణిఁ జఱచుచుండెగదా ! ఈ సతీమణి యెవ్వతయో. చంద్రునరయుచు ధరాతలమునకుఁ దిగిన రోహిణియో ? వసిష్ఠుని వెదకుచువచ్చిన యరుంధతియో ? సాక్షాత్కరించి తరుణీరూపముపూనిన వనలక్ష్మియో యగుఁగదా ?

సీ॥ ఖండరూపములేక నిండురూపమెయొల్లి
కడలఁ జంద్రునకుఁ గలిగెనేని ।
తాకితాకకమున్న దాడిమీబీజముల్
విచ్చిపోవకకూడి వెలసెనేని ।
కాఠిన్యమునుజేరి కామినీయుతగూడ
కనకకుంభములకు గలిగెనేని ।

చలియించిపారని నిలుకడగలకాంతి
చను ఘనాఘనముల కౌనరె సేని ॥
అ! వె! యప్పుడించుకైన నగునేమొ యవి సాటి ।
కాని యుప్పుడెల్లు కలుగనేర్చుఁ ।
సుదతివదనమునకు రదనములకు నీయు ।
రోజములకు నీశిరోజములకు ॥

నేనువచ్చినపని యేమి యిదియేమి. పోయెద (పోయివచ్చి) అక్కటా! ఈతరుణీమణిరూపమునయఃకాంతశలాకకు నా మనము సూచీప్రాయమై పోయనేరకున్నది. దీని మందహాసదర్శనమే నాకనంతపదసౌఖ్యము. దీనికటాక్ష ప్రసరణమే నాకమరలోకభోగము. దీని యాశ్లేషసౌఖ్యమే నాకు సర్వలోకాధిపత్యము. ఇట్టిందనీ సతీమణిని బాసిపోవనేర్తునా? ఈ ఘోరవ్యాళముఁ జూచినంతనే యీ మృగీశాబనయన బెగడొంది మూర్ఛిల్లెను. దీని నుద్బోధింపక పోవుట పాడికాదు. (ఉత్తరయొద్దకువచ్చి) జలజాక్షీ! లెమ్ము భయపడకుము.

ఉత్తర—(లేచి భయమునభినయించి) ఆహా పేమాయెను?

అభి—సుదతీ! నీవేణీభరమునందలి యీర్ష్యచేనది నిన్నుఁ జేనకరాఁగదానికి నావలనఁ జావుఁ గలిగె.

ఉత్తర—సాధురక్షణప్రవర్తకపర భూసురగ్రామణీ. నేనీలోకమున నున్నానా?

అభి—అతివా! నీవు నల్లెయుడిగెదవా- నే నేలోకమున నుండుటయు నేనే యెఱుఁగను.

ఉత్తర—(పామువైపునఁ జూపి, ఆలోకమొంకటి దక్క నేలోకము నెఱుగను.

అభి—తరుణీ! నీ యా లోకమొక్కటిఁ గలుగ నాకన్నిలోకములు గలుగును.

ఉత్తర—(స్వగతము) ఇపుడు ధన్యనైతిని. అయ్యో! నే నేటికిట్లను కొనెదను? నాకెక్కడి ధన్యత? (ప్రకాశము,) భూసురగ్రామణీ!

అభి—ఏమి యానతిమ్ము.

ఉత్తర—ఏమియు లేదు.

అభి—ఏమియు లేకూరక నన్ను బిలిచితివా. నిక్కమగా నాకేచిత్తచాంచల్యము గలిగి యున్నది. నీవు నాయెడ నున్నావనియు నీనగుమోము చంద్రుసొబసక్కమాపఁ జున్నదనియు నింతెఱుఁగుదుఁ గాక వేఱొక్కటి యెఱుఁగను.

ఉత్తర—భూమీసురేశా! నేనేమి చేయుదును.

అభి—సంశయింపక నీమదినియున్న యాశయము విశదపఱుపుము.

ఉత్తర—(ఊరకుండును.)

అభి—నీవు నన్ను మాటలాడించియు మాటలాడకునికికిఁ గారణము సంశయమో—భీతియో- లజ్జయో—నిరాదరణయో-యుండుఁగదా?

ఉత్తర—నిరాదరణ మెన్నటికిని గాదు.

అభి—అయినఁ లజ్జాభీతిసంశయములా కారణములు. జలజాక్షీ! నీకవియేల, నాయెడ భేదమెంచకుము.

ఉత్తర—భూసురతిలకా! నేనేమియుఁ జెప్పఁజాలను. నాకు మహాదుఃఖముఁ గలిగి యున్నది. ఆ దుఃఖము నింతయుఁదాళను.

(అనుబంధము. 27.)

అభి—తరుణీ! నీకింకెవ్వరిపైనైనను మనసుగలదో?

ఉత్తర—(తలవంచుకొని) కాదనను.

అభి—ఆమోహనాంగుఁడెవ్వఁడు నాకింతఁ జెప్పుమా? సర్వాశలు మాసెదను!

ఉత్తర—భూదేవగ్రామణీ! ఏలయీవాదింపవలయు నాప్రాప్తి యిట్లున్నది. వినుకలివలన నాకభిమన్యునిపై మనసుగలిగి యుండెను. నినుఁజూచిన నామది వాని. మనఃకిల్బిషమూలమున నా పాతివ్రత్యమునకు, భంగము గలుగునట్లున్నది. నేనేమి సేయుదును. (దుఃఖించును.)

అభి—అబలా! నీవు దుఃఖింపకుము. నీవభిమన్యునే పెండ్లియాడునట్లును, నాకోరికలు ఫలించునట్లును, నీ పాతివ్రత్యమునకు హానిగలుగనట్లును, నేనొడగూర్పఁజాలుదు.

ఉత్తర—విప్రోత్తమా! నీమాట యభేద్యార్థముగనున్నది.

అభి—నెలదినములలో దీనియర్థము తేటపడఁగలదు. నీవు విరాటుని పుత్రివిగావా?

ఉత్తర—ఉత్తరయనుదానను. నీ వెందుండఁగలవు.

అభి—నీవీట నివసించువాఁడ.

[ప్రవేశము-ఉత్తరుఁడు.]

ఉత్తరుడు—ఉత్తరా! ఇందేలయున్నావు? పొమ్మింటికి. ఆహా! చూడురా! నీవేడ రాజేంద్రకుమారియెడ? అసంబద్ధప్రలాపములా?

ఉత్తర—అన్నా! ఉత్తరకుమారా! ఈ బ్రాహ్మణుఁడు నన్నుఁ జావువలనఁ దప్పించెను.

ఉత్తరుడు—తప్పించెను. తెప్పించెను. నీవవివేకినివి. పొమ్మిక్కడనుండి.

ఉత్తర—అన్నా—

ఉత్తరుఁడు—అన్నా! మన్నా-పోయెదవా లేదా ?

ఉత్తర— (నిష్క్రమించును.)

ఉత్తరుఁడు—బ్రాహ్మణా! నీవేదబము లెక్కసేసితివి. రాజపుత్రికకు వెడఁగుబాపనికిని స్వర్గమునకు నరకమునకున్నంత దూరము. నీవు బ్రాహ్మణుఁడవు కాకుండిన, నీపీఁక చీలిచుండెదను.

అభి—అయ్యా! మన్నింపుము.

ఉత్తరుఁడు—మన్నింపవలయునా? నిన్నుఁదన్నింపవలయు. వెడలిపొమ్ము.

అభి—రాజకుమారా! నేనీవిరాటుని కొలువునందుండ వేఁడివచ్చియున్నాను.

ఉత్తరుఁడు—విరాటుని రాజ్యమున నిన్నుండనివ్వను. పోకున్న నీచెవులుకోయింతును.

అభి—అయ్యా—

ఉత్తరుఁడు—అయ్యా కోయ్యా-నీకర్ధచంద్ర ప్రయోగమగును.

అభి—భూమీశా—

ఉత్తరుఁడు—భూమీశా-రోమీశా-తొలగుము. (అనిచెయిపట్టి యీడ్వనభిమన్యుఁడు కదలఁడు) ఆహా! నీకింత కావరమా? ఇప్పుడుచూతువులెమ్ము (మెడబట్టి త్రోయ అభిమన్యుఁడు కదలఁడు)

ఉత్తరుఁడు—(ఉత్తరుని త్రోయను క్రిందపడి లేచి నమస్కరించి చేతులు జోడించి) స్వామీ! నీవు బ్రాహ్మణుఁడవు కావు మహాపురుషుఁడవు.

(అనుబంధము 28)

నాకరాఁగుళేమున లోకమునందెయుఁ గదలింపఁజాలుశక్తి యుండెను. నాశక్తి నీయెడ నీరసమాయెను. నేనెఱిఁగినంతలో రుద్రుఁడు-కృష్ణుఁడు వేరేయించుక శక్తి కలవారు. వారిశక్తి నాయెదుటఁబనికిరాదు. జరాసంధుఁడు పదునెనిమిది మార్లు కృష్ణుని జయించెను. అతఁడును మా మేనమామ కీచకుఁడును సమబలులు. కీచకుఁడు నాకంటె మిక్కిలితక్కువ. (రహస్యమున) ఆకీచకుఁజంపిన వాఁడనేను. రుద్రుఁడంతదమా? యర్జునుఁడే వానిజయించెను. అర్జునుఁడు నన్నేమనుట నాకును నాబరమాత్మునికే యెఱుక. నీవెవ్వరో యెఱుంగను.

అభి—నేను బడుగుబాపఁడఁగాని వేఱుకాదు. నీమాటవలన నద్భుతము జనించె. ...డు నిన్నేమనును.

ఉత్తరుఁడు—అతఁడు కాలకేయనివాతకవచులఁ జంపినపుడు సారథియెవఁ డెఱుంగుదువా?

అభి—ఇంద్రసారథియగు మాతలి యని విన్నాను.

ఉత్తరుఁడు—(నవ్వి) "లోగుట్టు పెరుమాళ్ళకెఱుక". రాక్షసులఁజంపి మాతలిపరుగెత్తిపోవ నన్నుఁబ్రార్థించి యర్జునుఁడు సారథిగాఁ జేసుకొని జయము వడసె. పేరునకు మాత్రము సారథిగాని నేనే మిగులయుద్ధమాడినది. అప్పుడర్జునుఁడు తనకంటె నెక్కుడవని సఖ్యము చేసినాఁడు.

అభి—(స్వగతము) వీఁడసాధ్యుఁడుగానున్నాడు. ఎదురులేకున్నది. ఇంకెంతవఱకు వచ్చునో చూతము (ప్రకాశము) ఇప్పుడు గదా యర్జునుభంగి తెలిసె. కీచకుని నీవే చంపితివంటివే యెట్లు ?

ఉత్తరుఁడు—మాయూరిలో నొక సైరంధ్రియున్నది. దానికి నాకు బరిచయము. దానివాఁడుమోహించి నేను వలదన్నను విననందున రాత్రి సైరంధ్రివేషము వేసికొని నేనే వానిఁజంపితిని. వానితమ్ముల నప్లేచేసితిని. నీపుణ్యముగు నీవెవరితోడను ననకుము. నాప్రాణమునకు వచ్చును. "వీఁడు కృష్ణునికడ్డము పుట్టినాఁడు మేనమామను జంపెను" అనియందురు. చూచితివా నీతో మాటలాడచుండఁ జీఁకటియాయెను. మాతండ్రి నినుకొలువున నిలుపుకొనునట్లు చేసెదను. అతఁడిందే యున్నాఁడు పోవుదము రమ్ము.

అభి—నేను ఱేపు రాజుగారి కొలువునకు వచ్చెదను.

ఉత్తరుఁడు—కొలువేలకావలయు? ఇపుడేరమ్ము.

అభి—క్షమింపుము, ఇపుడువలదు.

ఉత్తరుఁడు—నేనలసియున్నాను. కొంచెమట్లుపోయి మాసేవకుల వెంటఁబదెమ్మనుము.

అభి—నాకాయాసముగా నున్నది. క్షమింపుము.

ఉత్తరుఁడు—ఇంతమాటవినని వాఁడవు నీవేమి కొలువుండెదవు. నీవు రాకున్న నిలుచునా-(పోయి వచ్చియున్న పామును త్రొక్కి) అయ్యో! అయ్యో! చచ్చితి-చచ్చితి (అని క్రిందఁబడును.)

(అనుబంధము 29.)

అభి—(వచ్చి) ఏమయినది! ఏమయినది?

ఉత్తరుఁడు—వచ్చితినయ్యా! మాతలికింద్రులతోఁ జెప్పుము.

అభి—నీకేమి ప్రాప్తించినది.

ఉత్తరుఁడు—ఎంత పెద్దపామయ్యా! ఇరువది బారలుండవచ్చును. మృత్యుదేవతవలె కఱచి వెడలిపోయెను.

అభి—అదియా? భయపడకుము. అదిచచ్చినది నీవూరక త్రొక్కినావు ఇదియేకదా? (చూపును)

ఉత్తర—నీపుణ్యమయ్యా ! దగ్గఱకుఁ జేకుము.

అభి—ఇది చచ్చినదయ్యా.

ఉత్తరుఁడు—నాకుఁ దెలియునయ్యా ! నన్నుఁ గఱచినప్పుడదే త్రొక్కి చంపితిని.

అభి—అటు కాదయ్యా ! అది చచ్చినాల్గు గడియలయినది.

ఉత్తర—అవునయ్యా !

అభి—అయిన నదీ నిన్నెట్లు కఱచును.

ఉత్తరుఁడు—అయ్యో ! చచ్చినపాము కఱవదని యెవరు చెప్పిరయ్యా ! శరీరము త్రొక్కినంబాలదా ?

[ప్రవేశము: సేవకుఁడు-(దివ్వటీతో.)

సేవ—మా యుత్తర రాజుధ్వని విన్నట్టాయెను.

ఉత్తరుడు—అయ్యో ! నేనేయప్పా ! పాముగఱచి చచ్చియున్నాను.

సేవక—(స్వగతము) చచ్చినవాఁడు మాటలాడుచున్నాడె.

(సేవకాభిమన్యులిరువురు నుత్తరుని బిలుచుకొని పోవుదురు—పోవుచు ఉత్తరుఁడు పామునుగొట్టును.)

(సేవక—ఉత్తరుఁడు నిష్క్ర.)

అభి—ఆహా! వీడెట్టిభీరుఁడు-ఉత్తరాసతీ ! ఇట్టినిర్భాగ్యునికి నీవెట్లు చెల్లెలైతివి. వీని కొఱకై నీయందలి మోహము తగ్గునా? రుక్మిఁడును-రుక్మిణియు నొకరికే జనించరా?

(అనుబంధము 30)

(నిష్క్రమింతురు.)

శ్రీ

బృహన్నల నాటకము.

తురీయాఙ్కము

చతుర్థరంగము - విరాటునిల్లు.

—(ప్ర॥ కంక - వలల - బృహన్నల.)—

బృహ—అయిననిధియే నిర్ధారణమా ?

కంక—విజయా ! ఇట్లు చేయుటకు విధిలేదు. నీకొడుకునూఱడించుటకై నీకెంతో యభిలాషయుండును. అయినను సమయము కాదు. ఎంతమనవాఁడైనను, దానెంత గుఱుతించినను దగదు.

బృహ—అహా ! అగ్రజా ! నేఁడెట్టిమాటవింటిని. ఇంతటి దుష్కాల మెవ్వరికైన వచ్చెనే ? అయ్యో ! తానైనను గుఱుతించుకోలేకచేవచ్చి నావలె దన కజ్ఞాతవిధిఁ గలుగఁ జేసుకొన్న ముద్దుకొడుకును జూచుచుండియు ముద్దాడఁ గౌగిలింపఁ దుడకు మాటాడనైనను లేకున్నదే ?

(అనుబంధము 31)

కంక—తెలిసినయుల లోనున్నదిగదా? ఇంతకేల యోచింపవలె? విజయా ! నీకుమాత్రమా ధీరశేఖరుఁడగు సుతునిమాటాడింపఁగూడని దుస్థితిగలుగుట? దానిఁదలఁచుకొన్న నామానస మెట్లుగలుచుంటయుఁ జెప్పఁజాలను.

వలల—ఒక వేళ నభిమన్యుఁడు ఏకాంతమునఁ బేరుఁబిలిచిన నేమనవలయు.

కంక—ఇంకేమనవలయు ? (దుఃఖమున) నీవెవరనియడుగవలయు.

వలల—అహా ! తండ్రిబిడ్డలకె రవుచేసియున్నదిగదా యీ కష్టవిధి ?

కంక—ఏమి సేయుదము. ఎవరో మాటలాడుచున్న ధ్వనివినవచ్చె. ద్రౌపదికిని—గవలకనునీసంకేతము చెప్పుఁడు

(నిష్క్రమించుదురు.)

బృహన్నల నాటకము

తురీయాఙ్కము.

పంచమరంగము - విరాటునిల్లు.

—॥ ప్ర॥ అభిమన్యుఁడు. ॥—

అభి—నేనెవరికొఱకు ముఖ్యముగా వచ్చితినో యతఁడే చిక్కఁడయ్యె ! కంకభట్టుఁడే ధర్మతనూజుఁడు. వలలుఁడే భీమసేనుఁడు. దామగ్రంథి తంత్రిపాలు రిద్దఱు. సైరంధ్రియే ద్రౌపది. నేనువిచారించినవారు వీంతోడ బృహన్నలయు, వచ్చెనని చెప్పిరి. ఆ బృహన్నల యర్జునుఁడగునా ? ఇదివచ్చినవేషముకాక, వేసికొన్న వేషము కాదు. ఇకనెట్లువచ్చును. అతఁడు ధనంజయుఁడుకాఁబోలఁడు. కాఁడు. కాదు. మా పెద్దతండ్రుల నడిగి తెలిసికొందును.

[ప్ర॥ కంకుఁడు.]

అభి—పితృవ్యా ! నమస్కారములు. (నమస్కరించును)

కంక (—మొగముచిన్న చేసికొని) పితృవ్యుఁడెవ్వఁడు.-నీవెవరవు. నీకుఁబిచ్చిపట్టియున్న దోః ఆవలఁబొమ్ము. (అనిపోవుచు-) అహా!) దుఃఖముననిష్క్రమించును.)

[ప్ర॥ వలల.]

అభి—పితృవ్యా ? నమస్కారము (నమస్కరించును.)

వలల—నీవెవఁడవావలఁబొమ్ము (పోఁబోఁగా)

అభి—(చేపట్టి) పెద్దనాన్నకీ-ధర్మతనయుఁ డెవ్వఁడు నాకుమిక్కిలి చనవు లేమింజేసి పెద్దవే నంగనాచులనైతిని నిను వినుమను. మరియు ముచ్చలను. మాతండ్రియెవరింత చెప్పరా నాయనఁజాలును ?

వలల—(దుఃఖమున చేయి విడిపించుకొని వెడలిపోవుచు) "హా ! శ్రీహరి"

(నిష్క్రమించును.)

అభి—వీరేమి చేయుదురు. వీరి విధి తమకొడుకునగు నన్నుఁ గొడుకని చెప్పకుండఁగూడఁ జేసినది గాః

(అనుబంధము 32.)

(నిష్క్రమి.)

శ్రీ

బృహన్నల నాటకము.

[illegible]

III రంగము—

తురీయాఙ్కము.

॥ షష్ఠరంగము - ఉత్తరునిల్లు. ॥

[ప్రవేశము - ఉత్తరుఁడు - ఉత్తర - నీల.]

ఉత్తరుఁడు—మాతండ్రికేమిపిచ్చి. ఒకసుశర్మతో యుద్ధమునకుబోవుటకు నాన్నగతమ్ములు తాను చాలక, పంచాగమువాఁడు—వంటలవాఁడు—గుఱ్ఱాలావులఁగాచువారు, ఇందఱు కావలయునా ? నన్నొకనిఁ బంపియుండరాదా ?

ఉత్తర—అన్నా ! పంచాంగము వాఁడేమి. వంటలవాఁడేమి.

ఉత్తర—ఉండలేదా మనకంకనభట్టును, వలలుఁడు. వీండ్రీనాఁడు పురుషధీరులై నారఁట ?

ఉత్తర—అన్నా! వలలుఁడు సామాన్యుఁడు కాఁడు పులలతో సింగములతో—

ఉత్తరుఁడు—నాకేమియు లక్ష్యము లేదు. వానితో మల్లయుద్ధము చేయవలయునని నాకెంతో యభిలాషము. అయిన వంటలవాఁడొకఁడే.—

(ప్రవేశము - సేవకుఁడు.)

సేవ—రాజేంద్రా! విజయోస్తు. ఉత్తరదిక్కునన్ను మన గోపాలుర మహారోదనము చేయుచువచ్చిరి. కౌరవరాజు బలగమంతయు ధార్తరాష్ట్ర గురుకృపాశ్వత్థామకర్ణులు మన గోధనమున్గ్రహించి తరిమికొని పోవుచున్నాఁడు.

ఉత్తరుఁడు-(కోపమున) ఛీ! ఏమంటివి ? మనగోపాలుర వాజయింపలేకపోయిరా ? వారి నీక్షణమునఁగొలువునుండి తప్పించి యున్నానని చెప్పుము. రణభేరి వేయింపుము.

సేవ—భాగ్యము. (నిష్క్రమించును.)

ఉత్తరుఁడు—నీలా! ఉత్తరా! నాప్రతాపము చూపుటకు సమయము దొరకె.

నీల—రాజేంద్రా! నీవొక్కఁడవె—అసహాయుఁడవె.—వారు పెక్కండ్రు అతిరథ మహారథులే.

ఉత్తరుఁడు—(నవ్వి) ఈతుచ్ఛకౌరవుల కిద్దఱు కావలయునా? మిడుతలగ్నినబడు చందమున వారు సాహసించిరిగదా! నా ప్రతాపమార్తాండునకు వారిని మంచుకొండలఁ జేసి బాణానలమున నీఱుగావించెద.

(ప్రహారిక)

(అనుబంధము 33)

శరీరమునందంతయు రోమాంచము గలిగించి కాలునిలువనీక నాకోపాగ్ని నన్ను వణఁకించుచున్నది చూచితిరా? సేవకా రథమునిప్పుడే యాయితము సేయింపుము. ఆహా! మఱచితి సారథియెవరు?

నీల—నీకున్న సారథి యేమాయెను?

ఉత్తరుఁడు—నాకుసారథి యెక్కడవచ్చెను.? నేనుయుద్ధమాడువేళకలుగనేలేదు. రావణుని మూలబలము పోలె నన్నుమోహావేశోక్రుత్తుగా నన్ను జెలికి రానీకున్నారు. అయ్యో! సారథిమాత్రము దొరకదా.—

ఉత్తర—అన్నా! మనబృహన్నలకు సారథ్యమునందుఁ బాండిత్యము గలదనియు, నర్జునతోఁ జేరి ఖాండవదహనమున గెలుపుఁగలుగఁ జేసెననియు, సైరంధ్రి నాతోఁ జెప్పుచుండెను.

ఉత్తరుఁడు—వైళమపోయి బృహన్నలఁ దోడికొనిరమ్ము.

(ఉత్తర—నిష్క్రమించును.)

ఉత్తరుఁడు—నీలా! నీకు యుద్ధముచూచు నభిలాషము కలదో?

నీల—ఉఁడిన—

ఉత్తరుఁడు—పిలుచుకొని పోయెదను.

నీల—అయ్యో! యుద్ధమే. ఏబాణముతగిలినను ప్రాణాపాయమే.

ఉత్తరుఁడు—అందుకే మిమ్ము నబలాజనమనునది, నీకొకబాణము దాఁకనిచ్చిన నేనొక రథికుఁడనా? కావలెయునన్న నీతోనె యుద్ధమాడించి కురురాజ నరకాసురునికి నినుసత్యభామఁగాఁ జేయుదురమ్ము.

(ప్రవేశము:-బృహన్నల-ఉత్తర.)

బృహన్నలా! రమ్ము-నీవునాకు సారథ్యమొనరింపఁదగియున్నది. కౌరవబీడోలములు యుద్ధమునకు వచ్చినవఁట. ఖాండవదహనమున నీవర్జునునకు సారథ్యమొనరించి

తివఁట నాకును నర్జునునకు గల తారతమ్యమును నీవెయెఱుఁగుదువు. మద్బాణాగ్నిచే కౌరవఖాండవము దహించి విజయత్వము పొందఁదగియున్నది.

బృహ—యువరాజా! నేనంతకుఁజాలుదునా!

omit.

కృధ్వీవృత్తము॥ మహాబలగరిష్ఠులామగలు కౌరవుల్వెంబడియుర్ !
సహాయబలగర్వితుల్సరకు సేయరారుద్రునిర్ ।
అహీనగతి వారినేఁడని వధింపఁ నీవేగఁగా ।
నహా తెలిసి యొట్టు లేనగుదు సారథిర్ భూవరా॥

మహాబలిష్ఠులగు కౌరవులయుద్ధమున నేనుసారథిఁగాఁదగుదునా?

ఉత్తరుఁడు—నీవు భయపడకుము. ఉత్తరాజ కేసరికిఘోరప్రవీణత కౌరవ కరియూథములపై వెలయించునప్పుడుఁగదా, నీవెఱుఁగఁ గలవు. కవచము తొడిగికొనుము.

బృహ—(తొడిగికొనలేదు)

ఉత్తరు—(నవ్వి) మంచిసారథివి (కవచముతొడిగి) నీవూరక పేరునకు మాత్రముండుము. నే రథినై, సారథినయ్యెద.

ఉత్తర—అన్నా! నీవు కౌరవవీరుల జయింతువుగదా? నాబొమ్మపాత్తికలకుఁగొన్ని యుంబరములు దెత్తువా?

(అనుబంధము. 34.)

ఉత్తరుఁడు—చెలియలా! కావలసినన్ని తెత్తును. నీవుతుపోడు వచ్చిన రమ్ము.

ఉత్తర—నేను రాఁజాలను.

ఉత్తరుఁడు—నీకు భాగ్యములేదు. వీరికి స్త్రీలు యుద్ధమున్న నిట్లు భయపడెదరు.

ఉత్తర—బృహన్నలా! నీవుమాయన్నకు జ్ఞాపకము చేయుదువా?

బృహ—కుమారీ! ఏలయోచించెదవు. అవశ్యము చేయుదును.

ఉత్తరుఁడు—బృహన్నలా! ఈయాఁడువాండ్ర మాటలు వినుచున్న మనపని యెట్లు జరుగఁగలదు. అయినను నే ననికివత్తునను వార్త తెలిసిన వెంటనే, కౌరవులు పలాయితులై పోవుదురు-పోవుదమురమ్ము.

(నిష్క్రమింతురు.)

—(తురీయాఙ్కము సమాప్తము.)—

శ్రీ

బృహన్నల నాటకము.

పఞ్చమాఙ్కము-ప్రథమరంగము. (అడవి)

[ప్రవేశము - అభిమన్యుఁడు.]

(అనుబంధము ౩౫)

అభి.—అహా! ఏమి చోద్యము-బృహన్నల సారథ్యమున నుత్తరుఁడు కౌరవులపై వెడలెడునఁట. నాకోరిక ఫలించునట్లున్నది. ఇదివఱకే బృహన్నలను, నేను చూచునప్పుడంతయు నతఁడు నామోము దేఁచూడనిశ్చయించ కుండుటవలన, నాకు సందేహము కలిగె. నేఁటియుద్ధము నిజమాయెనా బృహన్నలయే మాతండ్రియగు. నే పరుగుననుండి యరయుచుందును.

(మరుఁగున నిష్క్ర-౯.)

[ప్ర॥ రథముపై ఉత్తరుఁడు-అర్జునుఁడు]

ఉత్తరు—బృహన్నలా! రథమింతనిలుపుము మనమూరు విడిచి యెంతదూరము వచ్చియున్నాము ?

బృహ—ఏదీ పాదక్రోశమయినను రాలేదే. ఇదియేయూరు.

ఉత్తర—అక్కడకనుపించు తోఁటలోఁబోయియుందము.

బృహ—ఉండి ?

ఉత్తరు—ఱేఁపుయుద్ధమాడుదము.

బృహ—గోధనము మనకుఁజిక్కునా?

ఉత్తరు—చిక్కకున్న నూరుచేరుదము.

బృహ—ఇక్కడికి వచ్చిన పనియేమి ?

ఉత్తరు—నీకీయధికప్రసంగ మెందుఁకు ?

బృహ—నీకేమి భీతిగలిగెనా ?

ఉత్తరు—భీతి ? ఈతుచ్ఛకౌరవులకు భీతికావలయునా ! వారిలోమగవాఁడెవ్వఁడు చెప్పుము.

బృహ—శూరుఁడన్న నీవుగదా?

ఉత్తరు—అందుకుఁగాదు. నాకేమాయవశకునములవుచున్నవి.

బృహ—అవశకునము లెక్కడివి? ఇంతటి సత్పురుషునకుఁ జిన్నఁడైన సారథినే.

ఉత్తరు—నావామనేత్ర మదరినది చూచితివా? నావామభుజ చలించినది చూచితివా ?

బృహ—భయము గలిగిన నవి చలించును.

ఉత్తరు—ఇంకొకసారి భయమన్న నీయొడలు నీదికాదు. పోనిమ్ము రథము.

బృహ—భాగ్యము.

ఉత్తరు—(కొంతదూరము పోయి) బృహన్నలా ! జాముసుచున్నది. దాఁటివచ్చిన బావికిఁబోదము.

బృహ—రాజేంద్రా! ఎంతయుద్ధమాడఁదగియున్నది ! ఇప్పుడే యిట్లు నోరెండినన్లు. ఊరకపోదము.

ఉత్తరు—(కొంతదూరముపోయి) బృహన్నలా !

బృహ—రాజకుమారా ! ఏమి.

ఉత్తరు—(యోచించి) అదియేమిటిది?

బృహ—మఱ్ఱిచెట్టుగదా ?

ఉత్తరు—మఱ్ఱిచెట్టా—యెట్లున్నది చూడు.

బృహ—ఊరక మాటలాడిన జాగగును. పోవుదము.

ఉత్తరు—(కొంతదూరముపోయి) బృహన్నలా !

బృహ—ఏమి? (అని కనుటయు.)

ఉత్తరు—అట్లేలదలించెదవు? అది యేమి ?

బృహ—అదా—అవి సెకారు.

ఉత్తరు—(స్వగతము) నాకు వీఁడేదకాపురమాయెను? (కొంతదూరము పోయి) బృహన్నలా !

బృహ—ఏమి? (కసరును.)

ఉత్తరు—అయ్యో ! నినుఁబిలిచితినా ?

బృహ—పిలువకున్నఁ బోనిమ్ము.

ఉత్తరు—(కొంతదూరముపోయి) బృహన్నలా ! బృహన్నలా ! బృహన్నలా! బృహన్నలా ! బృహన్నలా! బృహన్నలా ! (వింటికొప్పునఁబొడిచి) బృహన్నలా! అది యేమి. నేల యీరీతిగా మనుష్యుల పుట్ట పగిలియున్నదా ?

బృహ—ధరణీంజయకుమారా! అదియే కౌరవసైన్యము.

ఉత్తరు—కౌరవసైన్యమా! ఏమి రథములు. ఏమిధ్వజములు. ఏమిగుఱ్ఱములు. ఏమి పతాకములు. ఏమి ధనువులు. ఏమిరథికులు. నాచేతఁగాదు. మనమూరకపోదము.

బృహ—రాజకుమారా! బాణప్రయోగములు తదుపసంహారములు ధనుష్టంకృతులు యేవియువినకనే భీతిల్లెదవా?

(లోపల సైనికుల కలకలము.)

ఉత్తరు—అయ్యో అయ్యో! నేఁజాలను జాలను—ఊరకూరు చేర్పుము.

బృహ—ఉత్తరకుమారా! యువతీజనమునందు కౌరవులనుక్కడించి, గోవులఁదెత్తునంటివి. చెలియలికి బొమ్మపొత్తికలిత్తునంటివి.

ఉత్తరు—కౌరవులు సౌఖ్యమున నూరుచేరని. గోవులుపోయినఁ ద్రోవఁబోనీ. చెలియ లేటఁబడనీ. బొమ్మపొత్తికలుమండనీ. ఒల్లనొల్లను. అయ్యో! బృహన్నలా! మాటలాడుచుండగనే రథము నడపుచున్నావే.

(అనుబంధము 36.)

బృహ—రాజపుత్రా! వెనుకకుఁబోవ నాచేతఁగాదు. నన్ను సారథిగ నేలగైకొంటివి?

ఉత్తరు—బుద్ధినేరక చేసితినప్పా-తప్పైనదప్పా-నన్నుఁ బురినివిడిచి నీయిష్టమువచ్చినంత యుద్ధమాడుము.

బృహ—కుమారా! ఇది క్షత్రధర్మమా! మీఱియుద్ధమునఁ జచ్చినను వీరస్వర్గము గదా.

చ॥ శరనిచయంబులన్ రిపుల సారము బాపి జయింపఁ గల్గ సం|
గరమున కోపటించి వెనుకఁ బడి పాఱెదె భీరుభంగి దు॥
స్తరమిటు లాచరించినను క్షత్రియధర్మము కీర్తిదక్కునే।
మరణము నొందనేమి వినుమా సమకూరెడు నాకభోగముల్॥

ఉత్తరు—చచ్చిననూ! అక్లేలందువు-నాప్రాణములు నాకేమి భారములా? బృహన్నలా! ఏమిట్లు పోనిచ్చెదవు. అయ్యో! అయ్యో! (అని రథము వెనుకనుండి దుమికి ముందఱికివచ్చి.)

(అనుబంధము 37)

బృహ—(వెనుకఁదిరిగిచూచి వెంటఁబరుగెత్తును, మూఁడుమారులు రంగమున నిరువురు పరుగెత్తుదురు.)

[ప్ర॥ బృహన్నల-ఉత్తరునిఁ బట్టుకొనును.]

ఉత్తరు—అయ్యో! బృహన్నలా! నమస్కరింతును. నీకుఁబది గ్రామములు, వెయ్యావులు, ఏనూఱుగుఱ్ఱములు, నూఱేనుఁగులు బహుమతి యిప్పింతును. ప్రాణములమోసుకొని వచ్చినఁ గౌఁగిలించి యాదరింపనున్న మాతలితండ్రులకు నాభార్యకు నాశాభంగము చేయుదువూ?

(అనుబంధము 38)

మృత్యువుకు చేరంటముపిలిచినట్లు నిన్నేలపిలిచితి. నాకు జీవదానమిమ్మా? ఇంటనైనఁ బ్రాణములు విడిచెదఁగాక, యుద్ధమున విడఁజాలను.

బృహ—రాజకుమారా!

సీ॥ కాలానుచరరీతి వేలార్చుభటులజల్
కోలాహలములకు డీలుపడక।
శంకారహితవీరహుంకార బహుధను
ష్టంకారములవంక జంకుగనక।
కదనామితబలసంపదనారఁ గాంచిన
మదనాగసమితికిఁ గదలఁబడక।
భుజసాగ[illegible]సామజసామ్యమునఁ బొంగి
నిజసాయకము లేయునియతివిడక॥

తే॥గీ॥ భూరిసంగ్రామసీమ దుర్వారవైరి।
వీరవిదళన మొనరింప నేరకున్నఁ।
గీర్తిగల్గునె యేలయీయార్తినీకు।
నేను నీదండనుండనీకేమి భయము॥

నేనుండఁగా నీకేమిభయము-క్షణమునఁ గౌరవసేన నణుమాడుదురమ్మా.

ఉత్తర—పొమ్ము-నేను వలదనను.

(అనుబంధము 39.)

కొంచెము విడువుము రహస్యమునకుఁ బోవలయు.

బృహ—నాకు సారథి కావలదా?

ఉత్తర — నీవే సారథి — నీవే రథివి. నీవే భూతమవు-నీవే దయ్యమవు. అన్నియు నీవేనై యుండి యింటికిఁ బోవరాదా? తోడుకలేక చావననుచున్నావే.

బృహ — కుమారా! నీవేమన్నను విడువను.

ఉత్తర — గ్రహచారమా! నే నేపాపిముఖము చూచితిని. భూదేవీ! పర్వత సముద్రాదుల మోసుకొనియున్న నీకు నేనొక్కఁడను భారమా! జనకా! విరాటా! తల్లీ సుదేష్ణాదేవీ! నేను మిమ్మెట్లు చూతును.

(అనుబంధము 40.)

బృహ — ఏమీపసిచేత వైరాటీ!

ఉత్తర — అయ్యో! నీసారథ్యము వారథిపాలుగాని! నీశూరత్వము మండిపోవని-ఏ విధమున నీవు కొడుకవై జన్మించితివో? అయ్యో! అమ్మా! (ఏడ్చును.)

బృహ — ఉత్తరా!

ఉత్తర — అయ్యో! రాజేంద్రా యంటివి. రాజకుమారా యంటివి. యువరాజా యంటివి-వైరాటీ యంటివి. ఇప్పుడూరకుత్తరా యంటివి. ఏమైననుసు. విరాట పుత్రోత్తముఁడను. నోటికివచ్చినట్లు తిట్టుము. ఇష్టము వచ్చినంత కొట్టుము. నన్ను మాత్రము విడిచిపెట్టుమా?

బృహ — నీతోనింత మంచిమాటలు పనికిరావు.

కం॥ విడ నిన్ను నెక్కుడు మరణము!
తడసిన నీకు నిప్పువాఁడ దాక్షిణ్యములే!
వొడలో పవి సిడగిలం!
బను క్రొవ్విన పోటును మంచిమాటలవినునే!

(ఈడ్చుకొనిపోయి తొగలకై బెట్టును.) ఆశమీవృక్షమున్న యెడకు రథము తోలును.

ఉత్తర — (ఏడ్చుచుండును.)

(నిష్క్రమింతురు.)

పాట (శ్రీమతవకంఠ)

(పునః ప్రవేశము-ఉత్తరుఁడు-బృహన్నల.)

ఉత్తర — అయ్యో! ఈశీమగునెట్లు తాఁకుదును?

బృహ — జనములు ముట్టకుండుటకై శవాకారముగాఁగట్టిన శస్త్రాస్త్ర సందోహము కాని, యితరముకాదు. శవమైన నిన్నిపనికిఁ బెట్టుదునా?

ఉత్తర — (వృక్షము నెక్కి) సారథీ! ఘోరసర్పములే! నేను మంటనే! ఒకక్షణమున కత్తితోఁ జేయుపని కింతదూరము పిలుచుకొని రావలయునా?

బృహ — కుమారా! భయపడకుము. శ్లో "అర్జునః ఫల్గునః పార్థః కిరీటి శ్వేతవాహనః బీభత్సుర్విజయః కృష్ణః సవ్యసాచీ ధనంజయః" అను నీమంత్రము మూఁడుమార్లు పఠించి యక్కడనున్న ధనువుం దీసుకొనిరమ్ము.

ఉత్తర — (తెచ్చి) నీచరిత్రము చోద్యముగానున్నది. అర్జునుపేరు చెప్పినంతనే, యివి సౌమ్యాకారము ధరింపఁగారణమేమి? ఇవి యెవరివి?

బృహ — కుమారా! ఇదియర్జును గాండీవము, నల్లనిదియై బంగారుపెద్దలు చెక్కిన చాపము యుధిష్ఠిరునిది. తాటిచెట్టువలె నున్నతమై, బంగారు శాఖలు చెక్కిన బాణాసనము భీమునిది. రక్తవర్ణముకలిగి బంగారు చేఁపలుచెక్కిన కార్ముకము నకులునిది. నిగనిగ మెఱయుచు-బంగారు నెమళ్ళుతీర్చిన ధనువు సహదేవునిది.

ఉత్తర — ఇదేమిటిది పర్వతము?

బృహ — భీముని గదాదండము.

ఉత్తర — ఇవియన్నియు నీకెట్లు తెలిసె?

బృహ — నేను తెలియఁదగినవాఁడఁగనుక తెలిసితిని.

ఉత్తర — ఆ పాండవులెందున్నారు?

బృహ — మన వీటనేయున్నారు.

ఉత్తర — మనవీటనా! ఎవరువారు.

బృహ — రాజకుమారా!

కం॥ మాలిని ద్రౌపది కంకుం
డాలలి ధర్మజుఁడు వలలుఁడగు భీముఁడు గో!
పాలుఁడు సహదేవుఁడు హయ!
పాలుఁడు నకులుండు మనుజపాలకతనయా!!

కంకుఁడే ధర్మరాజు-వలలుఁడే భీముఁడు. దామగ్రంథి తంత్రీపాలురే కవలు. సైరంధ్రియే ద్రౌపది దానికై కాదె గంధర్వనామమున భీముఁడు కీచకులం జంపెను.

ఉత్తర — భీముఁడెవరు?

బృహ — వలుండో భీముఁడంటివే.

ఉత్తరు — వలలుఁడర్జునుఁడంటివి-నీవు మఱచినావు-జ్ఞాపకము చేసికొనుము.

బృహ — కాదు వాఁడు భీముఁడు.

ఉత్తరు — అర్జునుఁడెవరు?

బృహ — చూపెద నిటు రమ్ము. (కొంతదూరముపోయి.)

(అనుబంధము 41)

[బృహన్నలకు రూపముమారి క్రమముగఁ గిరీటము-శంఖము-కవచము-కేతనము గల్గును.]

[illegible]

ప్రవేశము-అభిమన్యుఁడు (శీఘ్రముగా.)

అభి — (బృహన్నలను కౌఁగిలించి.)

(అనుబంధము 42)

అర్జు — తనయా! అభిమన్యుకుమారా! నేలదినములనుండి యీవీటనున్నను, నిన్నెపుడో లాలింపనుండ నిన్నాశ్లేషింపనుండఁ జేసెఁగా నావిధి.

(అనుబంధము. 43)

అభి — తండ్రీ! నీవేమిచేయుదువు? నీయజ్ఞాత విధి తీఱినవెంటనే నిన్నాశ్లేషింప నెంచిన నాకు నేఁడాకాంక్షపరిపూర్తియయినదే పదివేలు. నా పెద్దతండ్రులు పినతండ్రులు-మాఱువేషముల ధరించిరి గాక, వారిచాడ్పునలేక నీకీ తెలుఁగెట్లు వాటిల్లె.

అర్జు — కుమారా! ఇది యూర్వశీశాపమున నింద్రుని ననుగ్రహముగఁ గలిగిన వేషము. నీతో మాటలాడు వేళ గాదు. వైరివర్గము మఱుమించి పసినాక్రమించె. కదుపుఁ బెట్టింపవలయు.

అభి — నేను బాణాసనము సిద్ధపఱచియున్నాను. నీకు శ్రమయేల? నేను పోయివత్తును.

అర్జు — కుమారా! నీవంతకుఁ జాలుదువు.

[ప్రవేశము-సేవకుఁడు వేగముగ.]

సేవక — ఉత్తర రాజేంద్రా? కౌరవసైన్యము రథికులతో నేతెంచి పట్టణమునంతయుఁ గలగుండు వెట్టుచున్నది.

అర్జు — తనయా! ఇది యీ కురురాజు దుర్వృత్తము. పొమ్ము నీవు వీటికి. ఆసైన్యము నడుమాడుము.

అభి — (సేవకునితో నిష్క్రమించును.)

ఉత్తరు — (స్వగతము) ఏమి చోద్యము! ఇతఁడర్జునుఁడా? ఈబ్రాహ్మణుఁడభిమన్యుఁడా? ఆహా! ఇతనితో నే నేమేమో మాటలాడితినే — (ప్రదక్షిణ నమస్కృతి చేయును.)

అర్జు — (ఉత్తరుని లేవనెత్తి) కుమారా! నేనన్యుఁడఁగాను

ఉత్తరు — విజయా! నేఁడెట్టి సుదినము.

(అనుబంధము 44)

మహాత్మా! చిరకాలమునుండి నాకొక్క యభిలాషయుకలదు. నీపదిపేరులు నీకెట్లుగలిగెనవి?

అర్జు — కుమారా! తెలుపవచ్చెదను. శత్రువులపేరు తొలఁగ తేనుండఁజేసికదా నాపేరుఁ జెప్పికొందును. సారథికమ్ము లెమ్ము.

ఉత్తరు — (కౌఁగలఁబైఁ గూర్చుండును.)

అర్జు — (శంఖధ్వనిఁ జేయును.)

ఉత్తరు — హా! (యని మూర్ఛిల్లును.)

అర్జు — (ఉత్తరుని లేవనెత్తి-) కుమారా? శంఖారావమిప్పుడును వినవో

ఉత్తరు — ఇదేమి-శంఖము-పిడుగుపాటునఁ గలుగునట్టు మర్యాదగదో!

అర్జు — కుమారా! ఇంకఁబోవనిమ్ము.

(నిష్క్రమింతురు.)

(తెరుకయవనిక నెత్తఁగా.)

ప్రవేశము. భీష్మ-ద్రోణ-కృప-అశ్వత్థామ-దుర్యోధన-కర్ణ-దుశ్శాసన.

ద్రోణ — (భీష్మునితో నేకాంతముగ) ఔరా! వీఁడర్జునుండగుటకు సందేహమేమి? పదుమూఁడు సంవత్సరములు బాణప్రయోగము తుప్పెరిగెనుగాక, బూదిపట్టి మొగిలినుండి వెలువడివచ్చు మార్తాండుచందమున, బూదియుడిగిన వెలుఁగు జాతవేదుని భంగి వెలుఁగొందుచు నధిక తేజోవిఖ్యాతుండై, యడవిపైవచ్చు శార్దూలము కరణిఁ గుంజరయూథములపైఁ బొటుతెంచు సింహశాబముకరణి వచ్చువాఁడర్జునుఁడే. వానితోఁ బోరాడు సమయము గాదు. ఊరక పనిమానిపోదము.

కర్ణ—ద్రోణాచార్య! నీకుఁ బాండవపక్షపాతము వదలదు. వాఁడర్జునుఁడైన నంతియే చాలును. వానినుక్కడించి వానితండ్రినిఁ జూడఁబంపెదను.

దుర్యో—కర్ణా! నీమాట లరుచికరములు. వాఁడర్జునుండాయెనా మరలఁ బండ్రెండేండ్లరణ్యవాసమునకుఁ బంపెదను. ఇతరుఁడాయెనా మద్బాణపరంపరలఁ జూర్ణను చేసెదను.

ద్రోణ—అహా! కనులకు మిఱుమిట్లు గొలుపు నిలుకడఁగాంచిన మించుఁబోలె వెలయుఁగా యీకిరీటకాంతి? రోదసీతలమంతయుఁ బటాపంచలగునట్లుచేసి కర్ణకుహరములఁ బగల్చెఁగా నీశంఖరము? తేఱిచూడ రాకుండ వేడిమినెనమించి కపిరూపమూనిన చండభానునిఁబోలె వెలసెఁగా యీకేతనవైభవము? కల్పాంతదీర్ఘనిర్ఘాతారావముపోలె వెలసెఁగా యీ ధనుష్టంకృతి? ధరాతలమున కేతెంచిన నానటన్మహానటునిఁబోలెఁ జూడ్కికి బ్రేఁగైతోఁచెఁగా యీపురుషుని విభ్రమము? అదిరియే వాసవుఁడిచ్చిన మకుటము? అయ్యదియే కపికేతనము? అయ్యదియే దేవదత్తము? అల్లదియే గాండీవము? వాఁడే సమరాఖిలవిరోధిశిరఃప్రహారకుఁడైన కదనమృత్యుంజయుండు. వైరిసేనామహాటవీధనంజయుండు ధనంజయుఁడు. ఈవీరవరునితోఁగారణము లేని కలహమేల?

దుర్యో—ద్రోణాచార్య! మనము వచ్చినపనియేమి యిప్పుడాడు మాటలేమి? పాండవులు గుఱుతింపఁగదా సుశర్మనయ్యెడకుఁబంపి మనమిందువచ్చుట? సమరమున కోహటించి మన మీవెకమాటలతోఁ గాలయాపనము సేయునేల? యుద్ధమునకు నిలిచెనా వాఁడర్జునుఁడగుఁగాక నేను వానికి దహనుఁడనయ్యెదను. అయ్యో! పిన్నవారు నవ్వుదురని యించుకైన గణింపక యీ ద్రోణాచార్యుఁడు నాయెదుటఁ దుచ్ఛవైరిం గొండఁజేసి ప్రశంసింపవచ్చునె? నాకు సిగ్గగద.

అశ్వ—దుర్యోధనా! నీవు శూరాగ్రేసరుఁడవు. నీవనిన్నుఁ బ్రశంసచేసికొనఁదగుదువు. ఈ ద్రోణాచార్యుఁడు కడుముదుకఁడు. నిన్నెఱిఁగినవాఁడు కాఁడు. కావున నిట్లాడెను. నీవో యసహాయుఁడవై భీమయుద్ధమునఁ బాండవుల జయించి వారిని నిల్వకుండఁ జేసినందున, వారడవులకుఁ బోయిరి. నీప్రేటునకుఁ దాళలేకయే భీముఁడేట్లుం బడిపోవ నుద్యోగించెను. విషాన్నము దినియైనఁ జావనుద్యమించెను. నీవు కరుణామతివై వారి రక్షించితివి. పాండవులు నీనామమునుగలయందును గలువరించెదరు. అతిభీతులై ప్రాణములనైనఁ బాయుదుమని యొకలక్కయిల్లు నిర్మించుకొని యందుల కగ్నిఁ బెట్టించుకొనిరి. నీవేకదా, దయామహిమంబున వారిఁ బ్రోచితివి. నీవు ఘోషయాత్రకుఁబోయినపు, డీయర్జునుఁడు చిత్రసేన గంధర్వునిచేఁబట్టువడి స్వర్గ్యాహికాళలు మానియుండెను. కృపాపరుఁడవై తప్పించితివి. నీ దాక్షిణ్యమును, నీనిర్లోభత్వమును నీ పరోపకారపరత్వమును నీ కరుణానియతియుఁ గలిదాఁజైన నుతింపజాలఁడు. నీకంటెఁ బ్రశంసనీయుఁడు నీమామ శకుని.

గీహరిద్దులు దేనిసాధింపఁజాలరు? మహాశక్తిసమేతులైన యీ పదునారుగోరత్నకులను నేఁడే ఘోర యుద్ధమున జయించినని కాయర్జునుఁ డొకలెక్కయా? వాఁడేమి గాండీవమున బాణములు వేయునా? మహాస్త్రములు వేయునా? దుగవచ్చిబారలు పాచికలతో వేయును.

కర్ణ—ద్రోణపుత్రా! రాజరాజు నీమాటలా నీ వాడేవలయు! రాజేంద్రా! యుద్ధమునకు వచ్చుచు నీవీబోపలనేల తోడ్తెచ్చితివి? భోజనాదుల వర్ణనము సలుపువారు గాక యుద్ధమాడువారే? ఆర్యులారా! బ్రాహ్మణోత్తములారా! మీకు నమస్కృతులు. మీరేమియు యుద్ధమాడవలదు. ధనువుపట్టవలదు. మమ్మెదుటనాడకుండినదే పదివేలు. సౌఖ్యముఁబోయి భుజింపుఁడు మమ్మాశీర్వదింపుఁడు.

అశ్వ—కానీనా! నిను నేఁడు క్రొత్తఁగాఁజూచెదమా? బాపలను మమ్మునేల తోడ్తెచ్చెనా? భీమాశనులఁబోలిన యర్జునుబాణపరంపరలు నీయుదరగాడి మృత్యువునకు నిన్నర్పించుచో నీకుఁ బ్రేతత్వప్రాప్తమై తిలోదకము లిప్పింప మేము గావలదో? మాకస్త్రనైపుణి యెక్కడిది? నీవైనఁ జిత్రసేనునొర్చి చెఱఁబడియున్న మమ్మును దుర్యోధనుని విడిపించితివి. మత్స్యయంత్రము నవలీలఁదెగవ్రేసితివి. క్రూరకర్మా! సిగ్గులేక శూరుఁడనని ప్రశంసించుకొందువా? ఆద్రౌపదిస్వయంవరకాలమున నీవు వచ్చియుండలేదే? పంచప్రాణము లుండెనె? చతుఃప్రాణములిదే యర్జునబాణావళి యాకర్షించెనే? అపుడైన నెఱుఁగవైతివా? నిన్నాశీర్వదింపవలయుఁగా? పిడుగులఁబోలిన యర్జునబాణములచేఁ జావక యుండుమా? ఇదే పూర్ణాశీర్వాదము.

కర్ణ—అశ్వత్థామా! నీవు బ్రాహ్మణుఁడవని యోచించుక యోర్చుకొనఁ దగియున్నది. అయినను పరిమితి మీఱిన నీచభాషణములనెల్ల నాక్రమాగుణ ముపేక్ష చేయునని నమ్మకము. ఆచిత్రసేనుఁడు శూరుఁడే? అందున గంధర్వుఁడు. వానినెవరు జయింపఁగలరు. అర్జునుఁడు మాత్రము జయించెనా? అతఁడు వాని సఖుఁడైనందున యుద్ధమాడిన శాస్త్రము చేసి మానెఁగాక. అందున నీవేమి పెద్ద చేసెదవు. ఇంక పాంచాలీస్వయంవరకాలమునందలి కలహమున నన్నొకసతికై యూరక వైరమేల పెంచవలయునని మానితిఁగాక సాధింపఁజాలకుంటినా? నన్నూరకయేల దూషించెదవు.

అశ్వ—ఓరీ! సూతపుత్రా! చిత్రసేను, డర్జునుని సఖుఁడుగా? వాని యుద్ధమాడినరీతి చూడనున్నను వినవో! ఏలప్రల్లదము లాడెదవు? ఒకసతికై యింతేలయని స్వయంవరకాలమున నర్జునుఁ బోనిచ్చితివిగా? ఆసతికియే కదా నీవంత దూరము పోయినది. దానికై కదా మత్స్యయంత్రముఁ దెగవ్రేయఁ జూచి రిత్తవడి హసింపఁబడినది. దానికైకదా, యర్జునునితో యుద్ధమాడి ప్రాణావశిష్టుఁడవైనది. ఏల యనృతమాడెదవు? నీ నోరుపులియును. నీ నాలుక పుచ్చిపోవును.

శా॥ ఓరీ సూత సుతాధమా తెలియలేవా పాపసంభాషణం ।
బేరంజించునొ యేటిజిహ్వ యది నో రేనోరు పాంచాలికై ।
పోరీయందఱు పార్థబాణతతినిష్పూల్ గాల్పఁగా గ్రమ్మఁఅకా ।
రారే తాళఁగలేక యీవలుక లానే కర్ణ యిట్లాడుదే ॥

కర్ణ శా॥ భూపా నాకిపుడానతియవలయు నీపుణ్యైతరుఁ దుర్మృషా ।
లాపు న్నీచుని గాలుపట్టి వడినేలంగొట్టెదఁ బిట్టుగా ।
వాపోవఁ (అశ్వత్థామతో) పలుగాకి బాపఁడవు దుర్వాదంబులిట్లాడెదే
ఈసపల్కుఁ గొకసారి యాడినను నీవెందుందు రాదుర్మతీ ॥

దుర్యోధనుఁడు—

ఉ॥ తాళుఁడు తాళుఁడయ్య యనుతాపముఁ బొందఁగఁ బాడియయ్యపై ।
నాలము సేయవచ్చు నభియాతిని జంపుటమాని క్రోధక ।
ల్లోలమనస్కు లౌచు మనలో మనమే జగడంబు సేయఁగా ।
బాలిశులంచు మమ్ముఁ గనువారలు చుల్కన సేయకుందురే ॥

ఇది మీకలహమునకుఁ గాలమా ? శాత్రవులఁ గెడపు నుత్సాహమున నేను నేనని వెడలు సంతోషమునకుఁ గాలము కాక. కర్ణా! ఓర్చుకొనుము. ద్రోణసుతా! ఊఱడిల్లుము.

కర్ణ—ఈ బాడబుల యుపాలంభోక్తుల విని సైరించుట దుస్తరము. అర్జునుఁడను పేరెత్తిన బెగడువడి వడఁకుచుఁ బ్రశంసింతురు. వాఁడొక్కఁడే వీరుఁడేకదా ? ఒకనికొకఁడే చాలును. నేనే చాలెదను. అర్జును జంపుకుతూహలముచే నాకు మెండుగనున్నది నేఁడు కాలము సమకూఱినది. వీఁడ్రంద ఱకు సెలవిమ్ము.

కృప—కర్ణా ! నీకేల కలిగె నింత బేలతనము ? ఎఱిఁగి యెఱిఁగి మొఱకుదనమేల ? స్వయంవరము నాఁటియర్జునుఁ డే యెఱుఁగుదువుగదా? ఇప్పుడాయర్జునుఁడు కాఁడు సుమా ! శివునితోఁ బోరాడి పాశుపతముఁ బడసినాఁడు. ఇంద్రుని మెప్పించి యర్ధాసనమున నుండినాఁడు. దివ్యకిరీటశంఖములఁ బొందినాఁడు. కాలకేయనివాతకవచుల నొక్కఁడే పోరివధించినాఁడు. నీవు శూరుఁడవే? మహారథికుఁడవే? వలయున్నసముద్రము నీఁదిరాఁగలవు? ఒప్పుకొందును. దావాగ్నిఁ బట్టఁగలవు. ఇయ్యకొందును. జగమునంతయు నెత్తుకొని పోఁగలవు సమ్మతింతును. మృత్యువుతోఁ బోరాడఁగలవు. ఇస్తును, కాని యర్జునుతో నొంటి పోరుమన్న నొడంబడను సుమా? అదిదుస్సాధ్యమైనను గాదసాధ్యము. వానితో నొంటిమారొక్కన ముక్కంటియైనఁ జాలఁడు? నీబంటుతనము కంటువడును. అదియేల. మన మెల్లరము కలసి యనిసేయుదము.

కర్ణ—కృపాచార్యా! కానిమ్ము. తినఁగల వాళ్లుతిని ధ్వంసము చేసితిరి. యుద్ధమన్నఁ జచ్చితిమందురు. మీసహాయమేమియు వలదు. శ్రాద్ధమే మీయుద్ధము ! హోమగుండమే మీరణరంగము ! సమిధలే మీశరాసనములు ! దర్భలే మీబాణములు ! ప్రాణాహుతులతోడనే కడుపు నిండింపుఁడన్న సిద్ధము. మీకేల యుద్ధము. శత్రువందవలెనఁ బొగడువారెంత పోరఁగలరు ?

అశ్వ—ఇది నీతప్పితము కాదయ్యా ! నీతిరిపెఁపుతిండి తప్పితము. పిడికెడుకూడుచల్లినఁ దిని బ్రదుకు శ్వానము మెట్టినవారిపైనను బోవును. అయినను దానికొక్క సుగుణము గలదు. తనపతికి మేలు గోరువారిఁ జెనకదు.

కర్ణ—రాజేంద్రా! నాకిప్పుడే యానతియ్యవలయు. ఈ యత్యల్పుని ఘోరపాపుని నాలుకఁ గోయుదును.

అశ్వ—ఓరీ! యర్జును బాణములఁ జచ్చు పుణ్యము లేదు కాఁబోలు. నాపాదరక్షచే నీ శిరమును గాకఘూకములకు విందొనర్చెద.

కర్ణ—మదాంధా ! చచ్చితివి.

అశ్వ—పలుగాకీ ! నీల్గితివి.

దుర్యో—విప్రవతంసములారా! నమస్కరించి వేఁడుకొందును. క్షమింపుఁడు. అంగరాజా! ఇది సమయము కాదు. మానుము.

భీష్మ—సుయోధనా! ధర్మభంగి ద్రోణాచార్యుఁడాడె. ప్రతిష్ఠాధిష్ఠితుండైన పుత్రుఁ బోలినస్వప్రియశిష్యుం బ్రశంసించుట నేరమా. ధీరగుణము కలవాఁడు వైరికైనను బ్రశంసింప దగినవాఁడు. ఈయశ్వత్థామ సమయోచితాలాపము లాడె. ఇంగితమెఱిఁగినవాఁడు గదా కృపాచార్యుఁడు. శాస్త్రార్థరాజనీతి యుక్తివచన భంగి నుగ్గడించెను పొగడదగినవాడు. ఎట్లును ఆచార్యులగువా త్యర్హులు. అట్టివారినే కారణము లేక దేశకాల విచారమింతైనఁ జింతింపక, వివేకమించుకైన గణింపక, నీచజాతియోగ్యపరుషభాషణముల నీకర్ణుఁడాడెను. సజ్జన దూషణమును నార్యగర్హణమును, నాత్మప్రశంసయు, ననునీదుష్టస్వభావంబులు వీనికి వెన్నతోడఁ బెట్టినవియైయుండఁ గయ్యమునకెపుడు కాలుద్రవ్వుచుండును. వీనిమాటలు పాటించిన వారికిఁ గీర్తిసుఖములు గలుగవు.

దుర్యో—మీరూరక వాఁడెక్కుడు వీఁడెక్కుడని వాదులాడెదరు. ఏయుద్ధముకు లేక మంచిమాటల పునర్ద్వాదశవర్షారణ్యవాసమునకుఁ బాండవులఁ బంప మార్గముండ మీవాగ్వాదమేల.

అశ్వ—సుయోధనా! నీవు మోహమునఁ గన్నుఁగానకున్నంతనే పదుమూఁడేఁడులు రాజ్యబాహిరులై గణింపరాని పాటులఁబడి దినమొక యేఁడుగాఁ గాంచుచున్న పాండవులు నీవలె నవివేకులగుదురా? సమయము నెఱుఁగక వారేల వెలువడియెదరు.

దుర్యో—పరుషభాషణము నీజన్మము. ఊరకుండుము. భీష్మాచార్యా! ఈకాల నిర్ణయము నీవొనర్పవలయు.

భీష్మ—నేనపుడే గణించియున్నాను. నిన్నసప్తమితోడనే వారియజ్ఞాతవత్సరము కడ తేఱినది. అకటా! ధర్మదేవత యాకృతిఁగాంచి నిలిచినట్లు లీధరాతలమున వెలుఁగొందుధర్మనందను పోష్యమునయున్న వారు సమయభంగమొనర్తురే! సుయోధనా! వారితోమనమేల యింక సంధి కార్యము నడుపరాదు.

దుర్యో—ఆమాట లిపుడుండనీ. మనకార్యము చూచికొందము, పోవుదము.

ద్రోణ—ఆహా! ఏమి యీ గాండీవకోదండపాండిత్యము. నా పాదములయందుఁ బడి నమస్కారణ సూచకములగు రెండమ్ములను చెవులు సోఁకియుసోకనిభంగిఁ జిరవియోగ కారణకుశలప్రశ్న సూచకబాణద్వయమును వేసియున్నాఁడు

కృపా—నాకునట్లె.

అశ్వ—నాకునట్లె.

భీష్మ—నాకునట్లె.

[illegible] III అంకము (అందఱు నిష్క్రమింతురు.)

పునః ప్రవేశము-ఉత్తరుఁడు-(సారథి)-అర్జునుఁడు.

అర్జు—ఇట్టిట్టి కేలకేనముల పాఱిట్టిట్టివారని నేను చెప్పిన గుఱుతులన్నియు జ్ఞాపకమునన్నవియా?

ఉత్త—ఉన్నవి. విజయా! నాకు భయము వదలలేదు. నీవైన నసహాయుఁడవై యెట్లు సంగరము చేయుదువు?

అర్జు—భయపడకుము. చూచితివా! రాజరాజు దూరమున జరుగుచున్నాఁడు. వాని వదలరాదు. ఇక్కడివారితో మనకేమి ప్రయోజనము. అక్కడికే పోనిమ్ము.

[వెనుక యవనిక నెత్తిన దుర్యోధనుఁడు కనుపించును.]

అర్జు—సుయోధనా! నీవేలయుద్ధమునకు వచ్చితివి? వచ్చినవాఁడ విడ్చిపోయెదవు? ఓహో! పశువులఁ దోలుకొనిపోయెదవా. అందుకైనను దగవా? ఇది యుద్ధభూమి సుమా?

దుర్యో—ఏలయింతమాటలాడెదవు. సమరభూమిని నీవచూచినావో? చక్కఁగ యుద్ధమునకు నిలువుము. నినుఁజించి చెండాడెద.

అర్జు—యుద్ధమునకు నిల్చెదఁగాక కొన్నిమాటల వినుము. దానిపై నీవు యుద్ధముచేయుదువన్న ప్రీపాప్తి దప్పిఁపఁజాల.

సీ॥ నానాఁటనంత కంతకుఁ బెల్లుపెఱిగిన
క్రోధానుభూత విరోధిగరిమ।
నీలాఁబరుని శిష్యపాళి నెల్లనుమేటి
వీవన్నయతుల సభావనంబు।
మోహనాంగిని సభద్రోహంబనకడీలు
పడ పుట్టమొలుచుకట్టేఁడితనంబు।
అరఖీదురపాణి యానందమున
ఘోషయాత్ర కేతెంచినయధికగర్వ॥

తే॥ గీ॥ మారఱుసమాప్తిగనుటకేఁ దారసిలితి।
సమయమిట్టిది గలుఁగు టసాధ్యమెందు।
కలఁగిపారక భూపాల నిలిచితేనిఁ।
బూనియివియెల్లఁ దీర్తునీయాన సుమ్ము॥

ఇది కదనరంగముగాక పాచికలాటకాదు. స్వభుజాబలము నమ్మియుండఁజనుఁగాక శకుని కైతవోపాయము పనికిరాదు. మర్మములఁ జీల్చెడు నళిని బాణములు కాక సొమ్ములఁదిచ్చెడు దగదచ్చిబారలు కావు. ఇందవైరి వర్మభేదనం బొనర్ప వచ్చుఁగాక యబలకట్టిన పుట్టమొలుచుటకాదు. ప్రహతగజతురఁగ పదాతిజననిగ్గళదస్రవారి పూరంబున మునిఁగి తేలుటగాక నమ్మినబంధువు నట్టేటఁ ద్రోయుటకాదు. బాణాములఁ బరవాహినిఁ గాల్చుటఁగాక లక్కయిల్లు మండఁజేయుటకాదు. కంకగృధ్రాదులకుఁ బ్రతివీరుల మాంసకబళముల విందుసేయుటకాక తోఁబుట్టువులకు విషాన్నమిడుటకాదు.

దుర్యో—"శేషంకోపేనపూరయేత్" అనులోకోక్తి నెఱుఁగని వాడను గాను. ఇవి యన్నియుఁ జేతకాని పందయొప్పటలుకాక వేఱుగనా? ఊరక యుద్ధమాడుము.

అర్జు—అయిన నాయితమగుము.

ప్రవేశము (త్వరితగమనమున, భీష్మ-ద్రోణ
కృప-కర్ణ-అశ్వ-(పదాతులు)

అర్జు—ద్రోహులారా! ఈమోహనాస్త్రమును దాళుఁడు. (వేయును.)

అందఱు— (మూర్ఛిల్లుదురు.)

(ప్రవేశము - అభిమన్యుఁడు.)

అర్జు—కుమారా! పట్టణమున నేమాయెను?

అభి—అందఱి సైనికులనెల్ల నుక్కడఁగించి వచ్చితి.

అర్జు—ఉత్తరా! నీచెలియలి బొమ్మపాత్రికలు కైకొనుము.

ఉత్తరు—(పోయి యందఱి యాభరణములు బట్టలు గైకొనును.)

అర్జు—ఆవైపుననున్న భీష్మునొద్దను మాత్రము పోకుము. అతనికి యస్త్రబాధ లేదు.

ఉత్తరు—అయ్యో! మిగిలినవారు నల్లేమేలుకొన్న నెట్లు?

అర్జు—శంకింపకుము.

ఉత్తరు—వీరినందఱి నిపుడే నాయస్త్రమున సంహరింతునా?

అర్జు—వలదు.

ఉత్తరు—అర్జునా! ఈదుర్యోధన కర్ణదుశ్శాసనులే కదా యిమ్మంత చేసినది. (వారి ముకుటకిరీటములకు ప్రదానంగట్టును.)

అర్జును—ఇంకరమ్ము.

ఉత్తరు—(వచ్చి) అభిమన్యుకుమారా! ఈయాభరణముల నీవు గైకొనుము.

అభి—(తీసికొనును.)

అర్జు—ఇంకఁబోవుదము. ఉత్తరా! నీవు ముందుపొమ్ము. నాసంగతి నేమియు జెప్పకుము.

(నిష్క్రమింతురు.)

[illegible]

[illegible]

శ్రీ

బృహన్నల నాటకము.

పఞ్చమాఙ్కము-ద్వితీయరంగము.

ఉత్తర నగరు.

ప్రవేశము: ఉత్తరుఁడు - ఉత్తర.

ఉత్తరు—చెలియలా! ఇదిగో నీవుకోరినబొమ్మపాత్రిక లంబరములు.

ఉత్తర—అన్నా! అయ్య సభలో నెవ్వఁడో మహాపురుషుఁడు, సహాయము సంగినందున, జయముచేకూరెనని చెప్పితివఁట? ఆమహాపురుషుఁ డెవఁడు?

ఉత్తరు—(నవ్వి) నీకెందుకులెమ్ము.

ఉత్తర—అయినను, నీవేమింత జేసితివా?

ఉత్తరు—(నవ్వును.)

ఉత్తర—ఆహా! ఒక్కఁడవే కౌరవసేన నెట్లు చక్కాడితివి? నీయట్టిసోదరుఁ డుండుట పుణ్యమే కదా!

ఉత్తరు—నన్నేలయింత ప్రశంసించెదవు? ఆకౌరవసేన యెంత? ఆమాటలేల. నాకాయాసముగనున్నది.

ఉత్తర—అదియుండనీ? బృహన్నలయెక్కడ?

ఉత్తరు—నేను ముందువచ్చితిని. బృహన్నల రాత్రికివచ్చును.

(ప్రక్క-నిష్క్రమించును.)

(ప్రవేశము - అభిమన్యుఁడు రాజవేషమున.)

ఉత్తర—బ్రాహ్మణోత్తమా! అదేల నేఁడీరాజవేషము పూనియున్నావు!

అభి—బాలామణీ! ఈభూషణములఁ గైకొనుము.

ఉత్తర—వజ్రవైడూర్యాదులతో నమూల్యమును గానున్నవే. ఈపటమెక్కడిది.

అభి—దీనిలోనున్న వారిఁ గుఱుతింపగలవా ?

ఉత్తర—(చూచి) ఏమిది? కంకభట్టయు వలలుఁడు రాజవేషములనున్నారు. ఇతఁడె వఁడు ? బృహన్నలతోఁడపొట్టువా ? ఇందెఱరో యిరువురు మనోహరాకారు లున్నారు. ఇక్కడ సైరంధ్రియున్నది. ప్రక్కన నింకెవ్వరో మోహనాంగ యున్నది. దీనిప్రక్కన నెవ్వరు సుందరుఁడు-(అభిమన్యునిఁజూచి) ఆహా ! నీవే యున్నావు. వీరెవరు? సైరంధ్రిప్రక్కనున్న యామె యెవరు?

అభి—ఈయమ యతని భార్య.

ఉత్తర—బృహన్నలతోఁడఁబుట్టినవాని భార్యయా ?

అభి—అతఁడు బృహన్నల తోఁడఁబుట్టినవాఁడుకాడు. బృహన్నలయే—అతఁడే యర్జునుఁడు.

ఉత్తర—ఏమియాశ్చర్యము ? వీరెవరు ?

అభి—నకుల సహదేవులు.

ఉత్తర—ధర్మభీములేరీ ?

అభి—వీరే.

ఉత్తర—కంక వలలులా ? వినోదమా ?

అభి—యువతీ! నేను హాస్యమాడుదునా ? పాండవులఁదఱిట్టి ప్రచ్ఛన్నరూపమున మీ వీటనే యుండినారు,

ఉత్తర—ద్రౌపది ?

అభి—సైరంధ్రి.

ఉత్తర—ఏమిసుదినము ! వీరినెవరు వ్రాసిరి ?

అభి—నేనే.

ఉత్తర—ఈమెయర్జునుని భార్య యంటివిశా ? సుభద్రయా ?

అభి—అవును.

ఉత్తర—ఆమెప్రక్కన నిన్నేల వ్రాసికొనియున్నావు ?

అభి—తల్లియొద్దఁ గొడుకుండరాదో ?

ఉత్తర—సుభద్ర యంటివే నీతల్లి యెట్లాయెను ?

అభి—అభిమన్యునికి సుభద్రతల్లి కాదో ?

ఉత్తర—(సిగ్గునలేచి పోవును.)

అభి—(చెయిపట్టుకొని)

(అనుబంధము 45.)

అభి—సతి ! నాపేరుఁ జెప్పినంతనే నీకుసిగ్గేల ?

ఉత్తర—నన్ను విడువుము పెద్దలున్నారు.

క॥ నేను పరాధీనను నా !
దానను గాదున్నవారు తలితండ్రులు లేఁకరే !
మానవనాథకుమారక !
నాసేరము లెల్ల మన్ననము సేయఁగదే ॥

ఉత్తర—(ఊరకుండును)

అభి— (నిష్క్రమి.)

ఉత్తరుఁడు— (ముందఱికివచ్చి.)

(అనుబంధము 46.)

భళిరే! మాతండ్రికింక నెఱవే తెలుసు. అర్జునితోడిసంభోగము — కాదుసంబంధము తోడకలిగె. ఇపుడేపోయి కొలువుదునియుదిమునకుం బిలిచెదను.

బృహన్నల నాటకము.

షష్ఠాంకము-తృతీయరంగము.

విరాటమందిరము-ప్రవేశము-కంక, వలల అర్జున దామగ్రంధి-తంత్రీపాల.

వలల—అర్జునా! చూచితివా యీధర్మరాజుఁడు తన్నేమి చేసియున్నాఁడు. బృహన్నల సారథ్యమున నుత్తరునకు జయముగలిగెనని యన్నమాత్రముననే యాడుచున్న పాచికలఁగొని మోమునవేసెఁగా ఈవిరాటుఁడు! యిట్టిదురాత్ముని నూరకమానవచ్చునే?

కం॥ జంభారి కాచనేసియు ।
శంభుఁడె రక్షించెనేని చంపెదఁగనుమా ।
శుంభద్గర్వాయుత సం ।
రంభంబింపార మత్స్యరాజాధమునిన్ ॥

నకుల—నా బాణమున నిపుడే చూర్ణము చేసెదను.

ధర్మ—అనుజులారా! ఊఱడిల్లుఁడు. ఈ ధర్మాత్ముని సదనమున నిశ్శంకముగ మనమీయజ్ఞాతవిధి గెలిపేర్చితిమి. వీసమెత్తుమాట మిగిలిరానివ్వకుండ నత్యంతానుగ్రహమునం గాపాడినాఁడు. అట్టివానిపై మనము వ్రేలెత్తుట నిందు కృతఘ్నత.

కం॥ పరూపంబున మనకప ।
కారముగావించినాఁడు కారణమేమీ ।
భూరమణునొవ్వనాడను ।
దారగుణాధారులార తలఁపఁగవలదే ॥

తొలుత సుశర్మ నోడించి వచ్చినందుపై నతని మానసమున సంతోషమునిండారినది. సమరభీరుఁడైన తనయుత్తరుఁడు భండన ప్రచండుడై కౌరవులనెల్ల జయించి వచ్చినాఁడన్నఁ జెప్పగూడని యానందమునఁ బొంగి మేనుమఱచినాఁడు. మేనెఱుఁగమిఁ జేసినది నేరమగునా? అతని నేలననవలె. మనోదార్ఢ్యముగల నేనే అర్జునా! నీవు కౌరవులగెలిచితివన్న, నుబ్బుచే నొడలెఱుఁగక, రాజునకు మాటాడి నిన్నుఁ బ్రశంసించితినే. అతఁడవశ్యము క్షంతవ్యుఁడు.

భీమ—నీమాటల నాకూఱట గలుగదు. ప్రతీకారము యోచింపనేవలయు.

అర్జు—మనమందఱము నిజవేషముల విరటుని కెఱిఁగించుకొందము.

ధర్మ—అప్పుడతఁడు క్షమాపణముఁ జెప్పికొనకున్న వలసినభంగిఁ జేయుదము.

[ప్రవేశము - అభిమన్యుఁడు.]

అభి—(స్వగతము) ఆహా! యిక్కడ చేరియున్నారా? (ప్రకాశము) పిన్న పెద్ద తండ్రులారా! మన్నింపుఁడు. (నమస్కరించును.)

అందఱు—(ఆలింగనముఁ జేసికొందురు.)

ధర్మ—అభిమన్యుకుమారా! మాదుఃఖము నేమనిచెప్పుదుము. పేరులఁబోఁగొట్టుకొని హీనసేవకు నిలిచినదిగాక ప్రాణబంధువులఁజూచినను మాటలాడింప కుండునట్లు చేసినది.

అభి—తండ్రులారా? మీకునాకుఁజెప్పవలయునా! మీకిట్టి దుఃఖస్థితివచ్చినందుకై ఎంతయో దుఃఖించితిని. ఆహా! మీరెంతపరిభవము నొందితిరి.

అర్జు—కుమారా! ఊఱడిల్లుము. (ఏమువున్న కాలమునందంతయు నింతదుఃఖము గలుగదయ్యె. ముందున్నది, దానినెట్లు మీఱవలయునని యోచననిండియుండె ఇపుడంతయుఁ గడచనిన పిదపఁగదా చెప్పరానిదుఃఖ మావటిల్లుచున్నది.)

ధర్మ—చింతించి ప్రయోజనమేమి? ఊఱడిల్లుఁడు.

(యవనిక దిగఁజారును.)

శ్రీ

బృహన్నల నాటకము.

పఞ్చమాఙ్కము-తురీయరంగము.

ప్రవేశము - ధర్మ - భీమ - నకుల - సహదేవ
అభిమన్యు (సింహాసనమున)
ప్రవేశము విరాట - ఉత్తరులు

విరాట—(వారినిజూచి) కంకా ! ఇదేమి దుష్కృతి ? సింహాసనము నారోహించి యున్నావు?

అర్జు— (అనుబంధము 47)

రాజేంద్రా ! ఈ మహాత్ముని కీకంకనామము చిరంతనము కాదు. ఇతండు కురువంశాబ్ధిసోముడు, సత్యవ్రతైక భూషణుఁడు, జగద్విదిత ధవళ యశోవిలాసుఁడు, పాండురాజాంగనాదిమకుమారుఁడు, రాజసూయమహాధ్వరసోమయాజి, ధర్మనందనుఁడు, యుధిష్ఠిరుఁడునుమా. అజ్ఞాతవిధినిర్వహింప నీయొద్దఁ గంకసన్యాసియై వర్తించె.

విరాటు—ఏమిమాట. ఇతఁడు ధర్మజుఁడైన భీమార్జుననకులసహదేవులు, ద్రౌపదియు నేరీ ?

అర్జు—బకహిడింబజటాసురప్రాణహరణుఁడు, కిమ్మీరనిషూదనుఁడు, పరాభేద్యోద్దండగదాయుధుఁడు, మహాబలశాలియు, ఇతఁడేసుమా నీయొద్ద వలలాభిధానమున వంటలవాఁడై పులి సింగములతోఁ జెట్టల గమితోఁ బోరాడుచుండినవాఁడు. ఇందుఁగనుమా మహానీయుల. తపనాధతేజఃభ్రాజిష్ణుల మాద్రీనకుమారుల కుంతియెంతయుఁ గూర్మి చేయువారలు. సుశర్మతోడి యుద్ధమున నీకుఁగీర్తి దెచ్చిన యుదారుల మహాబలసారుల నీయొద్ద దామగ్రంధి తంత్రీపాలురనుపేరుల హయగోరక్షకులై యున్నవీరుల. రాజేంద్రా ! సుదేష్ణాంతఃపురమున మాలినియను సైరంధ్రియై నెలకొనియుండి తనపై దుర్మోహము గలిగి పరిభవించిన కీచకునకు వానియనుజులకును మృత్యుదేవతపోలె విలసిల్లి వారినందఱిని నీబకారిచే గూఢవృత్తిఁ జంపించిన యాతరుణియే ద్రౌపది.

భీముఁడు—మహేంద్రు నర్ధాసనమున వెలసియుండినవాఁడు, అప్సరోవధూమణియగు నూర్వశితానే మోహించి పైఁబడినను వలదనిన జితేంద్రియుఁడు, ఈశ్వరునితోఁ బోరాడినను వెనువడఁడను దివ్యాస్త్రవేది, చండగాండీవ కోదండ పాండిత్యవిలాసుఁడు. మఱి నిన్నఁ గౌరవానీకమంతయుఁ దానొక్కఁడ చక్కాడిన వీరశేఖరుఁడు. శాపమునఁ బేడితనమున బృహన్నల నామమున నిన్నాశ్రయించియుండిన సముదారతర్జునుండగు నర్జునుఁడితఁడేసుమా.

ఉత్తరు—నిన్న నీమహాత్ముఁడు తనపేరు చెప్పవలదన్న మానితిని. నాకు జయమొసంగిన మహానుభావుఁడితఁడే. ఇందుచూడుము. తండ్రినిమించిన కుమారుఁడు. ఎందును గొఱవడని రణభీషణుఁడు. భోగజితశతమన్యుఁడు. సుగుణమాన్యుఁడు. ప్రత్యక్షనిహన్యమానజన్యుఁడు. అభిమన్యుఁడు.

విరాట—అహా ! ఏమినాపుణ్యము. ఈదినమే సుదినము. అహా ! కంకభట్టా—కాదు ధర్మతనయా ! నీకెంతయు నపరాధము గావించినాఁడ. స్త్రీయబలప్రార్థిను యిట్లుండఁగాఁ బెట్టనికోటలవలె విలసిల్లుతమ్ములచేఁ బరిరక్షితుఁడవగునీ కాకాలరుద్రుఁడైనఁ జిన్నిజేయుచేయ నేరఁడుగదా ? అట్టిచో నేను నీమోమున రక్తధార తొలంకునట్లు చేసితినే. నన్నుఁబరిపాలింపుము. (నమస్కరించును)

ధర్మ—విరాటరాజా! నీవే మొదర్చినాఁడవని యింతప్రార్థింపవలెను ? నీగర్భవాసమున నీ వత్సరమంతయు నుండి పాలింపఁబడితిమి. వాదమునఁ గలిగిన కోపమున నీవు శిక్షించుట నేరమా ? రాజవగు నీయెదుట మాఱాడినందున సేవకధర్మమునకు వెలితియయ్యె. నాకాశిక్ష తగినదే. అదియుగాక, జూదమువలన నంతరాజ్యము నోడి శ్రమకు నోర్వనిపిన్నతమ్ములను, నెండకన్నెఱుఁగని యిల్లాలిని నాతోఁ గూడ నింత వందురింపఁజేసి, యట్టిదుస్థితి నుండియు, మరల, మరలఁ జూదమాడు నభిలాషగలనన్ను నంతగాదిక నెంతశిక్షించినను గొఱంతయే. నీవు నాకొదవనిట్లు స్వాతంత్ర్యముఁ జూపుట నీ ప్రేమను వెల్లడి చేయుఁగా.

కం॥ ఏపారమున్ముఁ జేకొని ।
భూవా యీవత్సరంబు భూరికరుణచేఁ ।
గాపాడితి నిన్ననఁగాఁ ।
బాపంబగుఁగాదె ధరణిపాలకచంద్రా ॥

విరాట—నాయపరాధభారమున నాకేదియుఁదోఁపదు. అభయమియ్యవలయు. (నమస్కరించును.)

ధర్మ—రాజేంద్రా ! త్రికరణశుద్ధిగా నాకుఁ గనఁబడదు. ఏకార్యమైనఁ జేయుదును. నీవేమిచేయు మన్నఁ జేయుదు.

విరాట — ఏమి చేయుమన్నఁ జేయుదునని వచనమిచ్చినందున సాహసించెద. ఈ యభిమన్యునకు నాకూఁతు — నుత్తరఁ బాణిగ్రహణ మొనరింప నొడంబడి —

ఉత్తర — చక్కెరచిల్లి పాలలోఁ జిందినట్లాయెను.

ధర్మ — ఉత్తరా ! అదియేమి ?

ఉత్తర — అభిమన్యుని మోముఁ జూడుఁడు.

అభి — (లజ్జించును.)

విరాటు — వీరిరువురికి నప్పుడే మోహమంకురించియున్నదా ?

ఉత్తర — అంకురించియున్నదాని అంకురించి, పెఱిగి, చెట్టై, శాఖలతో నిండి విజృంభించుచున్నయది.

భీమ — అట్లైన మిగుల మేలాయె.

ఉత్తర — అవ్వృక్షము పదినెలలో ఫలవంత మగుటకు నే నుత్తరవాదిని.

ధర్మ — అభిమన్యూ !

అభి — (లేచిపోవును.)

ధర్మ — విరాటరాజా ! ఇంక సంశయమేల ? నీ బాంధవ్యము గలుగుట నా పుణ్యముగదా.

విరాట — సేవకా ! మాయుత్తరను బిలుచుకొనిరమ్ము.

[ప్ర॥ ఉత్తర.]

ఉత్తర అభిమన్యులకు కల్యాణము జరుపుదురు.

మంగళము పాడుదురు.

(అనుబంధము 48.)

యవనిక దిగజారును.

బృహన్నల నాటకము సంపూర్ణము.

నాలుగవరంగము సమాప్తము —

శ్రీ

బృహన్నల నాటకము.

ఉత్తరరంగము.

[ఒకానొక నటుఁడు ప్రవేశించి]

ద్విపద — శ్రీరాజితము బుధ చింతిత దాయ
కారూఢి వెలయుబృహన్నలచరిత
మాలకించితిరేమ మహాజనులార
చాలనీపాండవ చరితంబుగనుఁడు.

అలఘుగుణాధారులై యుండితమకు
నలనందననందను డనుఁగుగానుండి
యొకనాటిజూదాన నుజ్వలబహుళ
సకలసంపదలను జయ్యనఁబాసి.

పదియునురెండేండ్లు వనమునఁ బసిరి
అదిగాక యొకవర్ష మజ్ఞాతభంగి
విరటునిప్రోలస్వవేషముల్ మాని
గురునీచవృత్తులఁ గొల్వుండిరకట.

యూలాగునగఁ జెంది రేమనవలయుఁ
గాలంబు దరియింపఁ గారాదు నుండి
వారేల కౌరవ్య వరులనుగనుఁడు
మారిచందముఁ జూడఁ బరమాద్భుతంబు.

పరశురాముని బాహుబలమహోద్దాము
తిరుగంగఁ దోలిన ధీరుఁడొకండు
అరుదుగా నస్త్ర విద్యలకు మగండు
గురుతేజుఁడగు ధనుర్ధరుఁ డొక్కరుండు.

అతనికంటెను శూరుఁ డతిరథశ్రేష్ఠుఁ
డతులవిక్రముఁడు కృపాచార్యుఁ డొకఁడు
నిటలాక్షునంశజ న్మించినయట్టి
పటుబలుండాహవ భర్గుఁ డొకఁడు.

తేజంబునను దిక్కు. దిక్కులనెల్ల
రాజరాజను పేరఁ బ్రబలెనొకండు
ఆతిమించియర్జును ననిఁగ్రూలనైతు
వెఱపేదియును మేటి విలుకాఁ డొకండు.

పోటునయమునైనఁ బోరిపుచ్చఁగడఁగు
పోటరివిలుకాండ్రు పోరిఁ బెక్కువేలు
అంతటివారొక్క యర్జును నోర్వ
నెంతయుఁ జాలక యిట్టుక్రిందఁబడిరి.

యీలాగయిననిక నేమనవలయుఁ
గాలంబుదరియింపఁ గారాదుసుడి
ఈకీచకునిగంటి రేజనులార
పాకారికైనను బ్రతియగువాఁడు.

ఘనబాహుబలధుర్య కంజాప్తశౌర్య
జనదద్రిధైర్య కీచక వర్యయంచు
భూజనంబులు సర్వభూములఁ బొగడ
రాజన్యులరులని రంతరమివ్వ.

దారుణంబుగ వసుంధర నేలినాఁడు
వీరశేఖరుఁడంచుఁ బేరొందినాఁడు

భీముఁడొక్కఁడు దక్కఁ బృథివి వేఱొక్క
భూమీశుఁ డసితోఁ బోరాడఁగలఁడె

పరసతిమణిభంగ పఱచినపాప
భరమున మతిఁదూలి వరశక్తిసోలి
ప్రాభవగతిమాలి పడియెఁగా కున్న
నాభీముఁడైన నే మతనికి నెమరె.

దుర్మార్గవృత్తి బల్దుర్మోహమెత్తి
ధర్మనందనురాణి దలిరాకుబోణి
నలఘువిలాసహేమాయతనాస
నళికుంతలాళిన త్యధికపాంచాలి.

నాబుబాధచేసినీ హీనకీచకుఁడు
కటకటాతలపోయఁ గారాదుగాదె
తుదకుఁ దానేమి సంతోషంబుఁ జెందె
తుదలేనిదుర్బుద్ధితోఁ దానెక్రమందె.

ఈబహుబలధుర్యుఁ డీయస్త్రవీర్యుఁ
డీబలాహకధైర్యుఁ డేమాయెనకట
యీకీచకునిభంగి యేయిట్టులుండ
లోకులనోరులనాలోచింపవలెనె.

అపకీర్తియొకటి పాయనిపాపమొకటి
యుపతాపమొక్కటి యురుదుఃఖమొకటి
పరిభవమొకటి ప్రాభవహానియొకటి
చిరభీతియొకటి హెచ్చినవైరమొకటి.

ధనహాని యొక్కటి తనహానియొకటి
ఘనభయంకరనరకంబెయుందొకటి
అతికామమున రావణాసురుఁడీలె
క్షితినిందఁదలపోయఁ గీచకుఁడీట్లె

కావునధరపరకాంతలమీఁది
భావమెన్నఁడుగాని వలవదు సుండి
ఈకీచకాధము వీక్షించుకంటెఁ
బాకాసుతుని ఇంత పరికింపవలదె.

మాయూరేయింతటి మహిమంబుభూమి
నేయెడనైనఁ బ్రతీక్షించినామె
ప్రజ్ఞావిశేషులై భాసిల్లువారు
యజ్ఞయాగాదుల నడరించికాక

యేఁ కాంతమైసిరి వీక్షింపలేరో
భూకాంతులై యుద్ధ భూములఁ జేరి
భీతిల్లకనిచేసి పృథ్విపైనిల్ల
కేతన్విసంభోగ మెఱుఁగంగలేరో.

అమరనిరాహారులై తపశ్చర్య
లమితాబ్దములుచేసి యఖిలవృత్తముల
నిత్యసంగముల మానినవారినైన
భృత్యోహమనఁ జేసి వెలయంగఁ జాలు.

నేవారికడగంటి నెసఁగువాల్చూపు
దీనుఁడై వేఱొక్క దిక్కు లేదంచు
నడలెదనంచుదా సోహమ్మటంచు
నెసఁబాయనంచు నీవేడిక్కటంచు.

నాపురూరవసుఁడ హార్యధైర్యంబు
పపంకజానన కిలదాసుఁడయ్యె
నామానినీమణి యామోహనాంగి
యాముద్దులాడియా యలరుపూఁబోఁడి.

ఆయుర్వశీసతి యనదయైతన్నుఁ
బాయకొండినముద్దు పలుకులుదనర

సకరింకుఖమువ్వఁ జనుదెంచిదేవ
కృశమధ్యవరునిపైఁ గేవలమోహ.

మతివేలమైనిండ నకటకానంత
బతిమాలిననుబల వంతపెట్టినను
నోజికాదనిక్రోసి నోప్పకపోయె
నిజితేంద్రియతయెం దేనియుఁగలదె.

ఆదియేమియుగని యాలాకాదువాని
గదురనివేయాలు ఘనసురవేశ్య
అట్టియింతినిఁదన యయ్యుచేపట్టి
నట్టెయింతియటంచు నటుపారఁదోలె.

చూచితిరేయింత సొబగుఘటించె
కీచకునికిఁగీడె కినిభేదమరయు
బలుకీచకునిబుద్ధి బ్రజలకుఁగలుగ
నిలనుబతివ్రత లెందుండువారో.

పోలనీయర్జును బుద్ధిగల్గంగ
నిలోకమునవేశ్య లెందుండువారో.

అనుబంధము.

ఈ నాటకమున నక్కడక్కడ ననుబంధమను సంఖ్యలు సూచింపఁబడియున్నవి. ఆసంఖ్యలు వేసిన చోటనుండిన పాటలీక్రింద నుదహరింపఁబడియున్నవి.

1. రాగము-కమాజు. తాళము-రూపకము.

ఇంద్ర—సంతస-మాయెను-కమనీ-యమణీ-రమణీ ॥ ॥పల్లవి॥
నీదగు నాట్యము-మోదము నించెను ।
గాఁదిలి మెచ్చఁగఁ-గలనా-లలనా-యెలనాగ ॥ ॥౧॥
అలవడు మాధురి-కలగానమునను ।
బాలుపు మీఱెను-సొలపుల్-పలుకుల్-గులుకులే ॥

2. రాగము-పీలు. ఆదితాళము.

ఊర్వ—భోగముతో-రతిఁ గోరుదాన ॥ ॥౨॥
నీవిలాసము-నిండెను మది నీ
పాదములాన పల్కు-దాన. ॥౧॥
వాఁడిశరమ్ముల నంచన సేయుచు ॥
స్వాంతము బ్రతుకఁగా-నీఁడుమారుఁడు. ॥౨॥

3. రాగము-నాదనామ. ఆదితాళము.

అర్జు—తెగునే యింగితినాద నీమతి రాగనుసికు ॥ ॥పల్లవి॥
ఈపరిపాటిగ-నెట్టులఁ బలికితి-
తాపముగలిగెడు నాహా-తల్లిరో-పాపమనవే ॥ ॥౧॥
చింత సేయ నేను-వింతేటిమాటలు-
నెంతంగఁ బలికితి వాహా-తల్లిరో-సంతోషము మీఱె. ॥౨॥

4. రాగము-కేదార. రూపకతాళము.

ఊర్వ—కనుఁగొనుమా రమణా-కాముబారికోర్వఁజాల ॥పల్లవి॥

అనుబంధము.

అర్జు—పలుకకు పూజనసీ-పాప వేగమాపఁజాల. ॥పల్లవి॥
ఊర్వ—ధరణినాథ వేఁడుదాన - సురతసౌఖ్యము - వరుసమాకు లేదు
కరుణజూపి కావుమింక. ॥౧॥ ॥కను॥
అర్జు—అమరనాథుఁ గూడి-యిట్టులాడఁజెల్లునే
కొమరుడైన నన్ను నిట్టు-లమమ్మ పేమఁ జూడనౌనె ॥ప॥ ॥౨॥
ఊర్వ—నీ-కే-లా-నా-థ ॥కను॥ ॥౩॥
అర్జు—మే-లా-యె-మా-త. ॥పలు॥ ॥౪॥
ఊర్వ—అమరీమణి వే-డఁగదో-లెద వే-తగునే-పలుకకు ॥కను॥ ॥౫॥
అర్జు—జననిం-దలుబొం-దగ నా-కగునె-తుదకా-నరకము ॥పలు॥ ॥౬॥
ఊర్వ—ఈమాటలా నీకే-పాపముగలుగదుగా-యోపగ-పలుకులు॥
కలికెదు ॥కను॥ ॥౭॥

అర్జు—మాతా యీమాటేలా-పాటిగానదగునె-
యేటికి నుడువులు నుడివెదు ॥పలుక॥ ॥౮॥

ఊర్వ—ఊరకపలికెదవు-యోరువమరుననునె - సారసదళనయనా-
సరసము విరసము సలుపకు ॥కను॥ ॥౯॥

అర్జు—సారెకు పలికితినె-కోరకుమది జననీ-
కూరిమితగదననే-గురుతర దురితము-నరకమౌను ॥పలు॥ ॥౧౦॥

ఊర్వ—తమకమువగ నిత్తైనకా-సమరపమది రాదయె
సుమశరునకు నేదాళ-కమలగననువాడే నే
రమణుడయిన దనువిడువకు ॥కను॥ ॥౧౧॥

5. రాగము-కానడ. అటతాళము.

అర్జు—ఇఁక వినఁగఁజాల-నీగాథ
ననుగనలఁజేసె-నీవేఁక ॥పల్లవి॥

అనుబంధము.

గోసిలకేదినా-యాసతుఁజెందఁగ
జేసితి నెంపపరాధ ॥ము॥ ॥౧॥
తల్లి విసివై-తనయునిఁగోరుదె
రొల్లను నీదగుబోధ ॥ ॥౨॥

6. రాగము-ధన్యాసి. ఆదితాళము.

ఊర్వ—మరు బారికి-తాళఁజాలఁ కాంతా
గురువైరము-చూపఁదగునె యింతా ॥ ॥పల్లవి॥
దేవర మణివేష-ఁబోవఁ దోలఁగనీవు.
భావమునకు ధర్మమా ॥ ॥౧॥
ప్రాణనాథునమది-లోననమ్మితినిన్ను
దీనను నన్నుఁగావవె. ॥౨॥

7. రాగము-కేదారగౌళ. తాళము రూపకము.

అర్జు—అయోఘోరశరశోష
ప్రయోగమున కౌర్వజాల ॥పల్లవి॥
వికలితమై చాపశర-ప్రకరంబుల మానజేయు
సకటకటా యెట్లునపుంసకభావము నోర్చువాఁడను ॥ ॥౧॥
ఎటునామ హితాంగ బీ-కటుశాపము పాలయ్యెను
కటకటయా దేవికినీ-కటికబుద్ధి యేలఁగలిగె ॥ ॥౨॥

8. రాగము బిలహరి. తాళము ఆది.

ఇంద్ర—నిన్నుఁబోలువారలుందురే-యీలోకమునఁ
జెన్నారఁగ నెంతబలు విన్నాణము గలిగిన ॥ ॥పల్లవి॥
యంతచిత్రమైనభంగి-నీవుచేసియున్నవాఁడ
వింతవారలెవ్వరుండు-రీజగంబులోనఁజూడ ॥ ॥౧॥
దేవకీరవాణివేషఁ-బోవఁదోలి నిగ్రహంబు
లేవిధంబులనుగార-వించియొప్పినాఁడవుతా ॥ ॥౨॥

అనుబంధము.

9. రాగము-పూర్వికల్యాణి. రూపకతాళము.

శకున—ధైర్యమొదల నెలాఁతలఁ వలదు భూమిపాల ॥ ॥పల్లవి॥
చిరరాజ్యము సమకూరెను-సకలంబును నీదయ్యెను
మరలక వనవాసమునీ-యరులకుఁ జేకూరు ॥౧॥
గురుయోచన చేయఁగనిక-నేటికి మదినూరడుమా
కురునాయక నీభాగ్యము-కోరియొందు గలుగనేర్చు ॥౨॥

10. రాగము-పీలు. తాళము-ఆటతాళము.

అంతరు—నాలాయెను దానికి కాళీభవానీ
పాలింపుము దాని-పరమకల్యాణి ॥పల్లవి॥
అనుదారనిన్ను శంకరినమ్మినాము.
కరుణించి మమ్మింక-దరిజేర్చవమ్మా. ॥౧॥

11. రాగము-జంజూటి. రూపకతాళము.

బృహ—శీలసుగుణమత్స్యభూ-పాలపుంగవా-
బాలనామప్రార్థనంబు-నాలకింపుమా ॥ ॥పల్లవి॥
నవ్యభరతసంగీత నాట్యవిద్యల-
భవ్యరీతిఁగన్నియలకుఁ-బరగఁజెప్పెదు ॥ ॥౧॥
పేదువాఁడ నీదుసేవ-చూపుకరుణను
బేడిబృహన్నల యనంగ-బేరునాకును.

12. రాగము-మోహన. ఆదితాళము.

బృహ— సముదారా-భూవరా
శౌరితనూజుఁడు దొరుఁడు ఘనుఁడు ॥పల్లవి॥
అనఘునివాతని వినుతింపఁగనా-
వనజాసనునకు-ఘనముగాదే. ॥౧॥

అనుబంధము.

13 రాగము-బ్యాగ్. ఆదితాళము.

కర్ణ—పదపేయునె-భండనమ్ములోన ॥ ||పల్లవి||
ఎటుతాళువాడా-కులాత్ములకై
యిటులేటికీ బటుచింత చేయ ॥ ||౧||

ఘనశక్తియింత-యును లేనివారు
మనుజేశ్వరా-యనిగూల్ప నేరనే. ||౨||

14. రాగము-కల్యాణి. ఆదితాళము.

శకుని—సమ్మదంబునను-చాల మేలుగలిగె
నమ్మయోచనలు-వలదు సేయఁగ. ||పల్లవి||
ఊరకేల యిటు-వాదములాడ
సారరీతియగునె-యిట్టులాడంగ
కారణమేమి-ఘనెమి-వైరి-
నూరడిల్లు-విధంబు సేయంగ ॥ ||౨||

15. రాగము-సౌరాష్ట్రి ఆదితాళము.

శకుని—దారిగ లైభళిరె-భళిరె నేడు-వైరులను వెలారిది వైరమున-
బాధ సేయుంగను ॥ ||పల్లవి||

దురాచారులను-వర్ణితిపరులను-విరోధులను మిగుల-
దురావతాపము ల-పాలు చేయఁగ-నరణ్యవాసమున-
కంపగ భళిరె ॥ ||౧||

16. రాగము-బ్యాగు. ఆదితాళము.

చారులు—రాజ-రాజపురీగ్రామ-రాజేదెత్తుము
రాజదెత్తుము-మీకు-దేజమిత్తుము. ||పల్లవి||

అనుబంధము.

ఎట్టైనా పాండవుల ముట్టివత్తుము-
ముట్టివత్తుము-వారి-బట్టితెత్తుము. ||౧||

17 రాగము-సురటి తాళము ఆది.

ఊర్వ—ఈలలనామణి-కెంతటిసుఖమో
చాలఁగనెంతటి-లీలఘటించె ॥ ||పల్లవి||
ఈనలినాక్షికి-దీనతగాను
ఈనంపునకుం-దెలిసకలిన ॥ ||౧||
కుందునిఁబుంస్త్వవి-ఖండునిఁబొందిన
యందజయానకు-నుండదెసుఖము ॥

18 బిలహరి-రాగము. ఆదితాళము.

కీచక—గెడపవలెనె ఘోరత-వెలయునా కారతే-
యుడెరభూరినారత-యాలఘుకీరత. ||పల్లవి||
నపులసుపుల ద్రోయనె-కరుగఁగా రాయనె-
దొరలఁబోరల వేయనె-దూలఁజేయనె ॥

19 రాగము-బ్యాగ్—ఆదితాళము.

కీచక—అంగజుని-బంగారు-మంగళాంగి—యీనారి
సింగారు మంగళాకృతి-గనువలె-
రంగారుచున్నదిగో-యీ-భృంగవేణి ॥ ||పల్లవి||
కో కొరిశృంగారియో-కాక-పాకారి దేవెరియో
కాకున్న నారంభ-యోకనకాంగియొ.
యీకాంతయుందునెభూ-లోకమున లేకయున్న ॥ ||౧||
లే దేనిరుద్రాణియో-యాభూవారుపూ-బోణియో ॥
కాదెనివిరించి-కాంతామణియోయీ
వేదండగామిని-వాదమేల కొదఃకాదు ॥ ||౨||

20\. రాగము-బిలహరి. ఆదితాళము.

కీచ—భళి రయేమి పుణ్యమీవు సలిపినాఁడవో
లలనబల్కుటూత్కృదీప్తివెలసెనీవయి ॥ ॥పల్లవి॥
మేలిముద్దు చిలుకపలుకు లీలజూపుచు
బాలసీదండఁ బలుకుమేలుచాలదె ॥ ॥౧॥

21\. రాగము-అఠాణా. తాళము-రూపకం.

ద్రౌపది—మానసము లోననింత ప్రాణేశ్వర ।
దీనగతి-యేనాకును-నేనెందును-గానఁగద ॥పల్లవి॥
ఊరకిటు-లాడెదవు-కోరికయె-సల్లాపము ॥
బీరమా-నీకు-బీరమా-సువి-చారమా-భుజ-సారమా
వైరిఁ బోరిగొనుటయె-భారమా-పాటింపగ ॥ ॥౧॥

22\. రాగము-కాంబోధి. తాళము-ఆది.

ద్రౌపది—పరిపాలించితేరమణ-నాలీల-లాలించి-చాలాదయచే
కాలాను-కూలామె-యీలాగొనరె ॥ ॥పల్లవి॥
ఆమోదమునసీమభానునిగొసఁగినఁ
నీమాట-సేమించు-భీమామిగుల ॥ ॥౧॥
ఈవేళ-నావగ-బోవఁగఁజేసితివి.
కావవె-మహాను-భావా ప్రెముక్కడ ॥ ॥౨॥

23\. రాగము-తాళము. హంసధ్వని-రూపక.

ద్రౌపది—ఎందుకీ-భంగిసన్ను-తింపగా-చంద-మారయఁగ
మందు-రా-ల-న్నా-పై-మహిత వెలయఁ-బలికెదవిటు॥పల్లవి॥

ఊ ర్వ—కాంతనీ-చరితమెన్న-వింతగా । చింత-సేయగును.
సం-తో-షం-బు-న్నిఁ-చెఁ-బొగడఁగనిను-నలవియగునే॥పల్లవి

ద్రౌపది—సంతో-షమొం-దైనఁ-కాంతా-నన్ని-రీతిగ ।
వింతగనుతి-యింతురెయిది-యెంతటిపని-యింతపొగడ ॥౧॥

ఊర్వ—మగువరో-సదమల-చరితము-జగతిని-నిలిపితి ।
వదుమగ ।పొగడ-ఁదరమె-మిగులవగల ॥

ద్రౌపది—నన్నిటు-లూరక-యాడకు-మెన్నఁగ-నీదగుప్రీతియు ।
మన్ననా-కున్ననుజా-లున్నవలా - మిన్నవుసీ-వున్నతియె-నె
న్నఁమసీ-మనంబునను-ఘనాధరణ-దనర్చినను-గనుంగొనవె॥౩॥

ఊ ర్వ—చండబలవిలసితులౌ-పాండవులునిరునరయుచు-నుండగనుదౌ
సఁగులుసీ-దండమొలఁగి-మెండుకొనుచు-నుండఁగలవె-
చెండఁబకుసు-విచారఘన-కచావలదు-
పచారముల-వచింపఁగను పండువుగఁగంటినిగద ॥ ॥౪॥

24\. రాగము-కాపి. ఆటతాళము.

ఆదఃఋ—అనఘ మాదగుప్రార్థనంబుల-గనికరంబున బెంపవే,
వినుతిచేసెదమీదురాత్ములఁగనలిమనముఁవిడిపింపవే ॥పల్లవి॥
నీదుసేవకుల కటమమ్మున-నాదరంబునఁబట్టిరీ
యీదురాత్మునెలంత చేసినగాదుమము-పడఁగొట్టిరీ ॥౧॥
వివరణంబు గధర్మసుతుడని-భీముఁడర్జునుడంచునూ
గవలుద్రౌపదియంచుమమ్ములు-గాసిపెట్టిరిభూవరా ॥౨॥

25\. రాగముకాంభోజ. రూపకతాళము.

దరోృ—చాలసంతసమాయె మాకును మేలునిండెగా-
మదిదఁనలపగ ॥పల్లవి॥

అనుబంధము.

కోలవైరులీడోఁ చేను - ఏలామటి-యాలోచన - లీలాగున
దేలింపగ ॥
కనుసాహసమడరింపుచు-గుడియడముల బడలించుచు
దోడివిరటునిగోధనమును-వడిబోదివిన-గడుచిలమున-దూను
కనవెలిబనువారలు ॥ ॥౧॥

26. రాగము-బ్యాగ్. ఆదితాళము.

శకుని—సంతసింపఁ జేసెనేడుగా దెసువినము ॥ ॥పల్లవి॥
భూరిసామ్రాజ్య-వైభవమల్ల-చాలనీకునన్నె
నేడుగాదె సుదినము ॥ ॥౧॥

27. రాగము-కల్యాణి. ఆదితాళము.

ఉత్తర॥—ఈమహానుభావుఁడు-కాముఁడో సోముఁడో ॥పల్లవి
పరగంగ నిందిరా-తరుణీనిమోహించా
ధరణికివచ్చిన-సరసీజనేత్రుఁడో ॥ ॥౧॥
తనరువినోదము-మనసునఁబుట్టగా
జనపాలుఁడైనయా-వనజాతమిత్రుఁడో ॥ ॥౨॥

28. రాగము - తాళము.

అభి—పాపముగాదా-నా పాపము
తాపము దీర్చి యాపదలను-బాపగ రాదో ॥ ॥పల్లవి॥

29. రాగము-భైరవి. రూపకతాళము.

ఉత్తరుఁడు—నగధీర-సుగభీర-నానానాయవిహార,
తగనీచరితము చెప్పవె-ధరణీనిర్జరవీర ॥పల్లవి॥
పూనిననీసత్యమునకు భువినియంతయు నదరజొచ్చె.
నీనామము దేమగునో-నెమ్మి నాకు జెప్ప రాదె ॥౧॥

30 రాగము-నాదనామ ఆదితాళము,

ఉత్తరుఁడు—అయ్యో యయ్యో చచ్చితి.
ప్రాణముపోయె-నయ్యో ॥పల్లవి॥

అనుబంధము.

35. రాగము-పీలు. రూపకతాళము.

ఉత్తరుఁడు—భూతనాథసమోహనా-శ్వేతవాహనా-భళీ ॥ ॥పల్లవి॥
ఎన్నిభంగుల నిన్ను నియ్యెడ-సన్నుతింతును
యున్నతముగ నీకు నేమని-విన్నవింతును ॥ ॥౧॥
అరసినను మన్నించి నాదగు-భరము బావవే ।
యురమరలేకింక నాపయి-గరుణజూపవే ।

36. రాగము-సురటి. తాళము-రూపకం.

అభి—సారసాక్షి తాళనేఁడు-క్రూరమారుఁడు ॥పల్లవి॥
లోకవినుతి శక్తి-నీకుఁ నేజిక్కితి,
నాకునింక నానతిమ్మా-లోకసుందరీ ॥ ॥౧॥
భూవరేణ్యనందనీ । లావణ్యరూపిణీ ।
పావనాథరామృతంబు దేవియియ్యవె ॥ ॥౨॥

రాగము-నవరసకన్నడ. రూపకతాళము.

ఉత్తరుఁడు—అరుదుగాదో చెనార-జూనుపమానందమహాయ
అయ్యగనుత్తరపుణ్యమె-యువనినసమమాయెను ॥పల్లవి॥
చాలఁగనా భాగ్యమునకు-సంతసించితి-ఎంతో-సంతసించితి
కాలునిరోలుపట్టి-కూలఁదన్ను వాఁడనిపుడే ॥అ॥ ॥౧॥

38. రాగము-రాగమాలిక చాపుతాళము.

ఆజ్ఞ—అలకింపుము భూవర-మేఁగుప్రీతి ॥పల్లవి॥
అరయగనీసత్య-కరుడు యుధిష్ఠిరు-వరుదారచూడుము.
తెరలబలు శకుప రాకుననిటు ధరాధిపగను-నిరాకృతునిగ॥
॥నాటకురంజి॥

అనుబంధము.

సోలు పుగనాయుకుల-పలసూ సిద్ధులను-పలసల్లు పూలుడు
వెలియ జేయుము-విలోకనము నూ-త్రిలోకయులను
ఒలోజ్వలుడితముడా ॥ ॥శంకరాభరణ॥

కనుగొనుపీరలశ్వని దేవసూనులు-ఘనులగుయమళులు
తనర జేయకు-మనాదరణము-జనాధిపసను-వినాయెరుగరు
॥శహన॥

తుద కామాలినియని-యొదవిన పేరున-వొద వెమ్మసైరంధ్రి-
యదియె ద్రౌపది-సదాశుచితకు-యుదాహరణము-
గదానరవర ॥అ॥ ॥మోహన॥

భీమ——అరుదారసీత డె-సురపతీ సూనుడు-నరుడు-ఫల్గుణుండు
వరమహాబాజిత-సరోజహితుడు-విరోధివిసర-ధరోన్నతపలుకా
॥కేదార॥

[illegible]——అభినవ కాంతితో-నల రారుసీతడె-యభిమన్యుడు వీని-
విభవమేమన-ప్రభాపరిమిత-విభావసుడగు-శుభావహుండిత-డాల
॥సావేరి॥

49. రాగము-బ్యాగు. ఏకతాళము.

సర-సీరుహదళనయనా-వర-సారసభవగిరిజా-
వర-నారదబుధజనతా-సుర-వారనిగమసన్నుతా-
ధీరా-సారా-మితధీలోకాధారా ।
భంగో-జ్వలకం-ధిశయా-కమలా ।
రామా-భీమా-యిన-నేత్రా సర్వేశా ॥

మంగళము.

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము
సుల్తాన్ బజార్ – హైద్రాబాదు.

ఈ దిగువ పేర్కొనబడిన తేదీనాడు కాని అంతకు పూర్వము కాని ఈ పుస్తకము వాపసు చేయవలెను. (తిరిగి ఈయవలెను).

నాటకము 6,144

రచయిత రామకృష్ణమాచార్యులు ధర్మవరం

పుస్తకము [illegible] నాటకము (ఉత్తర గో[illegible])

ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.

END OF
TITLE